VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

701327

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203 A

సంపుటి 12 | విజయవాడ • 29 జనవరి 1963 • మంగళవారం | సంచిక 291

మద్యపాన నిషేధానికి శ్రీ గుల్జారీలాల్ నందా సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 28

మద్యపాన నిషేధాన్ని రద్దుచేయడం జాతీయ ఓటమి అవుతుందని, భారతదేశంలో ఇది ఆచరణప్రదం కాకపోతే, ప్రపంచంలో మరెక్కడా ఆచరణప్రదం కాజాలదనీ, కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ భారత సేవక్ సమాజ్ ప్రత్యేక సమావేశంలో అన్నారు.

రక్షణనిధికి ప. గోదావరిలో కోటాకుమించి వసూళ్ళు

ఏలూరు, జనవరి 28

దేశరక్షణ నిధికి తలసరి రూపాయి వంతున పశ్చిమ గోదావరిజిల్లాకు నిర్ణయింపబడిన కోటాకుమించి వసూళ్ళు జరిగాయి జనవరి 26 నాటికి రు 20 5 లక్షలు వసూలైందని, జిల్లా జనాభా 19 7 లక్షలు మాత్రమేనని నేడిక్కడ పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు గారు చెప్పారు.

శాంతియుత చర్చలే సరిహద్దు వివాదానికి పరిష్కారమార్గం

విజయవాడ బహిరంగసభలో ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

ఈసమస్యపై ప్రభుత్వంఅనుసరిస్తున్నసరియైన విధానాన్ని ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 27

చైనాతో ఏర్పడిన సరిహద్దు వివాదాన్ని శాంతియుత చర్చల ద్వారా గౌరవప్రదమైన పద్ధతిలో పరిష్కరించుకొనే సరియైన విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందనీ, ఈ విధానాన్నే ప్రజలందరూ బలపరచాలని రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా సూర్యారావుపేటలో జరిగిన బహిరంగసభలో ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఉద్బోధించారు. అలాకాక యుద్ధం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలనుకుంటే దేశస్వాతంత్ర్యాన్ని సామ్రాజ్య వాదులకు తాకట్టుపెట్టవలసి ఉంటుందనికూడా ఆయన హెచ్చరించారు.

వార్డు కమ్యూనిస్టు కమిటీఆధ్వర్యాన ఏర్పాటుచేసిన యీ సభకు విశాలాంధ్ర పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహించారు.

పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గ సభ్యులు శ్రీ బెల్లపు శ్రీరాములు సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగిస్తూ, నేడు దేశంలో మితవాద పార్టీలు, కొంతమంది కాంగ్రెసు వాదులు నెహ్రూ ప్రభుత్వం పోవాలనీ, కమ్యూనిస్టు పార్టీని నాశనం చేయాలనీ ప్రచారం చేస్తున్నారనీ, దీని వలన దేశ రక్షణ బలపడుతుందా ? అని ప్రశ్నించారు.

కమ్యూనిస్టుపార్టీ కృషి

దేశ రక్షణ కృషిలో కమ్యూనిస్టుపార్టీ పనిచేసే కార్మిక సంఘాలు ఏ విధంగా రక్షణనిధికి త్యాగాలు చేసిందీ, అధికోత్పత్తికి కృషిచేస్తున్నదీ వివరించారు. రాష్ట్రం మొత్తంమీద కార్మిక వర్గం పది లక్షల రూపాయలు రక్షణ నిధికిచ్చారని తెలియజేశారు. కాని కోటీశ్వర్లు, భూస్వాములు మాత్రం నామ మాత్రంగా రక్షణ నిధి యిచ్చారనీ, పేదలవద్దనుండి రక్షణ నిధి బలవంతంగా వసూలుచేస్తూ, యివ్వగలిగినవారిని మాత్రం ప్రభుత్వం విడిచిపెడుతోందన్నారు. దేశ రక్షణ కృషికి సహాయం చేస్తామంటూనే వారు మరొకప్రక్క నెహ్రూ ప్రభుత్వం పోవాలనీ, నెహ్రూ విధానాలు మారాలనీ, కమ్యూనిస్టులను నాశనం చేయాలని ప్రచారం చేస్తున్నారనీ తెలియజేశారు.

రక్షణనిధికి ఎక్కువ మొత్తం ధనం కావాల్సి ఉందని, అందుకు మహారాజులకు ఇస్తున్న భరణాలను తాత్కాలికంగా నిలిపివేస్తే 7 కోట్ల రూపాయలు మిగులుతుందని, ప్రతి సంవత్సరం వ్యాపారస్తులు ఎగవేస్తున్న రెండువందలకోట్ల రూపాయలఆదాయం పన్నును గట్టిగా వసూలు చేయాలనీ, విఫలమైందని అన్ని పార్టీలు అంగీకరించిన మద్యనిషేధాన్ని రద్దుచేస్తే దేశం మొత్తంమీద నూటయాభై కోట్ల రూపాయలు మిగులుతుందనీ, కమ్యూనిస్టుపార్టీ చెబుతోందని. కానీ ప్రభుత్వం అందుకు సిద్ధపడకుండా పేదలనుండి నిర్బంధంగా రక్షణ నిధి వసూలుచేస్తున్న విధానాన్ని విమర్శిస్తోందనీ చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ ప్రభుత్వం తప్పిదాలన్నీ ఆమోదిస్తున్నదా ? అని ప్రశ్నించి ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టని విషయంలోనూ, సోషలిజం స్థాపిస్తామని చెబుతూ ఆచరణలో చెయ్యకపోవటం విషయంలోనూ, భూసంస్కరణల పేరుతో బూటకపు చట్టాలు తెచ్చిన విషయంలోనూ కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ ప్రభుత్వవిధానాలను ఆమోదించటంలేదనీ, దేశరక్షణ విషయంలో నెహ్రూవిధానాలను, శాంతియుత సహజీవన విధానాన్ని, గౌరవప్రదమైన రాజీకి సిద్ధంగా ఉన్నామన్న ప్రభుత్వ విధానాలను కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తోందనీ చెప్పారు.

నిర్బంధ విధానం

దేశరక్షణ కృషిలో కమ్యూనిస్టుపార్టీ మొత్తంగా పాల్గొని కృషిచేస్తుంటే, పార్టీ నాయకులను నిర్బంధించడాన్ని శ్రీ రాజేశ్వరరావుగారు ఖండించారు. నెహ్రూ విధానాలకు వ్యతిరేకంగా, శాంతియుత సంప్రతింపులు పనికిరావనీ, సామ్రాజ్యవాదుల అండతో యుద్ధం ద్వారానే సరిహద్దు సమస్యను పరిష్కరించాలనీ, ప్రచారం చేసే మితవాద పార్టీల నాయకుల్ని స్వేచ్ఛగా విడిచిపెడుతున్న ప్రభుత్వ విధానాన్ని నిశితంగా విమర్శించారు. కమ్యూనిస్టు నాయకుల్ని దేశ క్షేమం దృష్ట్యా వెంటనే విడుదల చేయాలని కోరారు

శాంతియుతంగా, గౌరవ ప్రదమైన రాజీద్వారా సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాలా ? లేక సామ్రాజ్యవాదుల అండతో యుద్ధం ద్వారా పరిష్కరించుకోవాలా ? అన్నది నేటి ప్రధాన సమస్యయనీ, యుద్ధంద్వారా పరిష్కారానికి పూనుకుంటే మనదేశ స్వాతంత్ర్యం సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టవలసి వస్తుందనీ, దేశంలోని అభివృద్ధి కార్యక్రమాలన్నీ కుంటుపడతాయనీ, శాంతియుతంగా, గౌరవ ప్రదమైన రాజీ సంప్రతింపులద్వారానే సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవటం శ్రేయస్కరమనీ, ప్రభుత్వంకూడా ఈ విధానాన్నే చేపట్టిందనీ, ప్రజలందరూ యీ విధానాన్ని బలపర్చాలనీ విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు అధ్యక్షులు శ్రీ రాజగోపాలరావు ప్రసంగిస్తూ, సరిహద్దు సమస్య ఏవిధంగా ప్రారంభమైందీ చెప్పి ఈ సమస్య యెడల భారత కమ్యూనిస్టు పార్టీ తీసుకొన్న వైఖరిని వివరించారు.

ప్రజా హక్కులకోసరం పాటుపడకుండా, పెట్టుబడిదార్లలాభాల రక్షణకు కృషి చేసే మితవాద పార్టీల రాజకీయాలను వివరించి, ఈ విధానాలను ఆమోదించితే దేశం బాగుపడదని హెచ్చరించారు

నెహ్రూ ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విదేశాంగ విధానంవలన మనదేశం ప్రపంచప్రజల సానుభూతిని సంపాదించుకొన్నదనీ, దేశాభివృద్ధికి అన్ని దేశాలు సహాయం చేశాయనీ, దేశ రక్షణకుకూడా యీ విధానమే సరియైనదని తెలియజేశారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించారు. కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలని కోరారు.

తర్వాత స్వతంత్ర నాట్యమండలి వారు "దేశంకోసం" అనే నాటికను, సూర్యారావుపేట యువజన నాట్యమండలి వారు "ఏమి జీవితాలు" అనే నాటికను ప్రదర్శించారు. (వి వి)

భారతదేశ తటస్థ విధానం

దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసినదని 'ప్రావ్దా' వ్యాసం

మాస్కో, జనవరి 26

"భారత దేశానికి అభివృద్ధికర దేశాలలోను, ప్రజలలోను గౌరవ ప్రతిష్ఠలను సముపార్జించిన శాంతి, తటస్థ విధానాల నే అనుసరించటానికి నేడు భారత ప్రజ దృఢనిశ్చయులై ఉన్నారు" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' భారతరిపబ్లిక్ డే వ్యాసంలో తెలియచేసింది.

"పదిహేనుసంవత్సరాల స్వాతంత్ర్యం ఎక్కువ కాలమేమీకాదు. అందుచేత ఈ దేశంలో పాతకొత్తలు పెనవేసుకుపోయి నవి. అయినప్పటికి భారతదేశ జీవనంలోను, భారత ప్రజలలోను నూతనశక్తుల ప్రాముఖ్యత మరింత పెరుగుతున్నది"

"ఈమార్గం విదేశ గుత్తాధిపతుల అభీష్టానికి అనుగుణంగా లేదు భారత దేశంలో కొన్ని శక్తులు నేడు దేశంలో జరిగే పరిణామానికి అయిష్టత తెలుపుతున్నాయి తటస్థ విధానం నుండి భారతదేశాన్ని మళ్ళించాలని ఈ శక్తులు ప్రయత్నించుతున్నవి"

"కాని ప్రజలు స్థిరచిత్తత గలవారు పారిశ్రామిక ప్రణాళికలను అమలుపరచటంద్వారా ముందుకు పోవాలని భారతీయులు దృఢసంకల్పులై ఉన్నారు" అని 'ప్రావ్దా' వ్రాసింది.

రిపబ్లిక్ దినోత్సవ బిరుద ప్రదానాలు

న్యూఢిల్లీ, జనవరి 26

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం, అన్ని బిరుదులలోకి అత్యున్నతమైన 'భారత రత్న' బిరుదును, ఉపరాష్ట్రపతి డాక్టరు జాకర్ హుస్సేన్ కు, ప్రఖ్యాత సంస్కృత పండితుడు డాక్టరు పాండురంగవామన్ కు నేడు యిచ్చింది. పద్మవిభూషణ్ బిరుదు ముగ్గురికి, పద్మభూషణ్ బిరుదు 13 మందికి, పద్మశ్రీ బిరుదు 21 మందికి లభించింది.

పద్మభూషణ్ బిరుదు పొందిన వారిలో సుప్రసిద్ధ ఆంధ్ర ఇంజనీరు డాక్టరు కె యల్. రావు గారు, మహాపండిత్ రాహుల్ సాంకృత్యాయన ఉన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు నేతాజీ బాలసంఘం ఆధ్వర్యాన బాల సంఘంలో శ్రీ కె జానకిరామరాజు అధ్యక్షతన నేతాజీసుభాస్ చంద్రబోసు వర్ధంతి జరిగింది.

అమెరికాలో భూగర్భ పరీక్షల నిలుపుదల

అధ్యక్షుడు కెన్నెడీ ఉత్తర్వు

వాషింగ్టన్, జనవరి 27

అణ్వాస్త్రపరీక్షల నిషేధఒడంబడికపై వాషింగ్టన్, న్యూయార్కులలో తూర్పు పశ్చిమదేశాల ప్రస్తుతసంభాషణలు జరిగే సమయంలో నెవడాలో భూగర్భ అణ్వాస్త్ర పరీక్షలు నిలిపివేయడానికి అధ్యక్షుడు కెన్నెడీ ఉత్తర్వు చేశారు.

కాని అణ్వాస్త్ర పరీక్షలను నిరవధికంగా నిలిపివేయడానికి అమెరికా సమ్మతించబోదని కెన్నెడీ ఆ ప్రకటనలో తెలియజేశారు

కెన్నెడీ,క్రుశ్చేవ్ లకు ఉత్తరప్రత్యుత్తరాలలో అణ్వాస్త్ర పరీక్షల నిషేధసప్పందం సాధించేందుకు సోవియట్ భూభాగం మీద 2 లేక 3 ప్రత్యక్ష తనిఖీ కేంద్రాలకు క్రుశ్చేవ్ ఒప్పుకోగలరని చెప్పిన తరువాత గత వారంలో పరీక్షల నిషేధంపై మూడు దేశాల సంభాషణలు ఇక్కడ జరిగినవి.

వాతావరణంలో కొత్తగా అణ్వాస్త్ర పరీక్షలు అమెరికా ప్రస్తుతం ప్రారంభించేది లేదని వైట్ హౌస్ పత్రికా కార్యదర్శి శాలింగర్ తెలియజేశారు

పరీక్ష నిషేధ ఒడంబడిక జరగనట్లయితే నెవడాలో భూగర్భ పరీక్షలతో అమెరికా ముందుకు సాగగలదని ఆయన తెలియజేశారు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకై వెలిగ్రాములవర్షం కురిపించాలి

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం పిలుపు

విజయవాడ, జనవరి 27

హైదరాబాదు సమీపంలో రామచంద్రపురంవద్ద జెకోస్లోవేకియా సహాయంతో నిర్మింపబడుతున్న భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ పని ఆపివేయబడినదనే వార్త ఆంధ్ర ప్రజానీకంమీద పిడుగులా పడింది. ఇప్పటికే 8 కోట్ల రూపాయలు ఖర్చుచేయబడిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని 50 మెగావాట్లకు బదులు 100 మెగావాట్ల టర్బయినులను తయారుచేయాలనే కుంటిసాకు చూపి, ఆపివేయడం హాస్యాస్పదమని ఇక్కడ సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానించింది. ఆ తీర్మానంలో ఇంకా ఇలా ఉంది:

పారిశ్రామికాభివృద్ధిలో వివిధ రాష్ట్రాలమధ్య ఉన్న అసమానతలను తొలగించడం ప్రణాళిక ప్రధాన లక్ష్యాలలో ఒకటి అని కేంద్ర పార్లమెంటు విస్పష్టంగా ఆమోదించినప్పటికీ, పరిశ్రమల్లో బాగా వెనుకబడి వున్న ఆంధ్రప్రదేశ్ యెడల కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ వచ్చింది 2వ ప్రణాళికలో, విశాఖపట్నంలో నిర్మించడానికి నిర్ణయించిన డ్రెడ్జరు, మెరైన్ ఇంజన్ల ఫ్యాక్టరీ ధనంలేదని వదలి వేయడము జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో మూడు ప్రణాళికల కాలంలో కొత్త కేంద్రరైలు ఒక్కటికూడ నిర్మించబడలేదు పబ్లిక్ రంగంలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించాలన్న నిశ్చయం ఎగిరిపోయింది రెండవ ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ లో నిర్మించుతామని వాగ్దానం చేయబడిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, ఆఖరుకు భోపాలుకు పోయింది. మూడవ ప్రణాళిక కాలంలో నిర్మాణం ప్రారంభమైన ఈ ఫ్యాక్టరీ సైతం ఎంతో ఆందోళన తర్వాతనే ఆంధ్ర ప్రదేశ్ కు లభ్యమయింది. అయితే దీన్ని కూడ రెండు భాగాలుచేసి, భారీ బాయిలర్ల భాగం తమిళనాడుకు ఇవ్వబడింది. ఆఖరుకు మిగిలిన ఈ భారీ టర్బైన్ల ఫ్యాక్టరీకికూడా ఈగతి పట్టింది పారిశ్రామికాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రదేశం యెడల చూపిన అలక్ష్యం, చేసిన వాగ్దానభంగాలు అన్నీ ఏకరువుపెట్టాలంటే, భారత మవుతుంది. ఆంధ్ర దేశానికి జరుగుతున్న అన్యాయాన్ని నిరోధించ లేకపోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే ప్రధాన బాధ్యత అని చెప్పక తప్పదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రదేశ పారిశ్రామికాభివృద్ధిని కాంక్షిస్తున్నప్పటికీ, ఆంధ్ర ప్రజలకు వాస్తవ విషయాలు తెలిపి అన్ని పార్టీల సహకారం తీసుకొని, కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావడంలోవిఫలమయింది ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే అన్ని పార్టీల నాయకుల సమావేశం జరిపి, ఐక్యాందోళన సాగించి ఆంధ్ర ప్రజలను మేల్కొలిపితే, భారీ విద్యుత్ ఫ్యాక్టరీని నిలుపుకోవడం సాధ్యం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు పూనుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం కోరుతూంది ఇక ఏమాత్రం ఆలస్యం చేయక ఆంధ్రప్రదేశ్ లోని పార్టీలు, సంస్థలు వెంటనే ప్రజలను మేల్కొలిపి, భారీ విద్యుత్ ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగించాలని కోరుతూ టెలిగ్రాములు, తీర్మానాలవర్షం కేంద్ర ప్రభుత్వంమీద కురిపించాలనికూడ కోరుతూంది

బ్రూనీకి బ్రిటిష్ సైనికులు

లండన్, జనవరి 28

బ్రూనీరక్షణ కొరకు దూరప్రాచ్య దేశాలకు వెళ్ళేందుకు 2 వేల బ్రిటిష్ సైనికులు సిద్ధంగా ఉన్నట్టు నేటివార్తలు తెలుపుతున్నాయి.

త్వరలో భారతదేశానికి అమెరికా నిపుణుల బృందం

వాషింగ్టన్, జనవరి 28

భారతదేశ రక్షణ ఉత్పత్తిని పెంచే విషయమై సమాలోచనలు జరిపేందుకు వచ్చే వారంలో భారతదేశానికి అమెరికా ప్రభుత్వం రక్షణ ఉత్పత్తి ప్రత్యేక నిపుణుల బృందాన్ని పంపుతున్నట్టు అమెరికా విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

భారత ప్రభుత్వ కోరికపై ఈబృందం వెళ్తున్నదని, భారతదేశ అవసరాలకు తగ్గ రక్షణ ఉత్పత్తి విషయమై పరిశీలన జరుపుతుందని కూడ తెలియజేసింది.

కార్మికుల్లో క్షయ, కళ్లజబ్బుల పెరుగుదల

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ పరిశీలన సారాంశం

న్యూఢిల్లీ, జనవరి 28

దేశంలో 1960 61 సంవత్సర కాలంలో పారిశ్రామిక కార్మికులలో క్షయ, కళ్ళజబ్బులూ, చర్మవ్యాధులూ ఎక్కువవుతున్నాయని తేలింది.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్, 15 లక్షలమంది ఆరోగ్యం గురించి పరిశీలన జరిపి తేల్చిన అంశం ఇది.

ఆ సర్వేలో తేలిన విషయాలివి "ఈ సంవత్సరంలో అనిర్దిష్ట కాల క్షయ వ్యాధికి గురైనవారు 18 వేల 967మంది గత సంవత్సరంలో వెయ్యిమందికి 11 5 మందికి క్షయవ్యాధి సోకితే, 60-61 సంవత్సరంలో వెయ్యిమందికి 12 6 మందికి సోకింది

కళ్ళ జబ్బులు, లక్ష 81 వేల 766 మందికి వచ్చాయి అనగా రేటు 87 5 అన్న మాట, అ క్రితం సంవత్సరం రేటు 80.

కురుపులూ, వగైరా చర్మవ్యాధులు సోకినవారు రెండున్నర లక్షల మంది 60-61లో రేటు 170, ఆ క్రితం సంవత్సరం 157

అధికమైన జబ్బుల్లో జీర్ణ విరేచనాలు, విటమిన్ల కొరతవలన వచ్చే రోగాలూ, దగ్గూ, పడిసెం, రొమ్ము పడిసెం, ర్యూమాటిజం ఉన్నాయి

గత మూడు సంవత్సరాల్లో ఇన్ఫ్లూయంజా వ్యాధి సోకడంలో క్రమంగా పెరుగుదలవుతుంది భీమా చేయించుకున్న ప్రతి వెయ్యిమందికి 58-59 లో 170 మందికి వ్యాధి సోకితే, 59-60 లో 216, 60-61 లో 259

సర్వేచేసిన సంవత్సరంలో ఈ వ్యాధికి గురైనవారి సంఖ్య 3 లక్షల 44 వే 14

ఈ సర్వే ప్రకారం మలేరియాతగ్గింది. 58-59 లో మలేరియా సోకినవారు వెయ్యిమందికి 101మందివుంటే60-61లో 71 మంది వున్నారు. ఈ సమీక్ష సంవత్సరంలో మలేరియా సోకినవారు లక్షా, 7 వేల 220 మంది. మామూలు పడిసెం 4 లక్షల పైచిలుకు మందికి తగిలింది.

అనిర్దిష్ట జీర్ణ విరేచనాలతో బాధపడిన వారిసంఖ్య 2 లక్షల 78 వేల 982 59-60 లో రేటు 163 వుంటే, 60-61 లో 182 06 వుంది.

విటమిన్లలోపం వలనవచ్చే జబ్బులకు లక్షమందికి పైగా గురి అయ్యారు.

రొమ్ము పడిశం జబ్బుకు గురైనవారి సంఖ్య సుమారు 4 లక్షలు, జీర్ణకోశానికి సంబంధించిన వ్యాధులూ, విరేచనాలు వగైరా జబ్బులకు గురైన వారిసంఖ్య 6 లక్షల పైచిలుకుంది.

ర్యూమేటిజం, ఆర్థ్రైటిస్ వ్యాధులకు గురైన వారి సంఖ్య 2.80 లక్షలు

భారతదేశంలో పారిశ్రామిక కార్మికుల గురించి 1960-61 సంవత్సరపు 'లేబరు ఈయర్ బుక్'లో ఉన్న సమాచారం అంతంత మాత్రంగా ఉంది. అందుకు కారణం, ఆరోగ్య సమాచారాన్ని సేకరించే యంత్రాంగం లేకపోవడమే

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్స్యూరెన్సు పథకం క్రిందకు వచ్చే మొత్తం కార్మికుల సంఖ్య 1961 మార్చి 31 నాటికి 16 లక్షల పైచిలుకుఉంది

1960-61 లో అనారోగ్యం కోసం చెల్లించే మొత్తం రు 2 కోట్ల 49 లక్షలు, అక్రితం సంవత్సరం రు. 2 కోట్ల 16 లక్షలు.

ఇరాన్ లో భూసంస్కరణలు అనుకూలంగా అత్యధిక మెజారిటీ ఓట్లు

టెహరాన్, జనవరి 27

భూసంస్కరణలు, తదితర చర్యల కొరకు ఉద్దేశింపబడిన షా ప్రణాళికకు అనుకూలంగా 5 లక్షల 21 వేల 74 ఓట్లు, వ్యతిరేకంగా 4115 ఓట్లు వచ్చాయని గవర్నరు నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలో ఫలితాలు తరువాత తెలియచేయబడతాయని దేశీయాంగ మంత్రి తెలియజేశారు.

వ్యక్తిగత ఆస్తులను విభజించడం, నిర్బంధ విద్యావిధానం, ఫ్యాక్టరీ లాభాలలో భాగం, అరణ్యాలను జాతీయం చేయడం, మొదలైన సంస్కరణలు ఈ ప్రణాళికలో భాగాలుగా ఉన్నవి.

విద్యుచ్ఛక్తిని
పొదుపుగా వాడండి
దేశాన్ని
పటిష్ఠం చేయండి

రక్షణనిధికి ఖమ్మం జిల్లాలో వసూళ్ళు

8 లక్షలకు పైగా సేకరణ

ఖమ్మం, జనవరి 27

జనవరి 26వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో రు 8 లక్షలు, 2,800 గ్రాముల బంగారం వసూలయిందని ఖమ్మం జిల్లా కలెక్టరు తెలియచేస్తున్నారు.

ఖమ్మం జిల్లా సేకరించవలసియున్న లక్ష్యం. రు. 7లక్షల 50వేలు మాత్రమే.

మైనర్ ఇరిగేషన్ స్కీములకు అధికతర ప్రాధాన్యం

ప్రభుత్వ వైఖరిపై కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్ వెల్లడి

మంగుళూరు, జనవరి 28

దేశంలో చిన్న నీటి వనరుల పథకాలకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత నిస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల ఉపమంత్రి శ్రీ ఎ యం. థామస్ నేడిక్కడ చెప్పారు.

ఉడిపి మున్సిపాలిటీ, ఉడిపి తాలూకా బోర్డు సభ్యులు నేటి ఉదయం ఇక్కడ తే సంయుక్తంగా సమర్పించిన విజ్ఞాపన పత్రానికి జవాబుచెబుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

మూడో ప్రణాళికలో మైనర్ ఇరిగేషన్ పథకాలకు కేటాయించినమొత్తం నిధిని 50 శాతం పెంచడానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందని శ్రీ థామస్ వెల్లడించారు. 1962-63 బడ్జెట్లో మైనర్ ఇరిగేషన్ పథకాలకు ప్రభుత్వం అదనంగా 8 కోట్ల 85 లక్షల రూపాయలు కేటాయించిందని, దీనితో యీ పద్దుక్రింద ప్రభుత్వం రు 40 కోట్లకుపైగా ఖర్చుచేస్తుందని ఆయన అన్నారు. ఇందులో మైసూరు ప్రభుత్వానికి, దాని బడ్జెట్ కేటాయింపుకు తోడుగా మరో రు. 8 కోట్ల 40 లక్షలు కేటాయించబడిందని, ఆర్థిక యిబ్బందులున్నా, మైసూరురాష్ట్ర అవసరాలకు కేంద్రం మార్గాంతరాలు పరిశోధిస్తుందని శ్రీ థామస్ పేర్కొన్నారు.

విద్యుత్ ఫ్యాక్టరీపై వచ్చిన వార్తలు వదంతులా ?

హైదరాబాద్, జనవరి 28

ఇక్కడ కడుతున్న భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తిచెబుతున్నట్లు వచ్చిన వార్తలు వదంతులనీ, వాటికి తగు ఆధారాలేమీలేవనీ విశ్వసనీయమైన కేంద్ర మంత్రిమండలి వర్గాలద్వారా యిప్పుడు తెలియవస్తోంది. (వి వి.)

తాత్విక రంగంలో స్టాలిన్ పొరబాట్లు : వాటి దిద్దుబాటు
రోజర్ గరాడీ

స్టాలిన్ 'గతితార్కిక, చారిత్రక భౌతికవాదం' అనే రచనలో, మార్క్సిస్టు తత్వశాస్త్ర సూత్రాలను ఎలా పిడివాద ధోరణిలో వివరించారో తెలియజేసే చిన్న పుస్తకం

విరుద్ధ శక్తులమధ్య ఘర్షణ, ఐక్యత అనే గతి తార్కిక సూత్రంలో ఘర్షణను మాత్రమే స్వీకరించి ఐక్యతను విసర్జించడం, అభావం అభావమొనర్చబడడం (Negation of the negation) అనే సూత్రాన్ని పూర్తిగా విడిచిపెట్టడం, భౌతికవాద రీతులన్నీ అభ్యుదయకరం, భావవాద ధోరణులన్నీ అభివృద్ధి నిరోధకం అనే విధంగా వివరించడం - మొదలైన పొరబాట్లను రచయిత యిందులో విమర్శించాడు.

వెల : రు. 0-25 న. పై.

★

చైనా పిడివాదం: భారతదేశ వాస్తవ పరిస్థితులు

చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డైలీ" భారతదేశ వాస్తవ పరిస్థితుల్ని వక్రంగా, పిడివాద ధోరణిలో వివరిస్తూ ప్రకటించిన వ్యాసానికి యిది జవాబు

భారత ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదుల దయను, అమెరికన్ డాలర్లను ఎక్కువగా సంపాదించడానికే చైనా వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తోందనీ, చైనా-ఇండియా సరిహద్దు తగాదాకు మూలం ఇదేనని ఆ వ్యాసం తెలియజేసింది ఈ వాదన భారతదేశ వాస్తవ పరిస్థితుల కెంత విరుద్ధమైనదో యీ కరపత్రం తెలియ జేస్తుంది

భారత కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'న్యూఏజ్' నవంబరు (1962) సంచికలో వెలువడిన సంపాదకీయ వ్యాసం, యిది

వెల : రు. 0-25 న. పై.

ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం,
మాచవరం (P. O.) విజయవాడ - 4

విశాలాంధ్ర

గ్రామీణ వలంటీరు దళాలు

మానవబలగం అపారంగా ఉన్న దేశాల్లో ఒక క్రమపద్ధతి మీద మానవ శ్రమను దేశాభివృద్ధికి సద్వినియోగ పర్చుకోవడ మనేది అత్యంత ప్రధాన కర్తవ్యం

మన ప్రభుత్వమూ, ప్రణాళికలూ పదే పదే సూత్రప్రాయంగా ఈ విషయం ఉద్ఘాటిస్తున్నా, దృఢ సంకల్పంతో, అందుకవసరమైన కృషిమాత్రం ఇన్నాళ్లనుంచీ జరగలేదు

చైనా దురాక్రమణ మూలంగా దేశంలో అత్యయిక పరిస్థితిఏర్పడి, మన బలమేమిటో, బలహీనత ఏమిటో ఇప్పుడు స్పష్టమయింది

తత్ఫలితంగానే దేశంలోని సకల గ్రామాల్లోనూ దృఢకాయుల్ని వలంటీర్లుగాచేర్చి, మన భౌతికవనరుల్ని సమీకరించడం కోసం, భారతప్రభుత్వం గ్రామీణ వలంటీరు దళ పథకం ఒకటి ప్రారంభించింది ఇది సంతోష కరమయిన విషయం.

ఆ పథకం ప్రకారం ప్రతి పంచాయతీ ఉత్పత్తి విద్య, రక్షణ అనే మూడు కర్తవ్యాలు నిర్వర్తించాలి అందుకుగాను గ్రామ వలంటీరు దళాన్ని, శ్రమ బ్యాంకునూ ఏర్పర్చాలి వలంటీరు దళం గ్రామాభివృద్ధికవసరమైన పనులు కొనసాగిస్తుంది శ్రమ బ్యాంకుకి ప్రతి దృఢకాయుడూ సంవత్సరానికి 12 రోజులు శ్రమదానం చేయాలి గ్రామ పంచాయతీ, బ్లాకు సమితి, జిల్లా పరిషత్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి వలంటీరు దళ పర్యవేక్షణకై ప్రతిపంచాయతీ అత్యవసర కమిటీగా నిర్మాణ మవుతుంది పంచాయతీ అధ్యక్షుడే దీనికి అధ్యక్షుడుగా ఉంటాడు పంచాయతీ ఏర్పాటు చేసిన 'దళపతి' కార్యదర్శిగా ఉంటాడు ఇది కేంద్ర ప్రభుత్వ పథకం.

దీనిద్వారా దేశరక్షణ-అభివృద్ధి అనే ద్విగుణీకృత భారాన్ని భారత జాతి తన భుజస్కంధాల మీద వేసుకొని విజేతగా బయట పడాలని ప్రధాని నెహ్రూ రిపబ్లిక్‌దినోత్సవం నాడు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు "గ్రామీణ ప్రాంతాల్లో 20 కోట్ల మంది వయోజనులున్నారు వీరు సంవత్సరానికి 12 రోజులు శ్రమ దానంచేస్తే, ఏటా శ్రమ బ్యాంకులకు రు 300 కోట్ల రాబడి వస్తుందని" ప్రధాని నెహ్రూ అంచనా అందుకుగాను ఈ పథకం ద్వారా "దేశమంతా ఒకపెదకుటుంబంగా ఏర్పడి పరస్పరం సహాయం చేసుకోవాలి" అని ఆయన అభిలాష

ఇటి విశాల దృక్పథంతోనూ సదుద్దేశంతోనూ రూపొందించిన ఈగ్రామీణ వలంటీరు దళ పథకం జయప్రదమై, బృహత్ఫలితాలను సమకూర్చాలని దేశం ఏకగ్రీవంగా వాంఛించడం సహజం.

కాని దురదృష్టవశాత్తూ మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పథకానికి ఆదిలోనే హంసపాదు పెట్టింది

ఇది, పంచాయతీ రాజ్యా పథకంలో ప్రధాన భాగంగా, పంచాయతీ సంస్థల అధ్వర్యాన, ప్రజలందరినీ సమీకరించి గ్రామీణ అభివృద్ధికి కృషిచేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ సదుద్దేశాలన్ని గంగలో కలిపి, కేవలం పార్టీ ప్రయోజనాలకు వినియోగపడేలాగ సంకుచిత దృష్టితో అనేకమార్పులు చేసి ఆ పథకానికి ఒక వక్రరూపం తెచ్చిపెట్టింది.

ఏ పంచాయతీ అధ్యక్షుడైనా ఈ అత్యవసర కమిటీ పనులు నిర్వర్తించడానికి 'అనర్హుడని'తోస్తే, సమితి అధ్యక్షుడు ఆయన్ని తొలగించి మరొకరిని నామినేటు చేయవచ్చు. ఆ నామినేట్ చేయబడ్డ అధ్యక్షుడు పంచాయతీతో నిమిత్తంలేకుండా తన యిష్టం వచ్చినవారిని దళపతిగా నియమించవచ్చు

అలాగే బ్లాక్‌స్థాయిలో పంచాయతీ సమితి ఈ పథకాన్ని నిర్వర్తించాలని కేంద్రం ఉద్దేశిస్తే, ఆంధ్రప్రభుత్వం బాక్‌రక్షణ కమిటీలంటూ నామినేట్‌చేసి, వాటికి విస్తృతాధికారా లిచ్చింది

ప్రజలచే ఎన్నుకోబడ్డ పంచాయతీని,సమితిని నామమాత్రం చేసి, తమ తాబేదారులతో ప్రత్యేక కమిటీలనేర్పర్చడమనేది అసలాపథకం లక్ష్యాలనే వమ్ము చేస్తోంది

అప్పటికప్పుడే నలగొండ, ఖమ్మం, కృష్ణా మున్నగు జిల్లాలలో కమ్యూనిస్టుపార్టీకి చెందిన పంచాయతీ అధ్యక్షులనూ, పంచాయతీ సమితులనూ మినహాయించి వేరే కమిటీలను ఆంధ్ర ప్రభుత్వం నామినేటు చేసింది కొన్ని కొన్ని చోట్ల ప్రజల విశ్వాసం కోల్పోయి, నూటికి పదిమందికి కూడా ప్రాతినిధ్యం వహించని వారిని అత్యవసర కమిటీల అధ్యక్షులుగానూ, గ్రామస్తులచే అసహ్యించుకోబడుతున్న వారిని దళ పతులుగానూ నియమించినట్లు వింటున్నాం.

ఇట్టి కమిటీలవల్ల మేలుకన్నా కీడే ఎక్కువ కలుగుతుందని మా ఉద్దేశం.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడి సర్వశక్తుల్నీ సమీకరించుకోవలసిన తరుణంలో, అత్యధిక సంఖ్యాకుల అభిమానాన్ని చూరగొన్న పంచాయతీ అధ్యక్షులనూ, సమితులనూ మినహాయించి ఈ పథకం అమలుజరపాలని చూడడం హాస్యాస్పదమే గాక దేశానికి హానికరం కూడా

ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యాన రెండు వేల పంచాయతీలూ, అనేక సమితులూ ఉన్నాయి ప్రజాతంత్ర పద్ధతులపై ఎన్నుకోబడిన వీటన్నింటినీ కాదని, రక్షణ కృషినీ అధికోత్పత్తినీ జయప్రదం చేయడం దుస్తరం.

ఆంధ్రప్రభుత్వం ఇదివరకూ ఇలాగే రక్షణ కమిటీలనుంచి కమ్యూనిస్టుల్ని మినహాయించింది తిరిగి ఇప్పుడుకూడా అదే దురుద్దేశంతో ఈ పథకంనుంచి కమ్యూనిస్టుల్ని మినహాయించాలని ప్రజాతంత్రవిరుద్ధ పద్ధతులు చేబడుతోంది

దేశమంతా ఒక పెద్దకుటుంబంగా ఏర్పడి పరస్పరం సహాయం చేసుకొంటేనే గడు పరిస్థితినుంచి గట్టెక్క గలుగుతామని ప్రధాని నెహ్రూ పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా, దాన్ని ఖాతరుచేయకుండా గడుసరితనంతో,ఎవరి సహాయమూ అక్కర లేదని ఆంధ్ర ప్రభుత్వం వ్యవహరించడం చాలా నష్టకరం

కేంద్రప్రభుత్వ పథకాన్ని ఒక రాష్ట్రప్రభుత్వం సంకుచిత పాక్షిక ప్రయోజనాలకోసం బుద్ధిపూర్వకంగా విఫలపర్చడం క్షంతవ్యం కానిది

ఆంధ్ర ప్రభుత్వం తన తప్పు తెలుసుకొని,ప్రజాతంత్ర సూత్రాలకు విరుద్ధమైన ఆమార్పులన్నీ ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకాన్ని యథాతథంగా అమలు పర్చాలనీ కోరుతున్నాం

ఆంధ్ర ప్రజలూ, ప్రజాస్వామిక వాదులూ అప్రమత్తతతో ఇందుకు ఎడతెగని ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన నిర్మాణంలో జాప్యం

శ్రీ ఈశ్వరరెడ్డిగారి ప్రశ్నలకు లోక్‌సభలో ఉపమంత్రి రాజబహదూర్ సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 25

భద్రాచలంలో గోదావరినదిపై వంతెన నిర్మించే విషయమై జాప్యం జరుగుతున్నమాట నిజమేననీ, ఆ ప్రదేశంలో గట్టిరాయి దొరకనందున, పునాదులను మరింత లోతుగా తీయవలసిరావటం అందుకొక కారణమని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు శ్రీ వై ఈశ్వరరెడ్డి వేసిన ప్రశ్నకు కేంద్ర డిప్యూటీ మంత్రి రాజబహద్దర్ సమాధాన మిచ్చారు.

విశాఖపట్నంలో డ్రైడాక్‌ను గురించి శ్రీ ఈశ్వరరెడ్డి లోక్‌సభలో ఈనెల 22వ తారీఖున ఈ ప్రశ్నలు వేశారు:

1 విశాఖపట్టణంలో డ్రై డాక్ నిర్మాణం ఏదశలోవుంది?

2 ఈ పథకానికి కావలసిన విదేశ మారకద్రవ్యం మంజూరయిందా?

3. ఆ పథకం నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుంది?

ఈ ప్రశ్నలకు డిప్యూటీ మంత్రి శ్రీ రాజబహదూర్ యీ విధంగా సమాధానం చెప్పారు:

"గ్రేవింగ్ డాక్‌కు ప్రత్యామ్నాయంగా ఫ్లోటింగ్ డాక్‌ను తీసుకోవాలని షిప్‌యార్డు ఆలోచిస్తూండడంవలన, దాని నిర్మాణ పురోగతి ఆగిపోయింది. ఇంకా బాగా ఆలోచించిన పిమ్మట, గ్రేవింగ్ డాక్ పై ప్రయత్నించడమే మంచిదని సలహాయివ్వబడింది

టెండర్లను పిలిచిన తర్వాత, పరికరాలను కొనవలసిన దేశాలపేర్లు ప్రభుత్వానికి తెలిసిన తర్వాత, ఈ పథకానికి కావలసిన ఋణం [illegible] నిర్ణయమైంది.

దీని నిర్మాణం ప్రారంభమైన సుమారు 8½ సంవత్సరాల్లో అదిపూర్తి అవుతుంది"

జంట రైలుమార్గం

కొన్ని రైలుమార్గాలను జంటరైలు మార్గంగా మార్చేవిషయమై శ్రీ ఈశ్వర రెడ్డి ఈ దిగువ ప్రశ్నలను ఈ నెల 22వ తారీఖున లోక్‌సభలో వేశారు:

1. కేంద్ర రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో ఎర్రుపాలెం, కొండపల్లి స్టేషన్ల మధ్య మార్గాన్ని జంట రైలు మార్గంగా మార్చేపని ఏ దశలో అయ్యింది?

2 కొండపల్లి, విజయవాడల మధ్య జంట రైలుమార్గాలపై, పాసింజరు ట్రాఫిక్ ఎప్పుడు ప్రారంభింపబడుతుంది.

3 ఎర్రుపాలెం, విజయవాడల మధ్య జంట రైలుమార్గ నిర్మాణానికి ఇప్పటికి ఎంత ఖర్చయింది?

4 డోర్నకల్, ఎర్రుపాలెంల మధ్య జంట రైలుమార్గ నిర్మాణం మంజూరయిందా? మంజూరయితే పని ఎప్పుడు ప్రారంభమవుతుంది?

ఈ ప్రశ్నలకు డిప్యూటీ మంత్రి శ్రీ యస్ వి రామస్వామి ఈ విధంగా సమాధాన మిచ్చారు:

ఎర్రుపాలెం, కొండపల్లిమధ్య జంట రైలుమార్గం 1962, డిసెంబరు 28న గూడ్సు రైళ్ళ ప్రయాణం ప్రారంభమైంది.

కొండపల్లి, విజయవాడ జంట రైలుమార్గంలో పాసింజరు రైళ్లు 1963 ఆక్టోబరు నుండి నడుస్తాయి

ఎర్రుపాలెం, డోర్నకల్లు జంట రైలుమార్గం మంజూరయింది అక్కడ పని జరుగుతోంది.

భద్రాచలంవద్ద గోదావరిపై వంతెన

ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లాలో భద్రాచలంవద్ద గోదావరిపై కట్టే వంతెన నిర్మాణ సమస్యను గురించి శ్రీ ఈశ్వర రెడ్డి లోక్‌సభలో ప్రశ్నలు వేశారు. ఆ ప్రశ్నలివి:

1 భద్రాచలంవద్ద గోదావరి నదిపై రోడ్డు వంతెన నమూనాను ఆమోదించడంలో జాప్యానికి కారణాలేమిటి?

2 ఆ నమూనా ఆమోదించబడిందా?

3 దీనికి కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం ఎంత?

4 ఆ వంతెన నిర్మాణం ఎప్పటికి పూర్తికావచ్చు? ఎప్పటికి రాకపోకలు ప్రారంభమవుతాయి?

డిప్యూటీ మంత్రి సమాధానమిస్తూ, ఈ ప్రశ్నలకు సమాధానం జతపరచబడిందన్నారు. ఆ సమాధానంలో ఈ విధంగా వుంది:

వంతెన నమూనాను ఆమోదించడంలో జాప్యానికి కారణాలివి.

1 నమూనాలో చూపిన స్తంభాల పునాదుల సమస్యలో మార్పులవసరమని భావింపబడింది. ఆ ప్రదేశంలో గట్టిరాయి దొరకనందువలన, ముందుగా అనుకున్నదానికన్నా లోతుగా స్తంభాలకు పునాదు లుండాలని భావింపబడింది కొన్ని ప్రయోగాలు చేసిన తర్వాత, ఈ మార్పులను కొనసాగించడం సాధ్యం. అందువలన పని ప్రారంభం కావడానికి ఆలస్యం జరిగింది

2. రిఇన్‌ఫోర్స్డు సిమెంటు కాంక్రీటు నమూనా ప్రాతిపదికపై 1959 జూలైలో టెండర్లు పిలవబడ్డాయి. కాని రాష్ట్ర ప్రభుత్వం (ప్రీ-స్ట్రెస్‌డు కాంక్రీటు నమూనాను ఆమోదించింది 1960 జనవరి 15న ఆ కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నమూనాను కేంద్ర ప్రభుత్వానికి 1962 జనవరిలో మాత్రమే పంపింది యీ నమూనాను కన్సల్టింగు యింజనీయరు పరిశీలించిన తర్వాత, ఆ కంపెనీ దాఖలుచేసిన నమూనాకు ముఖ్యమైన మార్పులవసరమయ్యాయి ఈ మార్పులు 1962 జూలైలో తెలియచేయబడ్డాయి. ఆ కంపెనీ ఈ మార్పులను ఆమోదించింది. ఈ మార్పుచేయబడిన నమూనా 1962 డిసెంబరులో కేంద్ర ప్రభుత్వానికి అందింది ఈ కొత్తనమూనాపై ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఛీఫ్ ఇంజనీరు అభిప్రాయాలింకనూ కేంద్రానికి చేరవలసివుంది

ఈ కొత్తనమూనాను రాష్ట్ర ఛీఫ్ ఇంజనీరు ఆమోదించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఛీఫ్ ఇంజనీరుయొక్క అభిప్రాయాలు రాగానే, కేంద్ర ప్రభుత్వం అంగీకారాన్ని తెలియ చేయడం జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి రు 20 లక్షలు మంజూరు చేసింది. దానినిర్మాణానికి మొత్తంఖర్చు అంచనా రు 66 లక్షలు.

1964వ సంవత్సరం మధ్య భాగానికి ఈ వంతెన నిర్మాణం పూర్తిఅయి, రాకపోకలు ప్రారంభం కావచ్చునని ఆశింపబడుతోంది.

సింగరేణి కాలరీస్ విద్యుత్కేంద్రం సమస్య

శ్రీ ఈశ్వరరెడ్డి, సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 17, 18 వేల మధ్య కిలోవాట్ల కెపాసిటీగల విద్యుత్ పాకేజీ సెట్ గురించి ఈనెల 23న లోక్‌సభలో ఈ క్రింది ప్రశ్నలు వేశారు:

1. ఆ కంపెనీలో, 17, 18 వేల మధ్య ఉండే కిలోవాట్ల కెపాసిటీగల విద్యుత్ పాకేజీ సెట్‌ను దిగుమతికి లైసెన్సు ఇవ్వబడిందా?

2 అట్టి లైసెన్సు ఇస్తే, ఏదేశంనుండి దిగుమతి చేసుకోవడానికి లైసెన్సు ఇవ్వబడింది

3 ఈ సెట్టు ఖరీదెంత?

ఈ ప్రశ్నలకు ఇంధన శాఖా మంత్రి శ్రీ కె డి మాళవీయా ఈ విధంగా జవాబు చెప్పారు.

ఒక్కొక్కటి 6 మెగావాట్ల కెపాసిటీగల మూడు విద్యుదుత్పాదక యంత్రాలను సింగరేణి కాలరీసు కంపెనీ కొనడానికి కావలసిన విదేశమారక ద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది

పశ్చిమ జర్మనీ [illegible] ధరలను ఆమోదించడమైంది అందువలన, పశ్చిమ జర్మనీనుండి వాటిని దిగుమతి చేసుకోవలసివుంది

సమీప భవిష్యత్తులో ఇంకా నాణ్యమైన బొగ్గు విదేశాలనుండి దిగుమతి చేసుకోవాలని భారతప్రభుత్వం అనుకోవడం నిజమేనా అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ నాయర్, శ్రీ ఈశ్వరరెడ్డిగారలు ఈనెల 28న లోక్‌సభలో ప్రశ్నలు వేశారు. అది నిజమైతే, ఆ దిగుమతుల ఉద్దేశం ఏమిటి, దిగుమతి చేసుకొనే బొగ్గు పరిమాణమూ విలువా ఎంత అని వారు ప్రశ్నించారు

ఆ ప్రశ్నలకు మంత్రి శ్రీ కె డి మాళవీయా ఈ విధంగా సమాధానం చెప్పారు:

కాల్లక ప్రణాళికలో కొన్ని [illegible] పాదనల సందర్భంలోనూ, కోలిమన్లో [illegible] ఉత్పత్తి విషయంలోనూ విదేశాలనుండి కోకింగు బొగ్గు దిగుమతి చేసుకోవలసిన అవకాశంగురించి చర్చించడం జరిగింది ఈవిషయంలో ఏ తుదినిర్ణయమూ తీసుకోలేదు

బొగ్గు ఉత్పత్తి

దేశంలో బొగ్గు ఉత్పత్తిని గురించి శ్రీ ఈశ్వరరెడ్డి లోక్‌సభలో ఈ నెల 28న ఈదిగువ ప్రశ్నలు వేశారు. (1) 1962 సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి ఎంత? (2) అనుకున్న దానికన్నా ఉత్పత్తి ఎంత తగ్గింది? (3) బొగ్గుఉత్పత్తి అధికం చేయడానికి ఏం చర్యలు తలపెట్టబడ్డాయి?

ఈ ప్రశ్నలకు ఇంధనమూ, గనుల శాఖామంత్రి శ్రీ కె డి. మాళవీయా ఈవిధంగా సమాధాన మిచ్చారు

దేశంలో బొగ్గు ఉత్పత్తి సుమారు 6 కోట్ల 10 లక్షల టన్నులు.

ఉత్పత్తిలక్ష్యాలు ఆర్థిక సంవత్సరం ప్రాతిపదికపై రూపొందింపబడ్డాయి. గాని, మాసాలు క్యాలెండరు సంవత్సరం ప్రాతిపదికపైకాదు. 1962-63 సంవత్సరానికి అనుకొన్న ఉత్పత్తిలక్ష్యం 6 కోట్ల 20 లక్షల టన్నులు. ప్రస్తుత మున్న ఉత్పత్తిధోరణిబట్టిచూస్తే, ఈ లక్ష్యం నెరవేరవచ్చు. బొగ్గుఉత్పత్తి అధికం చేయడానికి ఈ దిగువ ప్రోత్సాహక చర్యలు తీసుకోబడ్డాయి 1962 జూన్‌లోమంజూరుచేసిఉన్న తరకాలకు చెందిన బొగ్గుధరను కొంత పెంచడం, సబ్సిడీల మంజూరు పథకాలను మరింత విస్తృతం చేయడం, యంత్రాలూ, పరికరాల దిగుమతికి విదేశీమారకద్రవ్యాన్ని కేటాయించడం

అంగారా, దామోదరలోయ కార్పొరేషన్‌ద్వారా, హీరాకుడ్, రిహాండ్ ప్రాజెక్టులనుండి అవసరపు విద్యుచ్ఛక్తి లభించే ఏర్పాటు

సింగరేణి కాలరీస్ కంపెనీ

శ్రీ ఈశ్వరరెడ్డి ఈ నెల 23న లోక్‌సభలో సింగరేణి బొగ్గుగని కంపెనీ గురించి ఈ విధంగా ప్రశ్నించారు:

1 సింగరేణి కాలరీస్ కంపెనీ ఈక్విటీ కేపిటల్ సమస్యలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఎంత మేరకువాల్గొనే విషయం పైఅంగీకారం కుదిరిందా? అలా జరిగితే,వివరాలు చెప్పండి. అంగీకారం కుదరకపోతే, [illegible] కారణాలు?

ఈ ప్రశ్నలకు మంత్రి శ్రీ కె డి మాళవీయా ఈవిధంగాసమాధానం చెప్పారు:

సింగరేణి కాలరీస్ కంపెనీ ఈక్విటీ కాపిటల్‌లో పాల్గొనే సమస్యపై పాల్గొనే తీరు ఎలా వుండాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చర్చలు జరుగుతున్నాయి ఇటీవలనే, రాష్ట్ర ప్రభుత్వమూ, ఆ కంపెనీ ప్రతినిధులతోనూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ విషయం ఇంకా పరిశీలనలో వుంది

శ్రీ ఈశ్వరరెడ్డి ఈ నెల 21వ తారీఖున లోక్‌సభలో కార్మికమంత్రికి వేసిన ప్రశ్నలు

బొగ్గుగని కార్మికుల వేతనాల పరిశీలనకై ఏర్పాటు చేయబడిన వేతనాల సంఘం తాత్కాలిక నివేదికను సమర్పించిందా? (2) సమర్పిస్తే, దానిపై ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ఏమిటి?

ఈ ప్రశ్నలకు కార్మిక ఉపమంత్రి శ్రీ ఆర్ కె మాళవీయా ఈవిధంగా సమాధానం చెప్పారు:

బొగ్గుగని కార్మికుల వేతనాలసంఘం తాత్కాలిక నివేదికను సమర్పించింది ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ప్రశ్న (1) 1962-63 సంవత్సరంలో [illegible] పెట్టడానికి సింగరేణి కాలరీస్ కంపెనీకి ఇచిన సొమ్ము ఎంత? కోరిన సొమ్ములో ఇంకా చెల్లించవలసిన సొమ్ము ఎప్పుడు చెల్లింపబడుతుంది?

సమాధానం: ఇచ్చిన మొత్తం రు 25 లక్షల 15 వేల 54 కంపెనీ పనిమొత్తాన్ని పూర్తిచేసి, ఖర్చుపెట్టిన సొమ్మును సర్టిఫై చేయించి పంపగానే మిగిలిన మొత్తం చెల్లింపబడుతుంది.

ప్రణాళికా పెట్టుబడులలో 20 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 26

విస్ప్రా పురోగతి సలహాలను తిరస్కరించి ప్రణాళికా లక్ష్యాలను వచ్చే సంవత్సరంలో 20 శాతం పెంచాలని జాతీయ అభివృద్ధి కౌన్సిల్ స్థాయీ సంఘం తీసుకున్న నిర్ణయం పరిస్థితుల అవసరాన్ని స్పష్టంగా గుర్తించినట్లు తెలియజేస్తుంది.

భారతదేశం అవలంబించుకున్న ప్రణాళికలను నేటి పరిస్థితులలో నిర్వహించడం అసాధ్యమని ఈ మధ్య అభివృద్ధి నిరోధకవర్గాల సిద్ధాంతవేత్తలు ప్రచారం చేస్తూ వచ్చారు నిజమయిన రక్షణను సంపాదించడానికి శాంతియుత నిర్మాణాలపట్ల మన ఆకాంక్షలు వ్యతిరేకమని ఈ పెద్దమనుషులు అంటున్నారు చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా మన పోరాటం ప్రాంతీయ సమగ్రత కొరకు జరిగే పోరాటం మాత్రమే కాదని, ప్రణాళికాభివృద్ధికరమైన మన ప్రాథమిక విధానాన్ని మార్చడానికి వీలులేదని పోరాటంలో ఇదికూడా భాగంగా వుండాలని ప్రధానమంత్రి నెహ్రూ చెప్పినా వీరు విస్మరిస్తున్నారు. అంతేకాదు దేశరక్షణకు అభివృద్ధి పథకాలలో 85 శాతం పెంచటం అత్యవసరం అనీ చెప్పాలసి వుంటుంది.

1963-64 లో రు 1,744 కోట్లు ఖర్చు చేయాలని జాతీయ అభివృద్ధి కౌన్సిల్ స్థాయీ సంఘం నిర్ణయించింది పరిస్థితుల్ని సరిగా గుర్తించుకున్నా [illegible] అనే అంకాన్ని, వనరుల సేకరణ ద్వారా చేసే సూచనలనుబట్టి పరిశీలించవలసి వుంటుంది

కేంద్రం రు 400 కోట్ల మేరకు సహాయం చేసినా, మరో రు 800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చవలసి వుంటుంది. సహజంగా రాష్ట్రాలమీద పడుతుంది ఈ భారాన్ని తారిలా ధరించవలసి వుంటుందో అందుకు సంబంధించి కేంద్ర నిర్ణయించే ప్రధానమయిన విధానాన్ని అనుసరించి, వాస్తవంలో వుంటుంది రక్షణ వెలుపలి వర్గాలు సహజంగా ఆ విధానంలో భాగాలుగా వుంటాయి పేదప్రజానీకం తమ వంతు ధర్మంగా కర్తవ్యాన్ని నిర్వహించుతారన్నది స్పష్టం

ధనికుల బాధ్యత

ఈ విషయంలో ఇంతవరకు పోల్చి చూసుకుంటే ధనవంతులపై ఎక్కువ భారం పడలేదు. ఈ సమయంలో ధనికులకు తమ దేశభక్తి ఏమిటో రుజువు పరచుకోవలసిందిగా కోరవలసి వుంటుంది. దేశరక్షణకు ప్రణాళికలకు మన విధానాలలో ఎంత ప్రాధాన్యం యిస్తున్నామో సాంఘిక న్యాయానికి కూడా అంతప్రాధాన్యత ఇస్తున్నాం మిగతా రెండింటి విషయంలో మనం ఎంతో జాగ్రత్తప్రదర్శించుతూ సాంఘిక న్యాయాన్ని విస్మరించడం ఏమి బాగుంటుంది?

ఇంతకుపూర్వంకంటే ఇప్పుడెక్కువ మొత్తం ప్రణాళికలకు కావలసి ఉంటుందని ఆర్థిక మంత్రి, తదితర ప్రణాళికా పెద్దమనుష్యులు కోరడాన్ని "ఎకనామిక్ టైమ్సు" పత్రిక గట్టిగా విమర్శించింది.

పెద్దపెద్ద వ్యాపారస్తులు నడుపుతున్న ఈ పత్రిక పాలకవర్గాలలోని తమ మనుషులు తమ పరియోజనాలను రక్షించనందుకు కోపం వెళ్ళబుచ్చడాన్ని అర్థం చేసుకోవచ్చు ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందన్న దానికంటే, తీవ్రమయిన పోరాటం జరిగిన తరువాత వారు కొంతవరకు లొంగి పోయినట్లు చెప్పాలి వలసివుంటుంది ఈ వివరాలు బహుశా మనకు తెలియకపోవచ్చు

మనం ఆందోళన చెందవలసిన విషయం ఏమంటే, "ఇటువంటి పెద్ద మనుషులు" ప్రభుత్వంలోను, ప్రణాళికా సంఘంలోను వున్నారన్న వాస్తవం. రు ముందుగా ప్రభుత్వంలో చేసిన ప్రయోజనమయిన కృషిలు వారి ఎత్తుగడలను గురించి ఎల్లప్పుడూ జాగ్రత్తగా వుండాలి. ప్రణాళికా లక్ష్యాలను పెంచకుండా ఆపుచేయడం వారి వల్ల కాకపోయినా పన్నుల విధింపులో తమ శక్తినంతా కేంద్రీకరించుతారు ఇక్కట కూడా వారి ఆటలు సాగకుండా చూడవలసివుంది.

"భాగస్వామ్యంపై ఎక్కువ పన్నులు వేసే అవకాశం పరిశీలించవలసిందిగా" [illegible] ప్రభుత్వం ఆర్థిక కార్యదర్శిని కోరిందని "స్టేట్స్‌మన్" పత్రిక వ్రాస్తున్నది. ఈ సమస్యపై ఇదే రకమయిన విధానాన్ని మరిన్ని రాష్ట్రాలు ప్రదర్శించుతున్న సూచనలు కూడా కానవస్తున్నాయి. ఇది సంతోషకరమయిన సూచన దీన్ని ఎంతవరకు ఆదరణలోకి తెస్తారన్నది. ప్రజలజాగరూకత మీద "ఈ పెద్ద మనుషుల"ను వ్యతిరేకించడంలో ప్రభుత్వపు పట్టుదలమీద ఆధారపడి వుంటుంది.

(న్యూఏజ్ నుండి)

పశ్చిమ గోదావరి జిల్లాలో రు.2000ల సాహిత్య విక్రయం

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ నిర్ణయం

ఏలూరు, జనవరి 25

పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జనవరి 21 22 తారీఖులలో శ్రీ బి పి గోపాలరాజుగారి అధ్యక్షతన జరిగింది పార్టీ నిర్మాణసమస్యలు చర్చించబడిన తర్వాత సాహిత్యవార కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలో రు 2050 ల సాహిత్యం విక్రయించాలని తీర్మానించారు.

ఈ క్రింది విధంగా కోటాలు తీసుకోబడినవి

నరసాపురం తాలూకా	రు 500,
తణుకు తాలూకా	రు 500,
అత్తలిల్లాకు	రు 100,
తాడేపల్లిగూడెం	రు 100,
ఏలూరు తాలూకా	రు 150,
ఏలూరు టౌన్	రు 200,
భీమవరం	రు 500,

9వ సాహిత్య వారం

నూతన ప్రచురణలు

[గత సాహిత్య వారం తరువాత వెలువడినవి]

రాజకీయ గ్రంథాలు

అజయ్‌కుమార్‌ఘోష్ వ్యాసాలు, ఉపన్యాసాలు		3 00
విలువ ఖరీదు లాభం	కారల్ మార్క్సు	1 00
కూలి పని పెట్టుబడి	"	0 80
దేశరక్షణ శ్రామికవర్గం పాత్ర	ఎస్ ఏ డాంగే	0 40
జాతీయ ప్రజాస్వామ్య వ్యవస్థ	పొనొమరేవ్	0 31
ప్రభుత్వ పెట్టుబడిదారీ పద్ధతిలో భారతదేశ పురోగతి	యులినవిస్కీ	0.25
చైనా పిడివాదం - భారతదేశ వాస్తవ పరిస్థితులు		0 25
ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సమస్యలు -	చైనా వక్రభాష్యాలు	0 19
తాత్వికరంగంలో స్టాలిన్ పొరపాట్లు వాటి దిద్దుబాటు		0 25

నవలలు

జయయౌధేయ	రాహుల్‌సాంకృత్యాయన్	4.50
ప్రజలమనిషి	వట్టికోట ఆళ్వార్‌స్వామి	3.00
వారసత్వం	కొడవటిగంటి కుటుంబరావు	1.75
కాలప్రవాహం	తుర్లపాటి కృష్ణమూర్తి	2.50
సంఘజీవులు	ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి	3 25
తొలిమజిలి	అదివిష్ణు	1.00

ఇతరములు

నుడి - నానుడి (విజ్ఞానగ్రంథం)	తిరుమల రామచంద్ర	3 00
కిషన్ చందర్ కథలు		2.50
ఆరు సారా కథలు	రాచకొండ విశ్వనాథశాస్త్రి	1.00
ఆరు సారో కథలు	"	1 00

నాటకాలు

నిజం	రాచకొండ విశ్వనాథశాస్త్రి	2 00
అపనింద	సుంకర	1 50
అన్నపూర్ణ	కె వి రమణారెడ్డి, వేణు	2 00

సోవియట్ యూనియన్ నుండి తెలుగులో వెలువడ్డ గ్రంథాలు

సిద్ధాంత గ్రంథాలు

కమ్యూనిస్టు ప్రణాళిక	మార్క్సు, ఏంగెల్సు	0.20
రాజ్యాంగ యంత్రం	వి ఐ లెనిన్	0.07
గ్రామీణ పేదలకు	"	0.13
జాతుల స్వయం నిర్ణయ హక్కు	"	0.13

విజ్ఞాన గ్రంథాలు

జంతుశాస్త్రము (350 పేజీలు 250 బొమ్మలతో బైండింగ్)	షలయెవ్, రికొవ్	2.12
అణుబాంబు ప్రేలుడు-ప్రపంచవ్యాపితప్రమాదం-టూజిన్		0.50

ప్రతి యింటా వుండవలసిన సమాచార గ్రంథం!

9వ సాహిత్య వారోత్సవ సందర్భంలో

గొప్ప తగ్గింపు ధర!!

ఆంధ్రదర్శిని

తగ్గింపుధర రు 4-00

అసలు ధర రు 10

(తగ్గింపు ధర యీ వారోత్సవం వరకు మాత్రమే వర్తిస్తుంది)

ఈ అవకాశమును వినియోగించుకోండి!

సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులను అదుపులోనికి తెచ్చుట	జ్దానొవ్	0 44
సోవియట్ యూనియన్‌లో ఆరోగ్యసంరక్షణ		0.31
హిస్సార్ లోయ (లోయప్రాంతంలో వ్యవసాయ పద్ధతులనుగూర్చి)		0 31

ఇతరములు

గొడ్డలాపరిగాథ (నవల, 257 పేజీలు)	సల్‌చాక్‌తాకా	0 62
సోవియట్ చిన్నకథలు	(293 పేజీలు)	0.56

రంగురంగుల బొమ్మలతో బాల బాలికలకు

వినోదం విజ్ఞానం కలిగించు

బాలసాహిత్యం

ఇదేం పిట్ట?	0 44
రెండు కథలు	0 31
వేర్వేరు చక్రాలు	0 31
చిన్నారి కోడిపుంజు - బంగారి మేనిగొను	0 37
మూడు ఎలుగులు	0 37
మేకా,మూడు మేకపిల్లలు	0.25

పల్నాటి వీరచరిత్ర

వెల: రు 13-50 నయాపైసలు

రచన: శ్రీనాథుడు, మల్లయ్య, కొండయ్య

పరిష్కర్త వింగళి లక్ష్మీకాంత కవి

సహాయకుడు అవసరాల సూర్యారావు

భవదీయులు,

విశాలాంధ్ర ప్రచురణాలయం,

మాచవరం (P O) · విజయవాడ-4



నొప్పుల్లేని కాన్పుకు మానసికచికిత్సా పద్ధతులు

సోవియట్ డాక్టర్ల జయప్రదమైన కృషి

రచన:

ఎ. వాకురోవా.

ఆ యువతి ఆందోళన పడుతోంది. దంపతులిద్దరికీ బిడ్డ కావాలని ఎంతో కోరికగా వుంది. కాని ప్రసవమంటే కాస్త భయంగా వుంది. ఎందుకల్లనంటే, మా చెల్లెలు పుట్టినప్పుడు మా అమ్మ ఎంతో బాధననుభవించింది" అంది ఆ యువతి.

ఆమె మాటలు డాక్టరుకు ఏమీ ఆశ్చర్యం కలిగించలేదు. కాన్పు భయం తరతరాలనుండి వస్తూనే వుంది.

ప్రకృతిసిద్ధమైన ఈ ప్రసూతిపద్ధతి సులువు కావడానికి సోవియట్ వైద్యులు పట్టుదలతో పని చేస్తున్నారు. కాన్పు సమయంలో నొప్పులు తగ్గడానికి సోవియట్ యూనియన్‌లో 1936 నుండి మందులు విరివిగా వాడబడుతున్నాయి. కాని ఈ పద్ధతివలన తల్లీ, పిల్లలిద్దరికీ ఎల్లప్పుడూ హాని లేకుండా లేదు. ఆ తరువాత 11 సంవత్సరాల క్రితం, మానసిక వైద్య ప్రవీణుడు వి. జి. వెల్వోవ్‌స్కీ, ప్రొఫెసర్. [illegible]తో కలిసి, మానసిక పద్ధతులపై ప్రసవానికి ఒక పద్ధతి రూపొందించారు. ఈ పద్ధతితో, కాన్పు ప్రమాదకరం కాకుండాపోయింది. నొప్పులూ లేకుండా పోయాయి.

కాన్పునుగురించి ఆందోళన అనవసరమని ఆ యువతికి డాక్టరు చెప్పడం ప్రారంభించింది.

“నేను నిన్ను కాన్పుల వార్డులోకి గాని, లేబరు వార్డులోకి గాని తీసుకువెళ్ళాలను కాని, నేను నిన్నక్కడకు తీసుకు వెళ్ళగల్గితే, అక్కడ ఎటువంటి నొప్పుల బాధలూ, మూలుగులూ నీకు వినిపించవు. స్త్రీలు ప్రశాంతంగానూ, ఉత్సాహంగానూ పిల్లలను కంటారు. తల్లి కాబోయే ప్రతి మహిళ, కాన్పుకు మానసిక చికిత్సను పొందుతారు. సమయం వచ్చినపుడు తరగతులకు హాజరు కావలసిందని నీకూ చెబుతాను” అన్నది డాక్టరు.

తెల్లగా, శుభ్రంగా వుండే పెద్దగదిలో తరగతులు నడుపబడ్డాయి. గర్భిణీ స్త్రీలు చేసే వ్యాయామ పద్ధతులనుచూపే పోస్టర్లు గోడలకు తగిలించబడ్డాయి. ఇది సెంటరు ఖారఖోవ్ ప్రసూతి కేంద్రంలో మానసిక, రోగనివారణ పద్ధతి గది ఇది.

డాక్టరు నినా బోరిసోవ్నా, ఈ తరగతి నడుపుతుంది తమ కదలికలకు అడ్డం లేనిరీతిగా, బాగా వదులుగా వున్న దుస్తులను స్త్రీలు ధరిస్తారు. ఆమె చెప్పే పాఠాన్ని వారందరూ శ్రద్ధాశక్తులతో వింటారు బిడ్డ ఏ విధంగా పుడుతుందో, స్త్రీ అవయవాలను వర్ణిస్తూ, గర్భకాలంలో శరీరంలో వచ్చే మార్పులను సవివరంగానూ ఆ డాక్టరు చెబుతుంది గర్భంలో పిండం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో వివరంగా ఆమె చెబుతుంది శరీరం కాన్పుక్రమానికి ఎంత అద్భుతంగా [illegible] కుంటుందో ఆ స్త్రీలు తెలుసుకుంటారు. కాని పొత్తికడుపు ముడుచుకున్నప్పుడు, నరాల కొసలు ఉద్రేకపడతాయి, ఈ ఉద్రేకం మెదడుకు అందచేయబడుతుంది దానిని మెదడు బాధగా గోచరింపచేస్తుంది.

శరీరం ఈ బాధను అనుభవించకుండా ఉండడం కాని, లేదా బాధ తగ్గడం ఎలా అన్న ప్రశ్నకు ఆమె వివరించింది

శరీరానికి బాధ లేకుండా చేయాలంటే, గర్భవతి మానసిక స్థితిని మార్చివేయాలి

ప్రొఫెసర్ ఐ. పి. పావ్లోవ్ ప్రఖ్యాత రష్యను శారీరక శాస్త్రజ్ఞుడు మానవుని ఉన్నతనాడీ కార్యకలాపాలకు మూలం నాడీ నిర్మాణ పద్ధతులని ఆయన కనుగొన్నారు. సహజ ప్రతిచర్యలుగా పేర్కొనబడే స్వభావసిద్ధ ప్రతిచలనాలకు తోడు, కృత్రిమ ప్రతిచర్య (కండిషన్డ్ రిఫ్లెక్సు)లు కూడా ఉన్నాయనీ, వాటిని ప్రతిరోధ్యమూ పొందవచ్చుననీ, సులభంగా వాటిని తొలగించవచ్చుననీ ఆయన రుజువు చేశారు. ఒక వ్యక్తి మానసిక స్థితినిబట్టి, ఒకే ఉద్రేకం, విభిన్నమయిన ఫలితాలనిచ్చే ఇంద్రియజ్ఞానాలను కల్గించవచ్చు

రుజువు కాబడిన ఈ విధానాన్ని ఆధారం చేసుకొని, సోవియట్ వైద్యులు ప్రసూతి కేంద్రానికి వచ్చిన ప్రతి స్త్రీ మానసిక స్థితి తెలుసుకోవడం చాల అవసరమన్న నిర్ణయానికి వచ్చారు. ఆమె ప్రసూతి కేంద్రానికి వచ్చినప్పుడు, భయంతో వున్నదా, లేక నిబ్బరంతో వున్నదా, లేక అంతా బాగా జరుగుతుందన్న ధీమాతోనూ, ప్రశాంతితోనూ వుందా అన్న విషయం వైద్యులు తెలుసుకోవాలి వాస్తవంగా గర్భిణీ స్త్రీ మానసిక స్థితి చాల ముఖ్యమైన విషయం.

ఫలవంతమైన ఉత్తేజాన్ని కల్గించేవాటిల్లో మాటలాడటం ఒకటని [illegible] నిర్ధారణఅయిన విషయం. ఆమాటల శబ్దాన్ని సంకేతాన్ని నాడీకోశులద్వారా చెవి విని, మెదడు పనిచేయిస్తుంది. అప్పుడది సరైన ప్రతిచలనాన్ని కల్గిస్తుంది. యీ మెదడు చేసే పనిని ఇది మానవునికివున్న నిర్దిష్టమైన కార్యకలాపం దానికే “రెండవ సంకేతాలను తెల్పేపద్ధతి”అని పావ్లోవ్ పేరుపెట్టాడు. ఈ మానసిక చికిత్సాపద్ధతి తత్వం ఏమంటే, ఈ రెండవ సంకేతాలను తెల్పేపద్ధతిద్వారా ప్రభావాన్ని కలుగచేయడానికి మాటలను ఉపయోగించడం, అనవసర భయాందోళనలను స్త్రీలకు పోగొట్టడానికి వారికి విషయాలు వివరించడమూ, [illegible] చేయడమూ. నాడీమండలాన్నీ, దాని ఉన్నతస్థితికిచెందిన మెదడు భాగాన్నీ సమతూకంలో వుండేటట్లు చూడడమూ, దానికి బలం చేకూర్చడమూ జరగాలి. ఇలా జరిగితే, నొప్పులను సూచించే సంకేతాలవలన మెదడు ప్రశాంతతను కోల్పోదు. గర్భిణీ స్త్రీ తాను చేస్తున్న దానినంతటినీ అవగాహనలో పెట్టుకుంటూ, ఈ క్రమానికి తోడ్పడుతుంది

తల్లి కాబోయే మహిళకు ఏం బోధించాలి? నరాలు బిగపట్టినపుడు, శరీరానికి ఎక్కువ ప్రాణవాయువు కావలసి వుంటుందనీ, బాగానూ, సమంగానూ ఊపిరి పీల్చాలనీ నేర్పుతుంటుంది. పొత్తికడుపునూ, వీపునూ మృదువుగా తోమితే, అయిష్టమైన అనుభూతుల ప్రభావం లేకుండా వుంటుంది, నొప్పి కల్గుతున్నదనే ప్రధానభావంనుంచి దృష్టి మరలించబడుతుంది.

డాక్టరు బోరిసోవ్నా ప్రసూతిలో చాల క్లిష్టమైన దశను చెప్పడం విన్నాను. ఈ దశలో ఒక పొత్తికడుపే కాక, మొత్తం పొట్టఅంతాకూడా బిగపడుతుంది. శిశువు బయటకురావడం ప్రతిచర్య (రిఫ్లెక్సు) అయినా, దానిని అదుపులో పెట్టవచ్చు

డాక్టరు రిహార్సలును చూపించారు. స్త్రీ మంచంమీద పరున్నది. గాఢంగా ఊపిరిపీల్చి బిగపట్టాక, పొత్తికడుపుని బిగించడానికి అవసరమైన పద్ధతులన్నీ అనుసరించారు.

డాక్టరు వివరించడం జరిగిన తర్వాత, పాఠాలు ముగిసాయి అనగానే స్త్రీలు గబగబా వెళ్ళిపోకుండా, డాక్టరుతో మాట్లాడుతూ వున్నారు. వారు, తమ దైనందిన జీవితాన్ని గురించి, ఏమాత్రం దాచుకోకుండా చెప్తారు. వారు చెప్పినదాన్నిబట్టి డాక్టరు ముందు వాళ్ళకెంతో విశ్వాసంవుందని [illegible] ఇది చాలా ముఖ్యమైనవిషయం. ఆ స్త్రీలు, తమ విషయం అంతా సజావుగా సాగిపోతుందని, శిశువు పుట్టుక సౌభాగ్యాన్నీ ఆనందాన్నీ తెస్తుందనే [illegible], సంతోషంతోనూ, ప్రశాంతితోనూ యిండ్లకు తిరిగి వెళ్ళిపోతారు

మెడికల్ సైన్సెస్ కాండిడేటూ, ఖార్కోవ్ మాతా శిశుపోషణ కేంద్రాలయంలో డైరెక్టరూ అయిన డాక్టరు అలెగ్జాండ్రా కోర్నిలోవా నన్ను లేబరు వార్డులోకి తీసుకు వెళ్లింది అక్కడ, తల్లులు కాబోయే మహిళలందరూ ఎంతో తీవ్రంగా తమ దృష్టిని లగ్నం చేసి పని చేస్తున్నారు ఒకామె తన పొట్టను నెమ్మదిగా రుద్దుకుంటూ, గాఢంగా గాలిపీల్చింది మరొకామె కుర్చీమీద కూర్చొని తన నడుము దగ్గర [illegible]. ఆ పద్ధతులన్నీ డాక్టరు బోరిసోవ్నా బోధించినవే మరో డాక్టరు మరో యువతిని పరీక్షిస్తున్నారు.

“ప్రతిదీ అనుకున్నరీతిగానే జరుగుతోంది మిమ్మల్ని త్వరలో కాన్పు గదికి తీసుకు వెళ్తున్నాం” అని చెప్పింది డాక్టరు.

మేము కాన్పు గదికి వెళ్ళాం. కాన్పు [illegible] ఒక మహిళ దగ్గర వెళ్లి డాక్టరు యిలా నెమ్మదిగా అంటోంది: “బాగా ఊపిరి పీల్చు. ఊపిరి వదులు.”

కొద్ది క్షణాల్లో మావ శిశువు ఏడుపు వినిపించింది తల్లి ముఖం తేటపడింది

“మగ పిల్లవాడు అభినందనలు” అంది డాక్టరు బోరిసోవ్నా.

కొంత సేపైన తర్వాత ఎలావుందని అప్పుడే ప్రసవమయిన ఆమె నడిగాను.

“చాలబాగావుంది. ఏమాత్రం బాధ లేదు” అందావిడ

కొద్దిక్షణాలు విశ్రాంతి తర్వాత, డాక్టరు కోర్నిలోవా, తన సోఫియా పర్యటనగురించి చెప్పింది. బల్గేరియా డాక్టర్లు, ఆమె అక్కడకువచ్చి, ఈ మానసిక చికిత్సా పద్ధతులను చెప్పమని కోరారు. ఆమె అక్కడవుండగా, డాక్టర్ల, మంత్రసానుల సమావేశాల్లో అనేక ప్రసంగాలు చేసింది. అనేకమంది గర్భిణీ స్త్రీలతో మాట్లాడింది. ఈ మానసిక చికిత్సా పద్ధతిని గురించి ఆమెకు బల్గేరియానుండి ఇప్పటికెన్నో ఉత్తరాలు వస్తున్నాయి

“కాన్పు బాగా సుఖంగా జరుగుతుందన్న విశ్వాసాన్ని నాలో ఎంతగా కల్గించారో చెప్పలేను. మీకు కృతజ్ఞతాలు” అని బల్గేరియా నుండి కాబోయే తల్లి ఒక లేఖ వ్రాసింది “నా శిశువు జననం కోసం నేనిప్పటికే అంతా సిద్ధం చేసుకున్నాను మగపిల్లవాడికి నీలిరంగు దుస్తులు వేయడం, ఆడపిల్లకైతే ముదురు పసుపురంగు దుస్తులు వేయడం మా దేశం ఆచారం. నాకు ఆడపిల్ల పుడుతుందో, మగపిల్లవాడు పుడతాడో తెలీదు మీరు వెళ్ళినప్పటినుండీ, మంత్రసాని స్టోయియా మాతో కొన్ని విషయాలు మాట్లాడింది. మా కామె చెప్పే పద్ధతి నాకు బాగా నచ్చింది ఇట్లు పోలీనా” అని బల్గేరియా నుండి ఒకామె వ్రాసింది.

మేరియానుండి ఈ ఉత్తరం అందింది, “పోలీనాకు ఆడపిల్ల పుట్టింది ఆమెకు పూర్తిగా ప్రశాంతంగా వుంది ఆమెకు నొప్పులెప్పుడు ప్రారంభించాయో, ఎప్పుడు ప్రసవించిందో ఎవరికి తెలీదు ఈ మానసిక చికిత్సా పద్ధతి ప్రజాబాహుళ్య పరిధిలో అనుసరించబడుతుందని నా నమ్మకం.”



మరికొద్ది నిమిషాల్లో పసిపాపను కనబోతున్న మహిళ

రక్షణ నిధికి కమలా సోదరీమణుల నాట్యప్రదర్శన

గుంటూరు, జనవరి 28

దేశరక్షణనిధి సేకరణకు ప్రముఖ నర్తకి కుమారి కమల, ఆమె సోదరీమణులు కుమారి వసంత, కుమారి రాధలు ఈ నెల 28వ తేదీ సాయంత్రం గుంటూరు ఉచితనాట్యప్రదర్శనం యిచ్చారు

గుంటూరు జిల్లా ప్రజారక్షణ సంఘం వారిచే యేర్పాటు చేయబడిన ఈ ప్రదర్శనం ప్రముఖ స్త్రీ కళాశాలలో జరిగింది పురపాలక సంఘాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ప్రదర్శనకు హాజరయ్యారు

దశావతారములు, మండూక శబ్దం, ప్రియ నిరీక్షణ, [illegible], పార్వతి శివుని వరించుట ఈ ప్రదర్శనలోని ప్రత్యేకాకర్షణలు

ఈ ప్రదర్శనలకు టిక్కెట్ల అమ్మకం ద్వారా జిల్లా [illegible] వేలు రక్షణ నిధికి [illegible] చేయబడ్డాయని మంత్రి చెప్పారు.

(వి వి)

రక్షణ కృషిలో భారత మహిళల ముందంజ

దేశంయొక్క స్వాతంత్ర్యం, గౌరవ ప్రతిష్ఠలకు ఏర్పడిన ప్రమాదాన్ని, చైనా దురాక్రమణదారు సవాలును ఎదుర్కోడానికి భారత దేశంలో మహిళలుకూడా దృఢనిశ్చయంతో ముందుకు వచ్చారు. రక్షణ నిధికి డబ్బు, బంగారం, నగలు విరాళం ఇవ్వడం, రక్తదానం, ఇతర ఆస్తుల దానం - ఇవే కాకుండా వారు నర్సింగ్ వంటి అనేక సర్వీసులలో చేరడానికి ముందుకు వస్తున్నారు. మహిళా సంక్షేమ కార్యాల కల్పన సంఘం ఏర్పడిన వెంటనే ఢిల్లీకి చెందిన మహిళలు 2000 మందికి పైగా నర్సులు, గుమాస్తాలు, స్టెనోగ్రఫర్లు, టెలిఫోను ఆపరేటర్లు, అంబ్యులెన్సువాన్ల డ్రైవర్లుగా పని చెయ్యడానికి తమ సంసిద్ధత తెలియ చేశారు.

పూనాకు చెందిన సుప్రసిద్ధ గ్లయిడర్ విమాన చోదకురాలు కుమారి ఇందూభిడే కనీసం హెలికాప్టర్లు నడపటానికి సైన్యంలో చేర్చుకోవలసిందని కోరింది. ఉత్తర ప్రదేశ్‌ని ఫరూఖాబాద్‌కు చెందిన ఒక గ్రామ సేవిక రైఫిల్ శిక్షణ పూర్తి అయ్యిందని, తనను సైన్యంలో చేర్చుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీ, దేశంలో ఇంకా ఇతర పెద్దనగరాలలో కళాశాలల విద్యార్థినులతో సహా అనేకమంది స్త్రీలు రైఫిల్ శిక్షణ పొందడానికి ముందుకు వచ్చారు.

భారతీయ మహిళా జాతీయసమాఖ్య, అఖిలభారత మహిళా సంఘం, యువతీ జనసంక్షేమ సంఘాలు ప్రారంభించిన రక్షణకృషిని ఇతోధికం చెయ్యడానికిగాను మహిళా జాతీయరక్షణ సంఘం, మహిళా సేవా సహాయకసమితి, సేవా సమితి, స్త్రీ సభవంటి సంఘాలు ఏర్పడ్డాయి. [illegible] స్వచ్ఛంద సేవా సంఘం కలకత్తా ప్రధాన కార్యస్థలంగా తిరిగి తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇక జమ్మూలో స్త్రీలు జవాన్ల సంక్షేమ కేంద్రం ఒకటి ప్రారంభించారు

ఈ సంఘాలన్నీ కూడా రక్షణనిధికి నగదు రూపంలో బంగారం రూపంలో విరాళాలు, ఉన్ని గుడ్డలు సేకరించడంలో, నర్సింగు, సహాయక నర్సింగ్ వంటి విషయాల్లో శిక్షణ తరగతులు ఏర్పాటు చెయ్యడంలో, జవాన్లకు పనికి వచ్చే, ఉన్ని దుస్తులు కుట్టడంలో, బహుమతులు, దుప్పట్లు యుద్ధరంగానికి పంపడంలో ముమ్మరంగా కృషి చేశాయి

ఇంఫాల్‌లోని ఆదివాసి మహిళా శిక్షణ కేంద్రంలో స్త్రీలు మన జవాన్ల కొరకై [illegible] జాకెట్లు 5000 కు పైగా కుట్టి [illegible] పని చేశారు.

కుటుంబ ఖర్చులో పొదుపు

దేశంలో అన్ని చోట్ల మహిళా సమావేశాలు జరిగాయి అక్కడక్కడ డబ్బు, బంగారం నగలు ఇవ్వడమే కాకుండా ఈ సమావేశాలలో అనేకమంది స్త్రీలు తమ కుటుంబ ఖర్చు తగ్గించి అల్లా ఆదా అయిన సొమ్ము జాతీయ రక్షణా బాండ్లలో మదుపు పెట్టాలని శపథాలు చేశారు.

బొంబాయిలోని విలేపార్లేలో జరిగిన ఒక మహిళా సమావేశంలో కుటుంబం ఖర్చులో 10 శాతం ఆదా చెయ్యాలనీ, అందులో సగం జవాన్ల సంక్షేమానికి, మిగతా సగం రక్షణబాండ్లలో మదుపు పెట్టాలని నిర్ణయించబడింది.

ఎర్నాకుళం కేరళలోని సెయింట్ తెరిసాస్ కాలేజీకి చెందిన దాదాపు 2000 మంది విద్యార్థినులు అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం తాము పౌడర్లు, స్నోలు, ఎసెన్సులు, సెంటులైనవి వాడమనీ, అల్లా ఆదా చేసిన సొమ్ము రక్షణ నిధికి ఇవ్వగలమని కేరళ గవర్నర్ ముందు ప్రతిజ్ఞ చేశారు

ఢిల్లీలో ఏర్పాటైన మహిళా సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధీ అక్కడికక్కడే నూరుతులాల బంగారం, షుమారు రూ 10,000 ల విరాళం సేకరించడం జరిగింది కలకత్తాలో మహిళా సమన్వయ సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఈసంస్థ అత్యవసర పరిస్థితి ఏర్పడిన ఈ తరుణంలో ప్రభుత్వానికి పూర్తిమద్దతు ఇవ్వగలదనీ, సంపూర్ణ సహకారం అందచేయగలదనీ తెలియచేసింది.

దేశభక్తి, త్యాగాలకు ఉత్తమ నిదర్శనలు

దేశభక్తి, త్యాగాలకు ఉత్తమ నిదర్శనలుగా పేర్కొనదగిన సంఘటనలుకూడా అనేకం ఉన్నాయి ఇందులో ప్రముఖంగా ఎన్నదగినవాటిల్లో ఒకటి ఇది: పంజాబులో అగ్వార్‌పూర్ గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు షుమారు రు.15,000లు విలువచేసే తనయావదాస్తినీ జాతీయరక్షణనిధికి విరాళం ఇచ్చింది. ఆమె ఏకైక పుత్రుడు సుందర్ సింగ్ నెఫా ప్రాంతంలో యుద్ధంలో దేశానికి తన ప్రాణాలు అర్పించాడు

ఢిల్లీకి చెందిన 85 సంవత్సరాల వృద్ధురాలు పూర్ దేవి జీవితంలో మిగుల్చుకొన్న 140 లు మొత్తం జాతీయ రక్షణనిధికి విరాళం ఇచ్చింది ఆవిడ ఈ సొమ్ము స్వయంగా ప్రధాన మంత్రి ఇంటికి వచ్చి ఇచ్చి వెళ్ళింది. ఆవిడ ఒక్కర్తే కాదు ఇలా చేసింది ఇట్లాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి కొన్ని వేల సంఘటనల్లో ఒకటి రెండు మాత్రమే ఉదహరించడం జరిగింది

లక్నోలో ఆడపిల్లలు జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించి ఆడపిల్లలు జాతీయ రక్షణనిధికి విరాళాలు సేకరించడానికిగాను ఒక టీ దుకాణం నిర్వహించారు.

స్త్రీవిద్య-తగిన మార్పులు

[illegible] ఒక విద్యార్థి స్త్రీ విద్యావశ్యకతను వివరించి, విద్యలో కావలసిన మార్పులు వివరించి విద్యార్థినులకు చక్కని సలహా లిచ్చారు, ఒకానొక పత్రిక ద్వారా. చదివిన చదువులకు, చేసే ఉద్యోగాలకు ఎలాంటి సంబంధము లేదనేది మొదటి పాయింటు చదివిన చదువులకు సార్థకత అంటూ ఏమీలేదు కాబట్టి విద్యార్థినుల చదువులో మార్పు అవసరమనేది రెండవ పాయింటు [illegible] ఇక వ్యాసముఖ్యోద్దేశము ఏమిటంటే రెండు డిగ్రీలు తెచ్చుకున్నా యెంత చదువులు చదివినా చివరకు స్త్రీకి మిగిలేది వంటగదికే పైగా యీ చదువులవల్ల యింకొక కష్టమేమిటంటే వంట అంటే ఏమిటో తెలియకుండాపోతుంది స్త్రీలకు.

వి. రాధ

దానివలన వుద్యోగము చేసే యీ మహానీయుల పాట్లు వర్ణించనవసరములేదు. కాబట్టి కాలేజీచదువుల్లో వంట నేర్పటము ప్రవేశపెడ్తే చాల బాగుంటుంది ఇలా సాగిపోయిందివ్యాసము చదవగానే చటుక్కున నాకు సామెత గుర్తుకు వచ్చింది ఎక్కడవున్నావు గొంగడీ అంటే వేసినచోటే వున్నానూఅన్నదంట

వ్యాసకర్త చెప్పినట్లు చదివే చదువుకి చేసే వుద్యోగాలకి సంబంధముంటూ లేదు చదివేది సైన్సు అండ్ ఆర్ట్సు చివరకి చేసేది యే [illegible] కూడటమో, యే జనసంఖ్యలు గుణింపటమో కొన్ని రోజులు గడచిన తర్వాత చదివిన చదువు పూర్తిగా మరచిపోవటము జరుగుతుంది ఇక చివరకు మిగిలేది డిగ్రీ మాత్రమే అలాగున్నది నేటివిద్యావ్యవస్థ కాని యీ సమస్య స్త్రీలకే కాదు, పురుషులకు కూడా వుందని గమనించాలి చదువుకి వుద్యోగానికి సరిపోవాలనటము కష్టసాధ్యమేమరి

కట్నపిశాచికి పాల్పడి స్త్రీ సాంఘికముగా, ఆర్థికముగా బాధపడుతూనే వుంది ఈ కట్నపు పిశాచి చాటిచాటి చెవిలో శంఖు పూరించినట్లు అవుతుంది గాని అంతకుమించి ప్రయోజనము కనిపించడంలేదు ఎవరికివారు గుట్టుగా [illegible]. ఈ కట్నబాధ పడలేకపోతే అనేక కుటుంబాలు ఈ బాధలకు గురి అవుతూ స్త్రీ నైతికముగా, మానసికముగా కృంగిపోయి చివరకి ఆత్మహత్యలకి పాల్పడుతున్నది అనునిత్యం [illegible] స్త్రీ [illegible] మానసిక బాధ ఎక్కువగా వుంది, అందువల్ల ఎంతైనా అవసరం దానికి ఎట్టి విద్య కావాలి పరిజ్ఞానము కల్గించే విద్య- అంతేగాని పాకశాస్త్ర కళాప్రావీణ్యత కాదు.

ఇక మిగిలిపోయింది స్త్రీ విద్యలో మార్పులు మార్పు అంటే వ్యాసకర్త దృష్టిలో యిది స్త్రీ విద్య, యిది పురుష విద్య అని విభజించి యికముందు ఎడ్యుకేషన్‌లో క్రొత్తసృష్టి ప్రారంభించాలని వుద్దేశ్యముగాబోలు అంటే కాలేజీలు వంటశాలలుగా రూపొందాలన్న మాట. సైన్సు లేబరేటరీస్ కిచెన్‌రూమ్స్ కావాలి ఆర్ట్సు అండ్ సైన్సు థియరీస్ బదులు పాకశాస్త్రము బట్టీ పట్టాలి. ఇది నిజంగా హాస్యాస్పదమయిన విషయము గాని అంతకుమించి యేమీ లేదు.

స్త్రీ చదువేదైనా చదవాలి. అంటే కాలేజీలకి పోయిన వంట యింటి కుందేలన్న విషయం మరచిపోరాదంట ఏదయినా వుద్యోగానికి అర్హము చేస్తే సైన్సులోగాని, ఆర్ట్సులోగాని నీవు సముపార్జించిన జ్ఞానము, తెలుగు, యింగ్లీషులలో నీవు సాధించినది లెక్కగాదు, వంటగాదు. ఏదయినా సబ్జెక్టు ఏదయినా కొంచెం సాధనచేసి ఏదో కొంచెం యోగ్యత ఉంటే చాలు వుద్యోగం లభించే. అంతేగాని ఆఫీసుల్లో [illegible] కొలతలు కావుగా

విద్య అంటే వుద్యోగమా అంటే ప్రస్తుతం అంతే కాకపోతే కట్నంబాధ [illegible] పోవాలి ఉద్యోగావశ్యకత లేమి కాని కాలేజీ చదువు కావాలనుకున్న స్త్రీకి కూడ సామాన్యముగా డొమెస్టిక్ సైన్సు, హోమ్ సైన్సు కోర్సులు ప్రవేశపెట్టారు. అయితే అది కాలేజీల్లో [illegible] వంట రాకపోవటము నేటి కాలేజీ చదువుల లోపము కాదు. తల్లిదండ్రుల శిక్షణ లోపమని నిర్మొహమాటంగా చెప్పవచ్చును. అలాగని అందరి స్త్రీలను ఒకే విధమయిన శిక్షణలో బొమ్మలవలె [illegible] అందరి విధానము [illegible] ఒకటిగా వుండవు

నేటి స్త్రీ అన్నిరంగాలలో కూడ రాణిస్తున్నది. ఈ విషయాన్ని గమనించాలి. అనాలోచితముగా వచ్చినది స్త్రీ వ్యక్తిత్వానికి గొడ్డలిపెట్టుగా వచ్చి ఈ కట్న పిశాచి లాంటి [illegible] విద్యతోపాటు తగిన సంస్కారాన్ని కూడా తన లో సంతరించుకొని [illegible] భవిష్యత్తులో కూడా మన సోదరీమణులు ‘ఆదర్శ మహిళ’లుగా రూపొందగలరని ఆశించుదాము అనే మన ఆశయము, కర్తవ్యం.

పుస్తక సమీక్ష:

నూతన పరిస్థితులలో పాతసమస్యల రీతులు

మన దురదృష్టంవలన ప్రచురణకర్తలు పుస్తకాల పేర్లను కాపీచేస్తూ అసలు, నకిలీ విశేషణాలను చేర్చి తీరవలసిన పరిస్థితి కల్పిస్తున్నారు ప్రస్తుతం శ్రీమతి కోడూరి కౌసల్యాదేవి వ్రాసిన (అసలు) చక్రభ్రమణంతో అటువంటి ప్రసక్తి కలిగింది [దీవిని సర్వోదయ పబ్లిషర్సు, విజయవాడ-2 వారు ప్రచురించారు. వెల: రు. 5 లు]

చక్రభ్రమణంలో కనిపించే సమస్య స్వభావంలో కొత్తలేదు భార్యప్రవర్తనను మగడు అనుమానించడం, బాధించడం, ఇంట్లోంచి తరిమెయ్యడం వీనిలో నూతనత్వంలేదు. అంతా పాత పురాణమే

కాని, ఈపాతపురాణంలోనిపాత్రలు మాత్రం నూతన సమాజపు సంస్కారాలు గలవారు అందుచేతనే వారి సమస్య నూతనంగా పరిశీలనకు వచ్చింది.

మాధవి సంస్కారంగల ఆధుని విద్యావతి. రచయిత. గాయని. ఆమెకున్న అర్హతలు భర్త రవీంద్రకు గర్వకారణం అందమైన బొమ్మను అందరికీ చూపించే పిల్లవానిస్వభావాన్నే రవీంద్ర ప్రదర్శించాడు మిత్రులకు పరిచయం చేశాడు [illegible] తిప్పేవాడు.

కాని, అతను భార్యను అనుమానించేడు

ఈర్ష్య వేరు. అనుమానంవేరు మనకు ఈర్ష్య కలిగించే వస్తువు మనకే వుండాలనే భావాన్ని కలిగిస్తుంది ఆ వస్తువు మనకే చెందడం మనకు గర్వకారణం ఈర్ష్యకు కారణమైన వ్యక్తిని మనకంటే ఉన్నతంగా, ఉత్తమంగాభావిస్తున్నా మనేదానికి మనం అనుభవించే ఈర్ష్యయే సాక్ష్యం.

అనుమానం అల్లాకాదు అనుమానం ఏర్పడిన వ్యక్తి మనకే వుండాలనే కోరిక వుండదు. ‘[illegible]’ మొదలయినవే ఆ వ్యక్తికి వుపమానాలు అంటే త్యాజ్యాలన్నమాట ప్రతి అనుమానియూ భార్యను విడిచిపెట్టేటట్లు చేయడం లేదంటే దానికి కారణం అనేకం. ఇంట్లో వండిపెట్టే దిక్కు లేకుండా పోతుందనే భయం. మర్యాద, కాదనే భయం. పిల్లల భయం. లోకభయం అల్లాగే అనేక భయాలు. అంతేగాని ఆమె ఉత్తమురాలూ, ఉన్నతురాలూ అనీ, ఆమె తనకే వుండాలనీ అనుకోవడం వలనకాదు.

ఈర్ష్య స్త్రీ-పురుషుల సమాన మర్యాదను సూచిస్తుంది

అనుమానం స్త్రీ మగవాని సొత్తు అనే భావనమంచి బలం పుంజుకుంటుంది.

అందుచేత ఈర్ష్యకూ-అనుమానానికీ సామాజిక ప్రాతిపదికలు వేరు.

ఈ నాడున్న సమాజం స్త్రీని విద్యలో, సంస్కారంలో మగవానితో సమాన స్థాయికి, కొన్ని సందర్భాలలో అంతకంటే వున్నత స్థాయికి తెచ్చింది. అటువంటి స్త్రీని కలిగివుండడం గర్వకారణంగా భావించే స్థితి మగవానిలో ప్రవేశించింది కూడా. కాని, అదింకా బాల్యదశలోనే వుంది. అందుకే ప్రదర్శనోత్కంఠ

కాని, పూర్వపు పాతివ్రత్య బలం పడలేదు. స్త్రీ మగవానిది - మగని సొత్తు, అతనికి అధీనం. ఆమె మరో మగవానితో మాట్లాడడం, ఆమెకి అనారోగ్య పరిస్థితిలో డాక్టరుగా మగవాని సాయం పొందడం కూడా అతని కామె మీద గల అధికారాన్ని తగ్గించేదిగానే ఆలోచన. అది అన్యాయమనిపించినా [illegible], సలహాకూ, సవరణకూ కూడా అక్కడ స్థానంలేదు.

ఉపపన్నా హి దారేషు
ప్రభుతా సర్వతోముఖీ
[భార్యమీద భర్తకు సర్వ సంపూర్ణమైన అధికారం వుంది]

అతడు భార్యను మిత్రులకు ప్రదర్శించడంలో కూడ ప్రభుధర్మమే మూలకారణం!

అంటే కొత్త సమాజంలో వచ్చిన అభివృద్ధికీ, పూర్వసమాజంలోవున్న మానవుడు జీర్ణించుకొని, వంటబట్టించుకున్న భావజాలానికీ వైరుధ్యం ఏర్పడింది

[illegible] భార్యపరిదేవనా, నిస్సహాయతా స్వభావం [illegible].

ముఖ్యంగా పూర్వసమాజ పరిస్థితులలో దానికి కారణం, ఆమె తిండికి కూడా దిక్కులేనిది పోతుంది ఆసమాజంలో ఆమె బ్రతుకు దానికి దారిలేదు

కాని, నూతన సమాజంలో స్త్రీకి-ముఖ్యంగా చదువు ఏమాత్రం వున్న స్త్రీకైనా బ్రతుకగలననే ధైర్యంలభించింది. అదృష్టం ఈ నవలలో మాధవి భర్తకు వ్రాసిన జాబులో లేఖామాత్రంగా కనిపిస్తూనే వుండడం గమనించత వుంది.

“నామీదకోపం తగ్గలేదనుకొన్నాను. కాని, అన్నయ్యకైనా వ్రాయకపోతే ఏమనుకొంటాను?”

అని మాధవి ప్రశ్నిస్తుంది జాలిలేదా అని ప్రశ్నించినా “ఆవేశాన్ని దూరంగా నెట్టి ఒక్కసారి ఆలోచించి చూడండి” అని హితవు చెప్పింది.

రవీంద్ర అనుమాన పడిన ఘటనల యథార్థతనిని వివరిస్తూనే “ఆక్రోశస్త్ర ప్రయోజన మేమిటి? ఏ సమస్యా పరిష్కారానికైనా కాల పరిపక్వత అవసరం.” అని నిర్మలత్వం చూపిస్తుంది.

నూతన సంస్కారం స్త్రీలో కలిగించిన ఆత్మవిశ్వాసాన్ని ఆ లేఖలో చూస్తాం. ఆమె బానిసగాదు ఒక స్నేహితురాలు, సహచరి, హితైషిగా భర్తతో వాదించింది అతని తప్పు చూపింది. తన స్థితిని వివరించింది. “బాగా ఆలోచించి మీకు నచ్చినట్లు చేయండి” అనడంలో తన ఆత్మాభిమానాన్నీ, వ్యక్తిత్వాన్నీ ప్రదర్శించింది.

సమాజంలో మార్పు పొందుతూన్న ఒక నూతన స్త్రీని చిత్రించగలగడమే ఈ నవల పొందిన ప్రజాదరణకు మూలం.

చక్రభ్రమణంలో శ్రీమతి కోడూరి కౌసల్యాదేవి చిత్రించిన సమస్యఇది. ఆకర్షణీయమయిన శైలి, [illegible] పాత రూపంలోని కొత్త సమస్యతో ఆమె చదువరులను ఉత్తేజపరిచారు.

● ప్రతులకు:
‘మహిళాభ్యుదయం’
విశాలాంధ్ర
విజయవాడ-4

రేడియో

బుధవారం, జనవరి 30
శక 1884, మాఘ 10

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6-30 శుభోదయం: వైష్ణవ భజనలు; 6-35 ప్రసార విశేషాలు; 6-45 భక్తిరంజని (హై బి); 7-0 తె. వా; 7-15 నేటి విశేషం, 7-20 సంగీతశిక్షణ, 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్; 8-0 ఆం వా; 8-15 హిం వా; 8-30 హైదరాబాద్ వలె, 9-0 వార్తా సమీక్ష; 9-5 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 11-30 భక్తి గేయాలు, 11-40 ఉన్నత పాఠశాలలకు (హై బి), 12-10 జానపద గేయాలు: శైలబండి పాటలు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-0 మహిళా సమాజం (హై బి), 1-30 లలిత సంగీతం, 1-50 తె వా; 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 గ్రామములకు: జాతీయ గీతం; 7-30 బొమ్మరిల్లు పాటలు; 7-45 రణదుందుభి; 8-30 ఢి. వలె, ఆంగ్లం 9-0 ఆం. వా; 9-15 ఢి. వలె; 9-30 గాంధీ సూక్తులు; 9-50 లలిత సంగీతం; 10-0 వయొలిన్; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-0 తె వా; 7-15 నేటి విశేషం; 7-20 విజయవాడవలె, 7-45 సుబద్ధ సంగీత్; 8-0 ఆం వా; 8-15 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం; 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఉ. పాఠశాలలకు; 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం (వి. బి;) 1-30 బాలకృష్ణారావు: ఖయాల్; 1-40 హిం. వా, 1-50 తె. వా, 2-0 హై. బి. వలె; 2-10 ఉ వా; 2-20 హై. బి. వలె, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-20 కన్నడ శ్రోతలకు; 7-0 తె. వా; 7-15 ఆదాబ్, ప్రదాన్; 7-30 ఉ. వా; 7-45 ప్రసంగం (ఉర్దూ); 7-50 వినోద సంగీతం; 8-0 నాటిక (వి. బి); 8-30 ఢి వలె; ఆంగ్లం 8-55 ప్రస్తుతాంశం; ఆంగ్లం 9-0 ఆం వా, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; ఆంగ్లం 9-30 విజయవాడ వలె, 10-0 ఖయాల్; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై.)

ఉదయం. 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.03 మీ 6120 కిలో సై)

8-0 హై. ఎ. వలె, 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

మధ్యాహ్నం 11-40 హై. ఎ వలె; 12-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 12-30 హై ఎ వలె, 2-0 వాతావరణ సూచన, పి ఎస్ లక్ష్మి: గోటువాద్యం; 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలో సై.)

సాయంత్రం: 6-0 హై. ఎ వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 కర్ణాటక సంగీతం, 8-0 హై ఎ వలె, 10 0 సంగీతామృతం, 10-30 హై. ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలో సై.)
60.98 మీ (4920 కిలో సై.)

ఉదయం 6-45 మంగళగానం 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 [illegible], 7-50 వాద్య సంగీతం; 8-0 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి.

49.30 మీ (6085 కిలో సై)

మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మా పాఠశాలలకు 1-0 కదంబం, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి; 1-50 తె వా; 2-0 మధుర గీతం; 2-10 ఉ. పాఠశాలలకు, 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా, 6-5 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 పరోపదేశ రూపకం (తమిళం), 6-50 కదంబం, 7-0 తె. వా; 7-15 బృందగానం, 7-30 సంగీతమాల, 8-0 నాటిక (వి బి), 8-30 కవియూరి [illegible] రేవమ్మ, 8-55 ప్రస్తుతాంశం, ఆంగ్లం 9-0 ఆం వా, 9-15 ఢి వలె; ఆంగ్లం 9-30 రూపకం-తెలుగు (గాంధీ సూక్తుల ఆధారంగా), 9-50 పాశ్చాత్య సంగీతం; 10-35 ప్రసార సమాప్తి.

తిర్మలాయపాలెంలో కమ్యూనిస్టు కార్యకర్తపై హత్యా ప్రయత్నం

ఖమ్మం, జనవరి 24

ఖమ్మం తాలూకా తిర్మలాయపాలెం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్త, పంచాయతీబోర్డు సభ్యుడు శ్రీ వెంకట జీడికల్లుగారిని హత్యచేయాలనే తలంపుతో కాంగ్రెసు పేరుతో చలామణీ అయ్యే స్థానిక భూస్వాములు కుట్ర పన్నారు. జీడికలు గారు నిన్నటిరోజున ఉదయం బజారులో వస్తుండగా అకస్మాత్తుగా అతనిపైబడి కొట్టారు. హెచ్చుగా కర్రదెబ్బలు తగిలాయి అదృష్టవశాత్తు ప్రాణాలు కాపాడుకొని బయటపడ్డాడు.

ఈ వార్త వినగానే ప్రజలంతా గుమిగూడి యీ ఘాతుకాన్ని ఖండించారు. ఆ సమయంలో గ్రామంలోనే వున్న ఖమ్మం రూరల్ పోలీసు సబిన్స్పెక్టరుకు రిపోర్టుచేయగా, ఖమ్మం ఆస్పత్రికి పంపించారు ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

ఈ గ్రామంలో స్థానిక భూస్వాములు కొందరు అనాదిగా వస్తున్న గ్రామ సమష్టి భూమిని ఆక్రమించుకొని, గ్రామ ఉమ్మడి సొత్తును అనేక వేల రూపాయల ఆస్తిని కాజేయాలని ప్రయత్నించిన సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన శ్రీ జీడికల్లు గారు ఎదిరించి భూస్వాముల స్వాధీనంనుండి యీ భూమిని విడగొట్టించడానికై రెవిన్యూ అధికార్ల దృష్టికి తెచ్చి ఆక్రమించుకొన్న భూమినంతా విడగొట్టించడానికి ప్రయత్నించారు. దానిపై భూస్వాములు కక్షబూని శ్రీ జీడికల్లు గారిపైన, పంచాయతీ బోర్డు అధ్యక్షునిపైన అనేకమందిపైన తప్పుడు కేసులు బనాయించారు.

భూస్వాముల తరఫు పలుకుబడిని వినియోగించుకొని స్థానిక పోలీసులను లోబరచుకొని అనేక తప్పుడు రిపోర్టులు యిచ్చి కేసుల్లో ఇరికించారు.

అంతేగాక సమితి కేంద్రస్థానమైన యీ గ్రామ పంచాయతీబోర్డు కమ్యూనిస్టు పార్టీ చేతిలోవుండటం, స్థానిక కాంగ్రెసు వారికి కన్నుకుట్టినట్టుగా వుంది.

తనకు భూస్వాములద్వారా ప్రాణాపాయం వుందని, రక్షణ యివ్వవలసిందని యిదివరకే శ్రీ జీడికల్లు గారు పోలీసులకు రిపోర్టు ఇచ్చివున్నట్లుగా తెలుస్తున్నది. (వి. వి)

వెంకటాయపాలెం అశాంతిపై విజ్ఞప్తి

ఖమ్మం, జనవరి 24

ఇటీవల ఖమ్మంతాలూకా యం. వెంకటాయపాలెంలో భూస్వాములు చాలా [illegible], చాలా [illegible] కొంతమంది రౌడీలను పోగుచేసి స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల యిండ్లపై దాడులు చేయడం పంటపొలాలు కోయడం వంటి దౌర్జన్యాలను జరిపిన సందర్భంగా ఆ గ్రామంలో శాంతిభద్రతలు కాపాడుటకై తక్షణచర్య తీసుకోవాలని మొన్న జిల్లా కమ్యూనిస్టు పార్టీ పక్షాన శ్రీయుతులు మహమ్మద్ రజబ్ అలీ, మంచికంటి రాంకిషన్ రావు, బోజెడ్ల వెంకటనారాయణ గార్లు జిల్లా పోలీసు సూపరింటెండెంటును కలుసుకొని ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

గ్రామ శాంతి భద్రతల విషయంలో తక్షణచర్య తీసుకుంటామని, అవసరమైతే అచ్చట పోలీసు క్యాంపు కూడా పెడతామని యస్ పి. చెప్పారు. (వి. వి.)

ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు సమావేశం

ఖమ్మం, జనవరి 23

ఖమ్మంపట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గసమావేశం జనవరి [illegible] వ శ్రీ [illegible] వెంకయ్యగారి అధ్యక్షతను జరిగింది. పార్టీ నిర్మాణ కార్యకలాపాలపైన పట్టణ కమిటీ కార్యదర్శి శ్రీ ఆర్. రాంమోహన్ రావుగారు నివేదికను యిచ్చారు.

తమిళనాడు కమ్యూనిస్టు నాయకులు శ్రీ జీవానందం అకాల మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

ఈ నెలాఖరులోగా పార్టీ సభ్యత్వ రుసుం వసూలు చేయాలని, ఫిబ్రవరి 15 వరకు పార్టీ నిధి వసూలు చేయాలని నిర్ణయించారు.

కమ్యూనిస్టుపార్టీనుండి తొలగించబడ్డ సయ్యద్ జాఫర్ కమ్యూనిస్టు పార్టీపైన లేనిపోని నిందలు మోపుతూ, అబద్ధపు కరపత్రాలువేసి పార్టీసభ్యులను ప్రజలను మోసగిస్తున్నాడని, ఆ మోస ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కోరుతూ మరో తీర్మానం గావించారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఖమ్మం వచ్చిన సందర్భంలో మునిసిపాలిటీ వ్యతిరేకముగా గావించిన ప్రసంగాన్ని ఈ కమిటీవారు విచారం తెలియజేశారు. బాధ్యత కలిగిన మంత్రులు ఇలాంటి ప్రసంగాలు చేయడం తగదనీ, ఖమ్మం మునిసిపల్ పరిపాలనలో ప్రజలంతా సహకరించి పట్టణాభివృద్ధికి తోడ్పాలని విజ్ఞప్తిచేశారు

కేంద్ర ప్రభుత్వం జారీచేసిన బంగారు కంట్రోలు నిబంధనలవల్ల ఖమ్మం పట్టణంలోని రెండు వందలకుపైగా స్వర్ణకారులు నిరుద్యోగులయ్యారనీ, యీ క్లిష్ట పరిస్థితిలో స్వర్ణకారులందరికి వేరే జీవనాధారం కలిగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు (వి. వి.)

దేశరక్షణ ముఖ్యమా? కాంగ్రెస్ ప్రయోజనం ముఖ్యమా?

కమ్యూనిస్టులనే కారణంగా గ్రామరక్షణ కమిటీలనుండి పంచాయతీ అధ్యక్షుల తొలగింపు పూర్తిగా అన్యాయమని ఖండన

కోడూరు, జనవరి 26

దివి తాలూకా కోడూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పల్లపల్లి శ్రీనివాసరావు గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

కాంగ్రెసు పార్టీకి చెందిన అవనిగడ్డ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ వక్కపట్ల బాబూరావుగారు గ్రామస్థాయిలో (ఆంధ్ర ప్రభుత్వంవారి జి. వో. ఎం. ఎస్. 1518/ తేది 24-12-62 ప్రకారం) ఏర్పాటు చేయవలసిన అత్యవసర కమిటీల అధ్యక్షుల విషయంలో 7 వ రూలు ప్రకారం జోక్యం కలుగజేసుకుని ఉల్లిపాలెం, చిరివోలులంక, గొల్లపాలెం గ్రామపంచాయతీ అధ్యక్షులను తొలగించారు. ఇందులో ఉల్లిపాలెం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కంగుల వెంకటేశ్వరరావుగారిని తొలగించి ఆ స్థానంలో ప్రభుత్వంచే లోగడ అధ్యక్షస్థానం నుండి తొలగించబడిన శ్రీ సిద్దిశేని అమ్మయ్యగారిని వేశారు. శ్రీ సిద్దిశేని అమ్మయ్య లోగడ గ్రామంలో అనేక అరాచక చర్యలకు కారకుడైనందున క్రిమినల్ కేసులుకూడా నడచుచున్నవి 1961 జూలైలో ఉల్లిపాలెం పంచాయతీకి శ్రీ కంగుల వెంకటేశ్వర్లుగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. క్రొత్తగా ఎన్నికైన శ్రీ అధ్యక్షునకు సిద్దిశేని శ్రీ అమ్మయ్య ఈ రోజువరకు పంచాయతీ రికార్డులు, పర్నిచరు, యితర ఆస్తులు అప్పగించి యుండలేదు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ ఆఫీసరు ప్రభుత్వం వారికి అమ్మయ్యపై చర్య తీసుకొనవలసిందిగా కూడా వ్రాసియున్నారు. అలాంటి వ్యక్తి గ్రామ అత్యవసర కమిటీకి ఛైర్మన్ గా ఉండి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడగలడో, లేక ఈ అవకాశం తీసుకుని మరల గ్రామంలో అరాచక పరిస్థితులు కల్పించగలడో ఈ ప్రాంతం ప్రజానీకం అందరకు తెలుసు!

అలాగే చిరివోలు లంకలో శ్రీ సనకా బాలకోటయ్యగారిని తొలగించి కాంగ్రెసు పార్టీకి సంబంధించిన శ్రీ సనకా చాదరిని వేసినారు.

గొల్లపాలెం అధ్యక్షుని తొలగించి ఆయన స్థానంలో గ్రామకరణం శ్రీ చామర్తి సత్యనారాయణ గారిని వేశారు.

ఈరకంగా తమ అధికారములను దురుపయోగించుటయేగాక గ్రామరక్షణ బాధ్యతల కన్నా తమ పార్టీ ప్రయోజనములే ప్రధానంగా కనుపడుచున్నవి. ఈ పద్ధతులు అవలంబించుట మూలముగానే అవనిగడ్డ బ్లాకులో రక్షణనిధి వసూళ్ళు చాలా మందకొడిగా జరుగుచున్నవి.

ఈ అత్యవసర పరిస్థితులను ఆధారం చేసుకుని పార్టీ ప్రయోజనములను పెంపొందించుటకు కాంగ్రెసువారు ఎలా ప్రయత్నం చేయుచున్నారో ప్రజలు అర్థంచేసుకొంటున్నారు. అందువల్ల రూలు 7 ను రద్దుచేసి ప్రజలచే ఎన్నుకొనబడిన అధ్యక్షుల ఆధ్వర్యముననే రక్షణ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ సంగనకల్లు శిలార్ సాహెబ్ మృతి

కనేకల్లు, జనవరి 24

అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా కనేకల్లు గ్రామ కాపురస్థుడు శ్రీ సంగనకల్లు పెద్దశిలార్ సాహెబు 18 వ తేదీ సాయంత్రం మరణించారు.

శ్రీ శిలార్ సాహెబు కనేకల్లులో పార్టీ స్థాపించినప్పటినుండీ సభ్యుడుగా వున్నారు. 1955 నుండి శాఖ కమిటీ సభ్యుడుగా వున్నారు వీరికి తల్లి తండ్రి భార్య పలుగురు కుమారులు వున్నారు.

వారి అంత్యక్రియలలో గ్రామప్రజలు, పట్టణశాఖ కార్యదర్శి శ్రీ కె బాబు మంతరెడ్డి, సభ్యులు [illegible] పాల్గొన్నారు.

గ్రామ కమ్యూనిస్టు శాఖవారి కుటుంబానికి సంతాపం తెలిపింది.

తిరుపతిలో గవర్నర్ కు పౌరసన్మాన నిర్ణయం

తిరుపతి జనవరి 26

ఫిబ్రవరి 1 తేదీన యీ పట్టణమునకు వస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు సన్మానపత్రం సమర్పించుటకు తిరుపతి పురపాలక సంఘమువారు అత్యవసర సమావేశములో తీర్మానించారు (వి వి)

ఒంగోలులో త్యాగరాజోత్సవం

ఒంగోలు, జనవరి 24

ఒంగోలు శ్రీ త్యాగరాజస్వామివారి మందిరంలో శ్రీ పొంగోలవరపు ప్రసాదరావు, శ్రీ శ్రీరాముల శ్రీనివాసరావు శ్రీ తాతా కన్నయ్యగార్ల ఆధ్వర్యమున శ్రీ త్యాగరాజస్వామివారి ఆరాధనోత్సవం వారంరోజులపాటు జరిగింది. సంగీత విద్వాంసులైన శ్రీ కోకిటి వెంకటేశ్వర్లు గారు, శ్రీ రగం గోపాలరత్నంగారు ఇంకా యితర విద్వాంసులు తమ సంగీత పాటవములను ప్రదర్శించారు.

కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయండి

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి గారి విజ్ఞప్తి

[illegible], జనవరి 27

శాంతి సంఘ నాయకులు శ్రీ టి లక్ష్మీనారాయణరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

"చైనా-ఇండియా సరిహద్దు తగాదా విషయంలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూగారి వైఖరిని దేశంలోని అత్యధిక ప్రజలు బలపరచుచున్నారు. దేశరక్షణ విషయంలో నేటి ఐక్యత [illegible]

చైనా వైఖరిని నిరసించుచూ యితర దేశాల కమ్యూనిస్టుపార్టీలుకూడా ఈ తగాదా త్వరగా పరిష్కారం గావలెనని మనస్ఫూర్తిగా కోరుచున్నవి.

సింహళ ప్రధాని నాయకత్వాన ఇండియా-చైనా తగాదా పరిష్కారానికి తీవ్రమైన కృషి జరుగుచున్నది.

ఈ పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ నాయకులను, శాసన సభ్యులను డిటెన్షనులో వుంచడం విచారకరం

శాసనసభ్యులు జైళ్ళలో వుండడం ద్వారా, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియపరచడంలో చాలా కష్టముగా వున్నది. శాసనసభలు త్వరలో సమావేశమగుచున్నవి శాసనసభ్యులు శాసనసభలలో అనేక సమస్యలపైన మాట్లాడటం అత్యవసరం. దేశరక్షణకు సంపూర్ణ సహకారం ప్రభుత్వానికి యివ్వవలసిన అవసరాన్ని గురించి, రైతులలో కార్మికులలో చెప్పడం ముఖ్యమైన విషయం.

దీన్ని ప్రభుత్వం గుర్తించి డిటెయిన్ చేయబడిన కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులను, నాయకులను విడుదల చేయవలెనని విజ్ఞప్తి చేయుచున్నాను."

జాతీయ రక్షణ నిధి వివరాలు పంపుమని ఎ. పి. టి. యు. సి. విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 25

ఇదివరకు తమ సంస్థలలో కార్మికులు, ఇచ్చిన జాతీయ రక్షణనిధి వివరాలు వెంటనే అనుబంధ సంఘాలన్నీ ఏ. పి. టి. యు. సి. ఆఫీసుకు తెలుపవలసిందిగా కార్యదర్శి శ్రీ కోర్లభట్ల సత్యనారాయణ గారు కోరుతున్నారు.

అదేవిధంగా ఎంతమంది సైనికులుగాని, టెక్నిషియన్లుగాని చేరడానికి పేర్లు యిచ్చిందీ, ఎంతమంది రక్తదానం చేయడానికి పేర్లు యిచ్చిందీ కూడా తెలుపాలని కోరారు.



పనులులేని స్వర్ణకారులకు భృతిగా బందరులో బియ్యం సేకరణ

ఆంధ్రప్రదేశ్ రజత, స్వర్ణ కర్మకారుల మహాసభ

ఫిబ్రవరి 4 వ తేదీన బందరులో జరుప నిర్ణయం

బందరు, జనవరి 26

ఆంధ్రప్రదేశ్ రజత, స్వర్ణ కర్మకారుల మహాసభను వచ్చే ఫిబ్రవరి 4 వ తేదీన బందరు (చిలకలపూడి) లో జరపాలని ఇక్కడ జరిగిన ఈ వృత్తి ముఖ్యుల సభలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ బంగారు, వెండి పనివారల మహాసభ సమాలోచనా సభ 20వ తేదీన బందరు (చిలకలపూడి కీర పండరీ క్షేత్రము)లో జరిగింది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ లో పలుతావులనుండి వృత్తి ముఖ్యులు వచ్చారు ఇందులో పాల్గొన్న వారిలో చిర్రావూరి నాగభూషణాచార్యులు, ఎర్రోజు యోగనారాయణాచార్యులు, నందిపాటి సీతారాచార్యు, దేవి కోటేశ్వరరావు, చోడవరపు [illegible]చార్యులు, మంగళాపురపు దక్షిణామూర్తి, కంటి గుంపస్వామి, దుర్గా, బసవయ్య, లక్కోజు వీరాచారి, ర్యాలి సత్యనారాయణ, దాసు నాగభూషణాచార్యులు, మునిపల్లి జ్వాలాపతి, చెరుకూరి కాశీవాస్తీశ్వరశర్మ ముఖ్యులుగా వున్నారు.

ఈ సభకు శ్రీ పాకల్లి వీరభద్రయ్య గారు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం వారు ప్రస్తుతం అమలు జరిపిన బంగారు కంట్రోలు నిబంధనలవల్ల వెండి బంగారపు పనివారలు నిరుద్యోగులైనారని ప్రతినిధులు నివేదించారు.

ఈ విషయమై ఫిబ్రవరి మొదటి వారములో మహాసభ బందరులో జరుపుటకు నిశ్చయింపబడింది ఈ సభకు శ్రీ గాజుల రాధాకృష్ణయ్యగారిని అధ్యక్షులుగా నిర్ణయించారు.

శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి డాక్టరు లక్ష్మీనరసయ్యగార్లను ఆహ్వానించుటకు తీర్మానించారు.

ఇప్పుడు నిర్ణయించిన 14 కారట్ల బంగారంతో వస్తువులు తయారుచేయుట అసంభవమని తేలినందున బంగారపు క్వాలిటీని 20 కారట్లకు హెచ్చింపవలసిందిగా ప్రభుత్వమును కోరారు.

బంగారు డీలరుకు, పనివారికి, ప్రత్యేకముగా లైసెన్సులు ఏర్పాటు చేయవలెననీ, పనివారి లైసెన్సు ఫీజు రెండు రూపాయలకు తగ్గించవలెననీ కోరారు.

సంఘ కార్యదర్శి శ్రీ ముదికిపూడి కోటేశ్వరరావు గారి వందనములతో సభ సమాప్తి అయింది.

స్వర్ణకారులకు వేరే వృత్తి చూపాలి

కాకినాడ, జనవరి 21

అఖిలభారత వృత్తి కార్మికుల అసోసియేషను అధ్యక్షులు శ్రీ బి ఎస్. ప్రకాశరావుగారు బంగారు కంట్రోల్ ఆర్డినెన్సు ఫలితంగా దేశ వ్యాప్తంగా లక్షలకొలది వృత్తి కార్మికులు నిరుద్యోగులయి, ఆకలికి గురిఅవుతున్నారని, నేటి వృత్తుల వారు పని చేయుడానికి వీలుండేట్లు 18 క్యారట్ల బంగారంతో పనులుచేసుకోనివ్వాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయికి ఒక మెమోరాండం పంపించారు.

అదిసాధ్యం కాకపోతే వారికి వేరే వృత్తుల్లో శిక్షణనిచ్చి, పనీ, జీవితోపాధి కల్పించాలని వారు కోరుతున్నారు.

విజయనగరం స్వర్ణకారుల సమావేశం

విజయనగరం, జనవరి 25

విజయనగరంలోని స్వర్ణకారుల సర్వసభ్య సమావేశం, పురపాలకసంఘం అధ్యక్షులు, శాసన పరిషత్తు సభ్యులు అయిన శ్రీ అప్పసాని అప్పన్నదొరగారి అధ్యక్షతను జరిగింది భారత రక్షణ, ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ రఘురామయ్యకు వినతిపత్రం తయారు చేశారు.

14 కేరట్ల బంగారంతో నగలు చేయుట చాలా కష్టమగుటచేత 18 వ కేరట్లు బంగారంతో నగలుచేయుటకు తమకు అవకాశం కల్పించవలయుననీ, అలా చేయుటకు ప్రభుత్వము అనుమతి యివ్వని యెడల రక్షణ కర్మాగారాలలోను యితర కర్మాగారాలలో తగు రీతిని వృత్తి చూపి తమను నిరుద్యోగ బాధ నుండి రక్షించవలసినదిగా అందులో వారు కోరారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వస్థాయిలో తాను చేయవలసిన సహాయం చేయుటకు కృషి చేస్తానని కొన్ని సడలింపులకు అవకాశం వున్నయెడల ప్రయత్నిస్తానని తెలిపారు.

అనంతరం శ్రీ నాగుల్ల (శ్రీకాకుళం) శ్రీ పట్నాల లింగమూర్తి (కొన్నిలరు) శ్రీ రామసింగు గార్లు తదితరులు సంఘం సత్వర చర్యలుగూర్చి వివరించారు.

(విజయనగరం స్వర్ణకారులకు ఒక్కొక్కరికి రు. 10 లు యిచ్చినట్లు లోగడ ప్రకటించిన వార్త సరికాదు అప్పటి వున్న కార్మికుల బాకీలు రద్దు చేశారు.) (వి.వి.)

అద్దంకి సమావేశం

అద్దంకి, జనవరి 25

అద్దంకి గ్రామంలో పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ నాగభూషణాచారిగారింట్లో స్వర్ణ కార్మికుల సమావేశం [illegible] న శ్రీ ఎ వెంకటాచారి అధ్యక్షతను జరిగింది. బంగారు నిబంధనలవలన వరంగల్లులో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు వింటున్నాము, కావున ప్రభుత్వం యీ కార్మికులకు సాంకేతిక వృత్తులలో తర్ఫీదునిప్పించి కర్మాగారములలో వృత్తులు చూపించవలెనని తీర్మానించారు.

శ్రీ ఎ వెంకటాచారి గారు అధ్యక్షులుగా సంఘాన్ని ఎన్నుకొన్నారు.

తిరుపతిలో మృదంగ విద్వాంసుని ఘన సన్మానం

అనేకమంది విద్వాంసుల బహూకరణలు

తిరుపతి, జనవరి 26

తిరుపతి కళ్యాణకట్ట మిరాశీ సంఘం వారి భోజన మందిరంవద్ద ప్రత్యేకముగా అలంకరింపబడిన పూలపందిరిలో 19 వ తేదీన ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. యం. మునిరామయ్య గారికి ఘనసన్మానం జరుపబడింది. సన్మానసభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు గారు అధ్యక్షత వహించారు.

సన్మానమునకు ముందు వివిధ వాద్యములతో శ్రీ మునిరామయ్యగారిని పురవీధులలో ఊరేగించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుంచి వచ్చిన వారి శిష్యులు, తమిళ, కన్నడ, ఆంధ్ర ప్రముఖ విద్వాంసులు సుమారు 2000 మంది ఊరేగింపులో పాల్గొన్నారు. పుర ప్రముఖులు అనేకమంది వారికి పూలమాలలు వేశారు.

సన్మాన సభలో సంగీత కళానిధి శ్రీ చిత్తూరు సుబ్రమణ్యం పిళ్లై (యస్. వి. మ్యూజిక్ కాలేజి ప్రొఫెసర్) శ్రీ మునిరామయ్యకు పట్టు పీతాంబరములు బహూకరించారు.

తిరుమల-తిరుపతి దేవస్థానముల వెంకటేశ్వరస్వామి ఆస్థాన ప్రథమ నాదస్వర విద్వాంసులు, నాదస్వరవిద్యాశిరోమణి, సంగీతకళానిధి, శ్రీ పి. యస్. వీరుస్వామిపిళ్లై గారు సువర్ణ నటరాజ విగ్రహం శ్రీ మునిరామయ్యగారి డోలుకు అలంకరించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ అకాడమి సభ్యులు నాగస్వర కోవిద 'నాదచింతామణి' నాదబ్రహ్మ, శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారు, సువర్ణ సింహతలాట ఘంటా కంకణం శ్రీ మునిరామయ్యకు బహూకరించారు. అఖిల భారత డోలు వాద్య చక్రవర్తి, బాలసంవిశ్వ [illegible] శ్రీ యస్. పి. [illegible] పిళ్లై గారు బంగారు డోలు పుల్లను బహూకరించారు. ప్రఖ్యాత నాదస్వర విద్వాంసులు శ్రీ కె. స. శిఖామణిగారు సువర్ణ సరస్వతీ విగ్రహ పతకాన్ని యిచ్చారు సన్మానసంఘ అధ్యక్షులు తిరుపతి-తిరుమల కల్యాణకట్టమిరాశీ ధర్మకర్తల సంఘ అధ్యక్షులు శ్రీ పంతులుగారి శివరామయ్యగారు రు 1,500 లనిధిని, శ్రీ మునిరామయ్య శిష్యులు రు 1,500 లు నిధిని శ్రీ మునిరామయ్యకు సమర్పించారు. సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ పసుమర్తి రాజారావు గారు సన్మాన పత్రమును సమర్పించారు.

ఈ సన్మానసభయందు ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణసంఘ అధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి, కార్యదర్శి శ్రీ దాలిపర్తి శేషయ్య, 'నాదబ్రహ్మ' 'నాదస్వర విద్వాన్' జనాబ్ షేక్ చిన పీరుసాహెబ్ (చిలకలూరి పేట), నాదస్వర విద్వాంసులు శ్రీ సంపెంగప్ప (బెంగుళూరు), మద్రాసు డోలు కళాశాల ఉపాధ్యాయులు శ్రీ పి. పళనివేలు పిళ్ళై, తిరుమల దేవస్థాన కళాశాల డోలు ఉపాధ్యాయులు శ్రీ అన్నవరపు బసవయ్య, నాదస్వర విద్వాన్ శ్రీ అవిలి వెంకయ్య (చీరాల), వయొలిన్ విద్వాంసులు శ్రీ జి. గురుస్వామి (అప్పలాయగుంట), నాదస్వర విద్వాన్ శ్రీ ఎ. యస్. మునికృష్ణయ్య, చిత్తూరు జిల్లాపరిషత్ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, తిరుపతి పురపాలక అధ్యక్షులు శ్రీ పి. యస్. గురవారెడ్డి చిత్తూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ. ఆదికేశవులు నాయుడు; వగైరా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. (వి. వి)

సభలు-సమావేశాలు

తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది సభ్యులంతా జనవరి 31 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకే రాజమండ్రి చేరుకోవాలని కోరుచున్నారు.

లేఖలు

శ్రీకాకుళంజిల్లాలో రక్షణ నిధికి జబర్దస్తీ వసూళ్లు

అయ్యా,

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకాలో భూమికిస్తుపై రూ. 1 కి 3 నయాపైసా చొ॥ జాతీయరక్షణనిధివసూళ్ళ నిమిత్తం గ్రామాధికారులు, సమితి, ఉద్యోగులు ప్రజలనుండి వసూళ్ళు చేస్తున్న విధానాలు చాలా అక్రమముగానూ, అన్యాయముగానూ, వున్నవి.

కొన్నిచోట్ల భూమికిస్తు వసూలు చేయుటకు వెళ్ళి అసలు విషయము చెప్పకుండా బలాత్కారముగా వసూలుచేసి రక్షణనిధి రసీదులు యిస్తున్నారు. "ప్రస్తుతము యివ్వలేను, అయినా తప్పకుండా కట్టుతాను వాయిదా యివ్వ"ని అనుకుంటే, నిధి వసూళ్ళకు ఆటంకము కలుగచేస్తున్నారని మీమీద కేసు పెట్టాముంటూ వారిని తహసీల్దారువారి ఆఫీసుకు పిలుస్తున్నారు. ఈ విధమైన వసూళ్ళ పద్ధతులవల్ల రైతులు భయపడుచున్నారు.

నరసన్నపేట తాలూకాలో సాళ్కార గ్రామాలలో పాతికస్తుపైన పావలా వసూలు చేస్తున్నారు. మెట్టగ్రామాలలో అదనపుకిస్తుబిల్లు ప్రకారము వచ్చిన మొత్తము పైనుపై పావలా వసూలుచేస్తున్నారు దీనితో క్రమంలేకుండా వుంది ప్రజలను యిబ్బంది పరచడంవలన యీ వసూళ్ళకున్న విలువైన సానుభూతి నష్టపడుతుంది.

ఇట్లు,
మామిడి అప్పలసూరి,
తా॥ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి

గ్రామకరణం సమితి సభ్యుడుగా ఎన్నికకావటం చట్టబద్ధమా?

అయ్యా,

తూర్పు గోదావరిజిల్లా అడ్డతీగల సమితిలో గంగవరం గ్రామకరణం శ్రీ మైలవరపు వేణుగోపాలరావు గారు సంఘ సేవకుడుగా పోటీచేసి ఒక్క ఓటు తేడాతో సభ్యుడుగా గెలుపొందారు.

మదరాసు గ్రామ పంచాయతీ చట్టం రీత్యా గ్రామకరణం ఎన్నికలలో పోటీ చెయ్యరాదని ఉన్నది.

దీనిననుసరించి మేము జిల్లా, రాష్ట్ర అధికారులకు అర్జీలు పెట్టి సుమారు నాలుగు మాసములైనది పై అధికారి చర్యకాని రద్దుచెయ్యలేదు. కనీసం విచారణ జరిపించపోవటానికిగల కారణాలు తెలియక సమితిగాని ప్రజలకు మాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

ఈ ఎన్నికల్లో అధికారం, ద్రవ్యము రెవెన్యూగాలు విచ్చలవిడిగా జరిగినవని చెప్పటానికి ఈకరణం ఎన్నికే ఒక ఉదాహరణ. ఇది ఎందుకుజరిగిందో ఈ క్రింది కొన్ని విషయాలను తెల్పితే స్పష్టమవుతుంది.

1. శ్రీ హనుమంతు సత్యనారాయణను సంఘసేవకుడుగా ఒకే ఓటుతో ఓడించారు.

2. శ్రీ రాజామనుపటి జగన్నాథ దేవును సమితి అధ్యక్షులుగా ఒకే ఓటుతో ఓడించారు.

3 శ్రీ కట్టుపల్లి వెంకయ్యను సమితి ఉపాధ్యక్షులుగా లాటరీలో ఓడించారు.

అందువల్ల ప్రభుత్వంయొక్క న్యాయ చట్టాలను సక్రమంగా, సకాలంలో అమలు జరిపించాలని, పై ఎన్నికను వెంటనే రద్దుచెయ్యాలని కోరుచున్నాము

ఇట్లు,
1 హనుమంతు సత్యనారాయణ
అడ్డతీగల సమితి ఏజెన్సీ
రైతుసంఘ కార్యదర్శి
2. శ్రీ రాజా మనుపటి జగన్నాథదేవు
పంచాయతీ అధ్యక్షులు ([illegible])
3 కట్టుపల్లి వెంకయ్య
పంచాయతీ అధ్యక్షులు (వై. రామవరం,

రక్షణనిధికి రేఖా, మురళీ ఆర్ట్సు నాటక సంస్థచే నాటక ప్రదర్శన

సిద్ధిపేట, జనవరి 25

రేఖా, మురళీ ఆర్ట్సు (మద్రాసు) వారిచే జనవరి 17 న రాత్రి మెదక్ జిల్లా, సిద్ధిపేటలో "శాంతినివాసం" నాటక ప్రదర్శనం యివ్వబడింది. నాటక ప్రదర్శనానంతరం సంస్థనిర్మాత (సినిమా నటుడు) శ్రీ పద్మనాభంగారు, స్థానిక కళాకారుల [illegible] ద్వారా జాతీయ రక్షణనిధికి రు 500 లను అందజేశారు.

జనవరి 15 న ఈ సంస్థవారిచే ఈ పట్టణంలోనే "శ్రీ కాళహస్తి మహాత్మ్యం" నాటక ప్రదర్శనం స్థానిక సిటిజన్సు క్లబ్ జాతీయ రక్షణనిధికై ఏర్పాటుచేయగా, వచ్చిన సొమ్మును రెవిన్యూమంత్రి శ్రీ [illegible] రామచంద్రారెడ్డిగారి ద్వారా అందించారు.

ఉయ్యూరు

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఏజంట్ల ట్రయినింగ్ క్లాసు ఉయ్యూరులో 20 రోజులపాటు జరిగినసందర్భమున చివరి రోజున జరిగిన సమావేశంలో అతిథులకు వేసిన రెండుపూలమాలలు వేలంవేయగా వచ్చిన రు 50 లను రక్షణ నిధికిచ్చారు.

గుడివాడ

గుడివాడ టవున్ హైస్కూలు స్పెషల్ ఫీజు నుంచి ఇటీవల రు 936 లను జాతీయ రక్షణ నిధికి హెడ్మాస్టరు శ్రీ తిరుమలరావు గారు సమర్పించారు.

ఆళ్ళగడ్డ

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ చిల్లరవర్తక సంఘం ప్రారంభోత్సవం జనవరి 20 న వాసవీభవనంలో శ్రీ స్వామి శివానంద గారి అధ్యక్షతన జరిగినప్పుడు సభ్యులు వ్యక్తిగతంగా సమర్పించిన విరాళాలు కాక సంస్థ తరఫున రు 186/- రక్షణ నిధికి సమర్పించుటకు తీర్మానించారు.

బేతవోలు

బేతవోలు ఎస్. జి. బి. ఎస్. జి. ఎం. హెచ్. స్కూలు హెడ్మాస్టర్ శ్రీ వెంకటశాస్త్రి రు 116 లు, విద్యార్థులు రు 88 లు, స్కూలు స్పెషల్ ఫీజుల నుండి రు 1735 లు రక్షణనిధికి ఇచ్చారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 28

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ మాకు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 2.68 మణుగులు:

ధాన్యం

సంబన్ను విజయవాడ	రు. 44-00	35-50
,, కాకినాడ	42-10	34-31
అక్కుళ్ళు: విజయవాడ	37-00	32-25
,, తాడేపల్లిగూడెం	34-31	31-25
,, కాకినాడ	33-15	31-17
,, ఆముదాలవలస		31-33
సన్నకృష్ణ కాటుకలు:		
తాడేపల్లిగూడెం	36-34	32-57
సన్నాలు: ఆముదాలవలస		32-66
మొలకొలుకులు: నెల్లూరు	44-12	

మిల్లు బియ్యం

సంబన్ను: విజయవాడ	రు. 75-50	
సన్నాలు: ఆముదాలవలస		53-93
అక్కుళ్ళు: విజయవాడ	53-00	48-50
,, తాడేపల్లిగూడెం	56-76	51-35
,, కాకినాడ	56-93	48-25
,, ఆముదాలవలస		50-39
సన్నకృష్ణ కాటుకలు:		
,, తాడేపల్లిగూడెం		62-16
సంబన్ను కాకినాడ		69-63
,, చిత్తూరు		77-78
మొలకొలుకులు: నెల్లూరు		63-75

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 66-00
,,	ఆదోని	57.
,,	విజయనగరం	51-
పప్పు	విజయవాడ	85-
,,	ఆదోని	75-
,,	నంద్యాల	—
,,	విజయనగరం	76-
నూనె	విజయవాడ	161
,,	నంద్యాల	
,,	ఆదోని	15[illegible]
,,	విజయనగరం	15[illegible]

అపరాలు

కందులు.	విజయవాడ	రు. 40.
,,	గుంటూరు	43-00
,,	ఆముదాలవలస	46-23
మినుములు:	విజయవాడ	70-00
,,	గుంటూరు	70-00
,,	ఆముదాలవలస	59-17
పెసలు	విజయవాడ	48-00
,,	,, పచ్చవి	44-00
,,	గుంటూరు నల్లవి	—
,,	ఆముదాలవలస	44-77
శనగలు	విజయవాడ	40-00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	33-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు. 54-40
మూడవరకం అనకాపల్లి	48 10
మొదటిరకం, చిత్తూరు	63-32
మూడవరకం ,,	53-35

జీడిపప్పు

వేటపాలెంలో:

	అమెరికన్ రకం	రు. 484-00
,,	దేశవాళి	480-0[illegible]
,,	బద్దలు	330-
,,	ముక్కలు	300-

మిర్చి

జి. 3 1వ రకం	గుంటూరు	రు. 380-
జి. రెండవ రకం	గుంటూరు	300-[illegible]

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	520-00	530-0[illegible]

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి
విజయవాడ:	రు. 195-00	220-00
పాలకొల్లు	160-00	210-00
రాజమండ్రి:	150-00	200-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 144-45
	[illegible]	,, 148-37
కడపలో	కొమ్ములు	—
	దుంపలు	119-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	61-62
	రెండవరకం	56-27
	మూడవరకం	48-26
ఆముదాలవలసలో	మొదటిరకం	[illegible]-66
	రెండవరకం	[illegible]-03
	మూడవరకం	46-00

"తటస్థ విధానాన్ని వదలుకోడం అంటే ఓడిపోవడం కిందే లెక్క"

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 27

తటస్థ విధానాన్ని, తదితర మూలవిధానాలను ప్రభుత్వం ఏమాత్రం వదలుకొన్నా, భారతదేశం నైతికంగా పరాజయం పొందినట్లు అవుతుందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యుల సమావేశంలో నొక్కి చెప్పారని తెలుస్తూంది.

ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ 18 నిముషాలసేపు ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ఈ దిగువ విషయాలను స్పష్టం చేశారని తెలుస్తూంది.

"ప్రభుత్వం తన మూల విధానాలను మార్చుకోవాలనీ, విదేశ సైనిక కూటములలో చేరాలనీ కోరుతున్నవాళ్ళు, వారి ఆలోచనా విధానంలో ముఖ్యమయిన బలహీనతవల్లనూ, భారతదేశం చైనాను ఎదిరించి నిలవజాలదనే భయంవల్లనూ అలా కోరుతున్నారు.

"కాని, చైనా దాడి సందర్భంలో ప్రదర్శితమయిన భారత ప్రజా ఐకమత్యమూ, మనోబలమూ, భారతజాతి ధైర్యసాహసాలుగల జాతి అని నిరూపించాయి. ఈ మనోబలాన్ని, దృఢదీక్షనూ నిలబెట్టినట్లయితే, ఆయుధాలున్నా లేకపోయినా సరే, భారత దేశాన్ని ఎవ్వరూ ఓడించజాలరు.

"ప్రస్తుతాంశాలకు కాకుండా, భవిష్యత్తుకు సంబంధించిన విషయాలను గురించి దేశంలో కొంత మందికి అనేక సందేహాలూ, విభేదాలూ ఉన్నాయి. ఇవి కొలంబో సమావేశ ప్రతిపాదనలకు అతీతమైనవి.

"భారత దేశం ప్రస్తుతం ఒక విపత్కర ఘట్టాన్ని గడుపుతూంది. ఈ దశలో తటస్థ విధానాన్ని వదలుకోవాలని కొందరు ప్రతిపక్షాలవారు అంటున్న మాటలు చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. అందులోనూ, ఈ తటస్థ విధానం అమెరికా, తదితర పశ్చిమ దేశాల్లోని కన్సర్వేటివ్ వర్గాల మన్ననలను కూడా పొందిన సమయంలో, వీరిలాంటి సూచనలు చేయడం మరీ ఆశ్చర్యకరంగా ఉంది".

మిత్రదేశాలనుండి ఆయుధాలను సమకూర్చుకోడానికి భారత దేశం విముఖం కాదని చెప్పి, అత్యవసరసమయంలో ఆయుధాలు అందజేసిన దేశాలకు ప్రభుత్వ కృతజ్ఞతను మరోసారి శ్రీ నెహ్రూ తెలిపారు. బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల నుండి ఉమ్మడి వైమానిక నిపుణుల బృంద మొకటి వస్తున్నదనీ వైమానిక సమస్యలను దానితో చర్చిస్తామని కూడా శ్రీ నెహ్రూ తెలిపి, ఇంకా ఇలా అన్నారు:

"కాని, ప్రపంచంలోని ఆయుధాన్నిటికన్నా, సైనిక శక్తికంటెను తల వంచకూడదనే ప్రజల మనోబలమూ, ఆత్మవిశ్వాసమే, దేశంయొక్క విజయాన్ని గాని, పరాజయాన్ని గాని నిర్ణయిస్తాయి.

"తమశక్తిపై ఆధారపడడమూ, ఆత్మవిశ్వాసమే భారత దేశానికి కొన్ని ఘటలాంటివి దానిని దెబ్బకొట్టిన తరువాత, దేశాన్నిక ఎవ్వరూ కాపాడజాలరు. క్లిష్ట సమయంలో తటస్థ విధానాన్ని వదలుకోడానికి నిర్ణయించడం అంటే, గాంధీజీ ఉపదేశాలపై విశ్వాసం కోల్పోయి, ఆత్మవిశ్వాసంతరవు అంతా విసర్జించడమే అవుతుంది.

"చైనావాడి దేశాన్ని కదిపివేసింది; ఎంతగానో వాంఛిస్తూన్న ఐకమత్యాన్ని చేకూర్చింది. సైనిక బలానికి తలవగ్గదు అనే భారత ప్రజల మనోబలం ప్రదర్శితమయింది ఏదియమైనాసరే ఈ మనోబలాన్ని కాపాడుకోవాలి."

నేఫా రంగంలో కలిగిన పరాజయాలను గోరంతలు కొండంతలు చేసినవారిని నెహ్రూ గట్టిగా విమర్శించారని తెలుస్తూంది.

హిమాలయ పర్వతాలు భారతదేశానికి శత్రుదుర్భేద్యమయిన రక్షణ కోటలనే నమ్మకాన్ని చైనా దాడి పటాపంచలు చేసిందని నెహ్రూ అన్నారు.

'మాజినో' రక్షణ శ్రేణిని గురించి ఫ్రెంచివారు ఇలాగే అనుకునేవారనీ, రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ హిట్లరు సేనలు ఆ శ్రేణిని ఛేదించుకుని దేశంలో జొరబడ్డాయనీ నెహ్రూ జ్ఞాపకం చేశారు.

ప్రభుత్వ విధానాలకు సంబంధించిన కొన్ని విషయాలపై కాంగ్రెసుపార్టీలో ఉన్న విభేదాలను గురించి ప్రస్తావించి, 'మూలవిధానాలనూ, విశ్వాసాలనూ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడద'ని ఆయన మరొకసారి నొక్కి చెప్పారు.

చైనాను గురించి చెబుతూ, ఇతర దేశాల కమ్యూనిస్టుపార్టీల విధానాలను చైనా ప్రభుత్వం ఆమోదించడంలేదనీ, చైనావారి కమ్యూనిజం వేరనీ ఆయన అన్నారు.

నరోదమ్ సిహనౌక్‌కి ప్రధాని నెహ్రూ విందు

న్యూఢిల్లీ, జనవరి 27

[illegible] అతిథిగా ప్రస్తుతం భారత దేశాన్ని సందర్శిస్తున్న కాంబోడియా రాజ్యాధిపతి నరోదమ్ సిహనౌక్‌కు ప్రధాని నెహ్రూ నేడు విందు చేశారు.

అంతకుముందు, ఉదయాన్నే నరోదమ్ సిహనౌక్ రాజ్‌ఘాట్ వద్ద గాంధీ సమాధిని దర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రదేశ్ మంత్రివర్గ సమావేశం

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ విషయమై చర్చించని వైనం

హైదరాబాద్, జనవరి 27

హైదరాబాద్ వద్ద ప్రారంభించిన భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ నిర్మాణాన్ని నిలిపివేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న నిర్ణయంగురించి, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేటి సమావేశంలో ఏమీ చర్చించలేదని, ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి తెలిపారు.

ఈ పరిశ్రమ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేయ దలచుకున్నదన్న వార్త వెలువడగానే రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తిన విషయం పాఠకులకు తెలిసినదే. కాంగ్రెస్ పార్టీ మినహా తక్కిన రాజకీయ పార్టీలన్నీ కూడా ఇందుకు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్య తీసుకోవాలని కూడా డిమాండు చేశాయి.

అయితే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రప్రభుత్వానికి ఒక నిరసన లేఖ పంపడంతో సంతృప్తి చెంది ఊరుకుంది. ఈ నిరసన లేఖను పంపిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు వేరే పనిమీద ఢిల్లీ వెళ్ళారు. అక్కడ ఈ విషయమై ఏమి జరిగిందో వెల్లడి కాలేదు. (వి. వి.)

ప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 19 నుండి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 19వ తేది సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమవుతుంది శాసనమండలి సమావేశం 20వ తేదీన ప్రారంభమవుతుంది.

రెండు సభల్లోనూ 1963-64 సంవత్సరం బడ్జెట్‌ని 20వ తేదీ ఉదయం పదకొండు గంటలకు ప్రతిపాదిస్తారు.

ప్రదేశ్ మంత్రివర్గం నేడు సమావేశమయి బడ్జెట్ ప్రతిపాదనలను గురించి చర్చించింది. శాసనసభల సమావేశ తేదీలనుకూడా నేటి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారని అధికార వర్గాలవలన తెలిసింది.

ఈ ఏడాది ఏ రాష్ట్రం లోటు బడ్జెట్‌ని తయారు చేయకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో పెట్టుకునే మంత్రివర్గం బడ్జెట్ ప్రతిపాదనలను తయారు చేసిందనికూడా, ఈ అధికారవర్గాలవారు తెలిపారు. (వి. వి.)

అంతర్జాతీయ ఉద్రిక్తత సడలే సూచనలు

బ్రిటిష్ పత్రిక 'అబ్జర్వర్' ఆశాభావం

లండన్, జనవరి 27

సోవియట్ రష్యా, అమెరికాలు పరస్పరం యిచ్చి పుచ్చుకోవటం ద్వారా అణు ఆయుధాల పోటీని విరమించడానికి కృషి చేస్తున్నట్లు లండన్ పత్రిక "అబ్జర్వర్" నేడు వ్రాసింది.

గతవారం వాషింగ్టన్‌లో జరిగిన రహస్య సంప్రతింపులు ఈ విషయమై కొంత ఆశను కలిగించినా, ఎక్కువగా ఆశించటం కూడా తగదేమో అని ఆ పత్రిక వ్రాసింది.

సంవత్సరానికి మూడుసార్లు అంతర్జాతీయ తనిఖీకి అంగీకరిస్తూ క్రుశ్చేవ్ చేసిన ప్రకటన కొంత ఆశను కల్గిస్తున్నదని ఆ పత్రిక రాసింది.

'క్రుశ్చేవ్ సూచించినట్లు సోవియట్ భూభాగంమీద మూడు గాకుండా 8 గాని, 10 గాని తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కెన్నెడీ డిమాండు.

నిజంగా ఒక అంగీకారానికి రష్యా రాదలిస్తే ఈ విషయంలో సర్దుబాట్లు జరగకపోవు. అయితే గ్రోమికో ప్రకటించినట్లు ఫ్రాన్సుకూడా ఇందుకు కట్టుబడి ఉండాలనే షరతువల్ల, రష్యా యింకా ముందుకు వెళ్ళకపోవచ్చును.

ఫ్రాన్సుకూడా ఖచ్చితంగా అణ్వస్త్ర ఆయుధ నిషేధానికి కట్టుబడి ఉండాలని పట్టుబట్టటం జరిగితే చర్చలు విఫలం గాక తప్పదు. కారణం: డీగాల్ ఎలాగూ అందుకు అంగీకరించడు. అని ఆ పత్రిక వ్రాసింది.

బాపు చిత్రకళా ప్రదర్శనం

ప్రేక్షకుల సౌకర్యార్థం వేళల మార్పు

విజయవాడ, జనవరి 27

నిన్న విజయవాడలోని [illegible] వాణిజ్యమండలి భవనంలో ప్రారంభమయిన శ్రీ 'బాపు' చిత్రకళా ప్రదర్శనాన్ని ఈ రెండురోజుల్లోనూ సుమారు పదహారువేలమంది తిలకించారని తెలుస్తూంది.

ప్రేక్షకుల సౌకర్యార్థం 28వ తేదీ నుండి ప్రదర్శనను సాయంత్రం నాలుగు గంటల నుండి కాకుండా, మధ్యాహ్నం రెండు గంటల నుండే ప్రారంభించడానికి ప్రదర్శన కమిటీవారు నిర్ణయించారు. రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రదర్శనం ఉంటుంది.

గుంటూరు లూథరన్ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయుడు డి జె రత్నంగారు యీ నెల 22వ తేదీన గుంటూరులో హఠాత్తుగా మరణించారు.

జీవితభీమా వారి ప్రదర్శన సప్తాహం సమాప్తి

విజయవాడ, జనవరి 27

జీవితభీమా కార్పొరేషన్ విజయవాడ బ్రాంచివారు ఇక్కడ రైస్‌మిల్లర్స్ భవనంలో ఏర్పాటు చేసిన సోలో ప్రదర్శన సప్తాహం నిన్నటితో సమాప్తమయింది.

నిన్నటి సభకు జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి యం. సీతారామమ్మగారు అధ్యక్షత వహించారు.

బ్రాంచి మేనేజరు శ్రీ ఎ వెంకటరత్నంగారు సదస్యులకు, వక్తలకు స్వాగతం చెప్పారు.

జీవితభీమా ఆవశ్యకతను గురించి, ఈ సంస్థను జాతీయం చేసినతర్వాత దేశానికి కలిగిన లాభాన్ని గురించి ఈ సోలో ప్రదర్శనంవల్ల కలిగే ప్రయోజనాన్ని గురించి, అధ్యక్షురాలు శ్రీమతి సీతారామమ్మగారు, విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ఉపన్యసించారు.

శ్రీ శ మాధవరావుగారు వందన సమర్పణ చేశారు.

తర్వాత సినిమా ప్రదర్శన జరిగింది. ఈ సప్తాహంలో ప్రతిరోజూ వందలాది స్త్రీ పురుషులు పాల్గొని అత్యాసక్తితో సోలో ప్రదర్శనాన్ని, కార్యక్రమాలను తిలకించారు. (వి. వి.)

లారీ ప్రమాదం

విజయవాడ, జనవరి 27

నిన్న మధ్యాహ్నం పటమటలో బందరురోడ్డుమీద లారీ ప్రమాదంవల్ల 12 ఏళ్ళ బాలుడు [illegible] అక్కడికక్కడే మరణించాడు. పోలీసుస్టేషనుకు ఫిర్యాదు చేసినా నిన్నల్లా ఎవరూ వచ్చి విచారణ జరపలేదని తెలుస్తోంది. డ్రైవరు పరారి అయ్యాడు.

నేపాల్-చైనా సరిహద్దు ఒడంబడిక

ఖాట్మండు, జనవరి 27

నేపాల్ ప్రజలయెడల, రాజు యెడల చైనా ప్రజలకు అత్యంత గౌరవమున్నదని నేపాలు విదేశాంగమంత్రి డాక్టరు తులసీగిరి అన్నారు.

చైనా-నేపాలు సరిహద్దు ఒడంబడికపై సంతకాలు జరిగిన తరవాత పెకింగ్ నుండి డాక్టరు తులసీగిరి నేడు ఇక్కడకు వచ్చారు.

పోలియో వ్యాధి పిల్లల సహాయార్థం నాటక ప్రదర్శనాలు

హైదరాబాద్, జనవరి 26

ఆంధ్ర యూత్ ఆర్గనైజేషన్ వారు, ఏలూరు, విజయవాడ, వరంగల్లు పట్టణాలలో "ఐడియల్ హస్బెండు" అనే ఇంగ్లీషు నాటకాన్ని ప్రదర్శించారు. 12,000 లు సేకరించారు. ఈ మొత్తాన్ని పిల్లలసంక్షేమానికి, ముఖ్యంగా పోలియో వ్యాధి బాధితులకు ఉపయోగపడేటందుకు సమర్పించారు. (వి. వి.)

భారతదేశంలో 'యూరియా' కేంద్రం

జపాన్ కంపెనీచే

హైదరాబాద్, జనవరి 26

భారత-జపాన్‌ల మధ్య సుహృద్భావ సూచకంగా లాభాలు తీసుకోని పద్ధతిమీద, జపాన్ యూరియా కేంద్రాన్ని దానిని అమోనియం సల్ఫేట్ అసోసియేషన్ ఆఫ్ జపాన్ నెలకొల్పుతున్నది.

భారతదేశంలో యూరియా ఉపయోగాన్ని పెంపొందించడానికి ఈ కేంద్రం నెలకొల్పబడింది. (వి.వి

తిరుమల తిరుపతి కొండపై దక్షిణ మాడవీధిలో 28వ స్టేట్ బ్యాంకు బ్రాంచి ఏర్పాటు చేయబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ సి అన్నారావు ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ నిర్మాణానికి శాసనం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 27

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి వీలుగా చట్టాన్ని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఇందుకు సంబంధించిన బిల్లు ప్రస్తుతం శాసనసభ జాయింట్ సెలక్టు కమిటీ ముందున్నది

ప్రస్తుతానికి తాను ఆర్థికంగా సహాయపడలేనని, అందువల్ల ఈ పనిని వాయిదా వేసుకోవలసిందిగా కేంద్రం రాష్ట్రాన్ని కోరింది. ఈ విశ్వవిద్యాలయనిర్మాణానికి 2 16 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

ఈ విశ్వవిద్యాలయ నిర్మాణాన్ని వాయిదా వేయాలన్న సూచనను రాష్ట్ర ప్రభుత్వం తన నిరసనను కేంద్రానికి తెలియజేసింది. కేంద్రంనుండి ఎటువంటి సమాధానం రాకుండానే ఈ శాసనాన్ని చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

ఫిబ్రవరి 19వ తేదీనుండి జరిగే బడ్జెట్టు శాసనసభా సమావేశంలోనే ఈ బిల్లు చర్చకు రావచ్చును. (వి. వి)

ఢిల్లీలో రక్షణనిధికి సినిమాతారల సాంస్కృతిక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జనవరి 27

దేశ రక్షణనిధి సహాయార్థం, జాతీయ స్టేడియంలో ప్రముఖ ఫిల్ముతారలూ, ప్లేబాక్ గాయకులూ మూడు గంటలపాటు విజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో, రక్షణశాఖ, సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంక్రింద ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి, రాష్ట్రపతి, ప్రధాని, కేబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

ఈ ప్రదర్శనల్లో కొన్ని ప్రముఖ సినిమా పాటలను పాడారు ఆ ఉత్సవానికి అనుగుణ్యమైన కొన్ని ప్రత్యేక పాటలను పాడారు.

కొంతమంది ప్రముఖ సినిమాతారలు సరిహద్దుకు వెళ్ళి అక్కడ కార్యక్రమాలివ్వడం, సాధ్యమని, శ్రీ నెహ్రూ అన్నారు సరిహద్దు కష్ట భూయిష్ఠ స్థితిలో వున్న సైనికులను ఉత్సాహపరచడం అవసరమన్నారు శ్రీ నెహ్రూ.

డిగోల్ పన్నాగం

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వంపై

లండన్, జనవరి 27

బ్రిటన్‌తో సంప్రదింపులు విఫలమయినట్లయితే డెన్మార్కుకు కామన్ మార్కెట్‌లో సభ్యత్వ మివ్వాలనే డిగోల్ సూచన, కామన్ మార్కెట్‌లో బ్రిటన్ సభ్యత్వాన్ని నిరోధించడమేనని, అదొక దౌత్య పూర్వకమైన కుట్రని బ్రిటిష్ అధికారులు నేడిక్కడ తెలియజేశారు.

ట్రాన్స్‌లేషన్ పరీక్షా ఫలితాలు

విజయవాడ, జనవరి 28

డిసెంబరు 1962లో జరిగిన హై పరీక్షలో ఈ కింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

తమిళ తర్జుమా. 8516 8517.

తెలుగు తర్జుమా. 8291 8508 8414 8703 9083 9163 9764 10210 80461 10711 10915

ఉర్దూ తర్జుమా: 9166 9167 9768 11621 11622.

స్వాతంత్ర్య రక్షణే నేటి యువ తరం కర్తవ్యం

ఢిల్లీలో ఎన్. సి. సి. సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 27

"ఎవరయినాసరే భారతదేశ గౌరవానికి, సమగ్రతకూ భంగం కలిగించే విధంగా దాడిచేస్తే వారికి గట్టి ఎదురుదెబ్బ తీయగలిగే విధంగాను, తిరిగి వారు అటువంటిచర్యలకు సాహసించడానికి జంకేలాగాను, దేశరక్షణను రూపొందించాలి"ని నేడు ప్రధాని నెహ్రూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు మన స్వాతంత్ర్యం అశేష త్యాగాల ఫలితమని, అటువంటి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవలసిన కర్తవ్యం ప్రస్తుత యువతరంవారిపైన, భావితరాల వారిపైన కలదని ప్రధాని నెహ్రూ అన్నారు

నేడిక్కడ జరిగిన యన్. సి. సి., ఎ. సి. సి. కేడెట్ల ప్రదర్శన సందర్భంలో మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కాపాడే విషయంలో ప్రజలు అత్యంత జాగరూకులై ఉండాలని, అప్రమత్తత ఏమాత్రం తగదని అన్నారు.

2 వేలమంది యువతీ, యువకులు యూనిఫారమ్ దుస్తులు ధరించి ఒక గంట కాలంపాటు డ్రిల్లు, వివిధరకాల డాన్సులను ప్రదర్శించారు. ప్రధాని నెహ్రూగారు ఈ ప్రదర్శనను తిలకించిన వారిలో రక్షణమంత్రి శ్రీ వై.బి. చావన్, వివిధ సైనికరంగాల అధిపతులు ఉన్నారు. ప్రధాని ఇంకా యిలా అన్నారు:

నేను ప్రతి సంవత్సరమూ ఈ ప్రదర్శనను చూస్తున్నాను. కాని దీనికి ఈ సంవత్సరం విశేష ప్రాముఖ్యత ఉన్నది.

అన్నితరగల ప్రతి యువతీ, యువకుడు ఇటువంటి శిక్షణ పొందటం అవసరం. చైనా దాడి మనకు కొన్ని జీవిత సత్యాలను బోధించింది. మనలను మనం బలపరచుకోవడంద్వారా, ఈ అధునాతన ప్రపంచంలో గౌరవంగా బ్రతకడానికి, మనగలగడానికి తయారు కావాలి.

ప్రతిజాతి ఏదో ఒక స్వతంత్ర పరీక్షకు గురికాక తప్పదు. స్వాతంత్ర్య సిద్ధికి పోరాడేటి కాలం మారి దానికి లభించింది. అలాగే ప్రస్తుత తరం, భావితరం, ఆ స్వాతంత్ర్య పరిరక్షణకు ఆయత్తం కావాలి.

నేటి యువకులు, మానసికంగాను, భౌతికంగాను ఎటువంటి సవాలునయినా ఎదుర్కోటానికి సిద్ధం కావాలి! మానసిక సంసిద్ధత, భౌతిక సంసిద్ధత కంటె ముఖ్యం. స్వతంత్రంగా బ్రతక దల్చుకున్న వ్యక్తిని ప్రపంచంలో ఏశక్తీ అణచలేదు.

భారతదేశం అనేక మతాలుగల దేశం. ప్రస్తుతం మనమంతా వేరు మతస్థులమే. మాతృదేశానికి సేవ చేయుటమే మన అందరి ధర్మం.

భావిపౌరులైన మీలో మతభేదాలు ఉండరాదు. మనమంతా ఏకకుటుంబానికి చెందినవారమే!

హిమాలయాలు ఈ దేశంలో జీవించే ఏదో ఒక ప్రాంతానికి చెందిన ప్రజల సొత్తు మాత్రమే గాదు. అవి దేశ ప్రజలందరి సొత్తు. అవి దేశంలో ఎక్కడవున్నా రక్షించవలసిన కర్తవ్యం దేశ ప్రజలందరిది.

దేశంలోఉన్న పిల్లలందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ ఆశయం అయితే అది ప్రస్తుతం అందరికీ లభ్యం కాకపోవచ్చు.

మన సైనికులు తమ కర్తవ్యాన్ని సంపూర్ణంగా నిర్వహిస్తున్నారు. మనం కూడా దేశాన్ని యుద్ధమున [illegible] ప్రయత్నంలో ఎంత సహాయం పడగలిగితే అంతమట్టుకూ సహాయం చేయాలి అని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూకు ఒకలక్షరూపాయల చెక్కు రక్షణనిధికి ఇచ్చారు.

ఆరోగ్య వసతులులేని ఇతర సౌకర్యాలు నిష్ప్రయోజనం

శ్రీ మొరార్జీ ఉద్బోధ

బెంగుళూరు, జనవరి 27

ప్రజలకు ఆరోగ్య జీవితాన్ని గూర్చి తెలియజెప్పటం నేటి ప్రాథమిక కర్తవ్యమనీ, ఆరోగ్య వసతులులేని తదితర సౌకర్యాలన్నీ నిష్ప్రయోజనమనీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడిక్కడ చెప్పారు.

కోలారు బంగారు గనుల కేంద్ర స్థానం ఊర్గేమ్‌లో 80 పడకలుగల ఆస్పత్రికి నేటి సాయంత్రం శంకుస్థాపన చేస్తూ, ఆయన ఈ విషయం చెప్పారు.

రోగ పీడితులు, జబ్బుతో తీసుకొనే వారితో పాటు ప్రజలందరి ఆరోగ్యం కాపాడ్డంకోసం ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసియున్నదని, ఆరోగ్య వసతులు లేకుండా, ఇతర సౌకర్యాలు కల్పించినంతమాత్రాన ప్రయోజనంలేదని ఆయన అన్నారు. ధనికులు, పేదలు అనే తేడా లేకుండా అందరికీ సుఖం, భాగ్యం సంతృప్తి కలిగించే సమాజాన్ని నిర్మించడంకోసం దేశంలో నేడు కృషి జరుగుతోందని ఆయన అన్నారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తిని సాధించి, దేశాన్ని ఆర్థికంగా పటిష్ఠంచేసి ప్రజలకందరికీ జీవితోపాధులు, విద్యావసతులు కలిగించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

ఆయన ఈ సందర్భంగా మద్యపాన నిషేధం అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఉత్సవానంతరం కోలారు బంగారు గనుల సిబ్బంది, కార్మికులు, కంట్రాక్టర్లు దేశరక్షణ నిధికి రెండోసారి కోటాగా రు 81 వేల చెక్కును శ్రీ మొరార్జీకి సమర్పించారు.

జపాన్ కంపెనీనుండి లోకోమోటివులు

తెచ్చుకొనే ఆలోచనలున్నట్లు రైల్వేల ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 31

జపాన్ సంస్థ మిత్సుబిషినుండి మీటర్ గేజిలోకోమోటివులను ప్రభుత్వం కొనదలచుకొన్నదని, వారి ఇంజనులే అన్నిటికన్నా చవకగా ఆమోదయోగ్యంగా వున్నాయని రైల్వేల ఉపమంత్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

అటువంటి ఇంజనులు భారతదేశంలో తయారు చేసే ఆలోచనలున్నాయని, చిత్తరంజన్‌లో లోకోమోటివు వర్క్సులో ఇప్పటికే కొన్ని ఇంజనులకు ఆర్డరు చేశామని, వేరే ఫ్యాక్టరీని స్థాపించే ఉద్దేశంలేదని కూడా ఆయన శ్రీ సి. శ. కుమారన్ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

'బంగారం ధర తగ్గేదాక విశ్రమించబోను'

బెంగుళూరులో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఉద్ఘాటన

బెంగుళూరు, జనవరి 27

దేశంలో బంగారం ధరను బాగా తగ్గించడం కోసం సర్వవిధాలా తాను చేయదలపెట్టిన కృషి సఫలమయ్యేదాకా విశ్రమించదలచలేదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ప్రకటించారు.

కోలారు బంగారు గనులను కేంద్ర ప్రభుత్వం తన యాజమాన్యం క్రిందికి తీసుకున్న అనంతరం గనుల వ్యవహారం మూలనిమిత్తం కొత్తగా నిర్మాణం చేయబడిన కోలారు బంగారుగనుల మేనేజిమెంటుబోర్డు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మొరార్జీ ఈవిషయం వెల్లడించారు. ఈ బోర్డుకు కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షుడుగా వున్నారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ బంగారం త్రవ్వకం అధికంచేయుడానికి గురిచేసే ఖర్చువిషయంలో బంగారం ధర తగ్గింపు విషయాన్ని దృష్టిలో పెట్టుకొనవలసి వున్నదని ఆయన అన్నారు. ఈ సమస్యవంటిటిని వ్యాపార దృష్టితో పరిశీలించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెబుతూ, ప్రజలు చెల్లించే పన్ను ఉత్పాదక కార్యక్రమాలకోసం ఖర్చు చేయాల్సి వున్నదని శ్రీ మొరార్జీ చెప్పారు.

బంగారం ఉత్పత్తి ధర ప్రస్తుతం ఔన్సుకు 317 రూపాయలున్నదని, అంతర్జాతీయ బంగారంధర ఔన్సుకు 167 రూపాయలు మాత్రమేనని, అందువేత దేశంలో బంగారం ఉత్పత్తి ధరను బాగా తగ్గించడం మేనేజిమెంటు యొక్క తక్షణ కర్తవ్యమని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

ఉత్పత్తిని పెంచటం, అన్ని విధాలా పొదుపు చేయటం ఈ రెండు మార్గాల ద్వారా బంగారం ఉత్పత్తి ధరను తగ్గించటానికి అవకాశం ఉన్నదని, ఆయన అన్నారు.

మైసూరు గనిలో త్రవ్వకం ఇంకొక ఐదు లేక ఆరేండ్లకంటె ఎక్కువకాలం పట్టకపోవచ్చని, ఆ గనిలో కొత్తగా యిది బంగారం లభ్యమయ్యే అవకాశం ఉన్నదీ, లేనిదీ, శీఘ్రంగా పరిశీలించవలసియున్నదని, ఈ గని భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోడానికి వీలుగా ఈ ఫలితాన్ని ఆరునెలల లోపుగానే తేల్చవలసియున్నదని ఆయన వివరం చేశారు.

బంగారంకంట్రోలు ఆర్డరులో ఏవైనా లోపాలున్నట్లయితే వాటిని సవరించటం జరుగుతుందని నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పారు. ఈ సమస్యపై అవసరమైతే ఫిబ్రవరి 9 తరువాత ప్రభుత్వం ఇంకా కొన్ని చర్యలు తీసుకోబోతుందన్నారు.

బంగారం కంట్రోలు ఆర్డరు అమలు జరపబడినంత మాత్రాన, స్వర్ణకారులు నిరుద్యోగులు కావలసిన అగత్యం తనకు కనుపించటంలేదని, 14 క్యారట్ల నగలకు కోరినన్ని చేయించుకోవచ్చని, అలాంటినగల అమ్మకాన్ని నిషేధించలేదని ఆయన అన్నారు.

పన్నులు ఇంకా విధించడానికి అవకాశం ఉన్నదా అన్న ప్రశ్నకు జవాబు చెపుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా పన్నులు విధించవలసిన అవసరం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. మూడో ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులద్వారా రు 610 కోట్లు వసూలు చేయవలసి యుండగా ఇప్పటికి రు 400 కోట్లు మాత్రమే పన్నులు విధింపు ద్వారా వసూలు చేశాయని, దీన్నిబట్టి రాష్ట్రాలు అదనంగా పన్నులు విధించవలసిన అవసరం స్పష్టంగా కనబడుతున్నదని ఆయన వివరించారు.

ప్రణాళికా పెట్టుబడినితగ్గించకుండా వుండడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, కొన్ని సర్దుబాట్లు అవసరం కావచ్చునీ ఆయన చెప్పారు.

బంగారం ఉత్పత్తిని, పెంచే విషయంలో ప్రజల సహకారాన్ని ఆయన అభ్యర్థించారు.

మద్యనిషేధశాఖను తిరిగి పోలీస్ శాఖకు అప్పగిస్తారా?

హైదరాబాద్, జనవరి 27

ఈ వేళ జరిగిన మంత్రివర్గ సమావేశంలో మద్యనిషేధ సమస్యపై చర్చ జరిగింది. కాని ఏ నిర్ణయం జరగలేదు.

జాతీయ అభివృద్ధి సమితి సమావేశంలో పాల్గొని ఢిల్లీనుంచి వచ్చిన ముఖ్యమంత్రి ఈ విషయంపై ఢిల్లీలో వెల్లడయిన అభిప్రాయాలు, అక్కడ తీసుకొన్న నిర్ణయాలను మంత్రివర్గానికి వివరించారు.

మద్యనిషేధం అమలు జరపటానికి ప్రత్యేకంగా ఇప్పుడున్నట్లు ఒక శాఖ అవసరమా లేక తిరిగి పోలీస్ శాఖకు అప్పగించటమా అని చర్చలు జరిగాయి.

నీరా షాపులు వేలం వేయటం గురించి ఆలోచించినదీ, లేనిదీ తెలియటంలేదు.

ఢిల్లీనుంచి తిరిగివచ్చిన అనంతరం జరిగే కాబినెట్ మీటింగ్‌లో ఈ విషయంపై ఒక నిర్ణయం జరుగుతుంది అని యివరకే ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రలో క్రొత్తగా నాల్గు సమితులు ఏర్పాటు

ఫిబ్రవరి 1వ తేదీనుండి

హైదరాబాద్, జనవరి 27

ఫిబ్రవరి మొదటి తేదీనుండి రాష్ట్రంలో ప్రభుత్వం క్రొత్తగా నాలుగు పంచాయతీ సమితులను ఏర్పాటుచేస్తుంది.

పశ్చిమగోదావరిజిల్లాలోని పోలవరం, బుట్టాయగూడెం, ఖమ్మం జిల్లాలోని వెంకటాపురం, భద్రాచలం ఏరియాల్లో ఈ సమితులు ఏర్పడతాయి. (వి. వి.)

3 కోట్ల అప్పుకు హామీ యివ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

విద్యుచ్ఛక్తి బోర్డు తరపున

హైదరాబాదు, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు ఉస్మానియా యూనివర్సిటీ 3 కోట్ల అప్పు ఇవ్వడానికి, విద్యుచ్ఛక్తిబోర్డు తరపున రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కాబినెట్ నేడు నిర్ణయించింది. ఈ అప్పును బోర్డు పది సంవత్సరాల తరవాత సాంవత్సరిక వాయిదాల పద్ధతిని తీర్చుకుంటుంది. వడ్డీ నూటికి సంవత్సరానికి 4½ రూపాయలు. (వి. వి.)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

(1) 1963-64 సంవత్సరము ప్రత్యేక రహదార్ల మరమ్మతుల పనులకు టెండర్లు గుంటూరు హైవేసు డివిజనల్ ఇంజనీరుగారు 21-2-1963 తేదీ పగలు 2 గంటలకు తీసికొని అదేరోజు 2-30 గంటలకు తెరుదురు.

(2) పనుల తాలూకు దరావత్తు సొమ్ము వివరాలు ఆఫీసు నోటీసు బోర్డులో ఉండును.

(3) టెండరు ఫారములు ఆఫీసు పని వేళల కాలములో 15-2-63 తేదీనుండి 20-2-63 తేదీవరకు హెడ్ గుమాస్తా గారివద్ద కొనవచ్చును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు రాదు.

(సం.) ఎ. నాగేశ్వరరావు.
డివిజనల్ ఇంజనీర్, హైవేసు-గుంటూరు
గుంటూరు - 21-1-1963

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా శీతారామపురం పంచాయతీ ఏరియాలో రబ్బిషు పనులు పూర్తి చేయుటకు సీల్డు టెండర్లు ది 7-2-63వ తేదీ సాయంత్రం గం. 3-0 ల వరకు ప్రెసిడెంటుగారిచేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రం గం. 3-30 లకు టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించవలెను. మిగతా వివరములు ఆఫీసు పని వేళల కాలమందు వచ్చి తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఏరియాలోని 3 బజార్లకు క్యారీ రబ్బిషు పరచుట.

ఎస్టిమేటు మొత్తం: రు. 3,500/-
ధరావత్తు కట్టవలసిన మొత్తం: రు125/-

(సం) యాదుపల్లి జగన్నాథరావు,
ప్రెసిడెంటు,
శీతారామపురంపంచాయతీ
25-1-63.

టెండరు నోటీసు

పెనుమత్స గ్రామపంచాయతీ తాలూకు యీ దిగువ నుదహరించిన రబ్బిషురోడ్ల పనులకు టెండర్లు కోరటమైనది.

బ్రాహ్మల [illegible]నుండి తూర్పుచెరువు వరకు. ఎస్టిమేటు మొత్తం: రు. 3200/ డిపాజిట్టు: రు. 160.

చాకలియిళ్ళనుండి దక్షిణం నేడూరు చానల్ వరకు. ఎస్టిమేటు మొత్తం: రు. 5000, డిపాజిట్టు రు. 250.

పెనుమూరి కృష్ణారావు యింటినుండి బుద్ధి రామయ్య యింటివరకు. ఎస్టిమేటు మొత్తం: రు. 2400, డిపాజిట్టు: రు. 120

ఈ పనులకు సీలు వేసిన టెండర్లు ది 9-2-63వ తేదీ సాయంకాలము గం. 4 లకు ప్రెసిడెంటు గారిచేగాని, వారిచే అధికారముపొందిన వారిచేగాని తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

యార్లగడ్డ అంకినీడు,
ప్రెసిడెంటు, గ్రామపంచాయతీ
పెనుమత్స, గన్నవరంతాలూకా,
25-1-63.

టెండరు నోటీసు

యీ దిగువ నుదహరించిన రోడ్డు పనులుచేయుటకు టెండర్లు ది11-2-63వ సాయంత్రం 1 గం 30 ని వరకు సోమవరం పంచాయతీ ఆఫీసునందు, పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజున సాయంత్రం 2-30 గంటలకు, అధ్యక్షులవారిచే, ఆయా టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిట్టు
1. శీలం గోపిరెడ్డిగారి యింటివద్దనుండి మాగల్లు పోవు గ్రామకంఠ రోడ్డువరకు (రచ్చబండమీదుగా)	రు. 2000	రు. 100-00
2. శివాలయంవద్దనుండి దేవరపు చినసుబ్బయ్యగారి ఇంటివరకు రచ్చబండ మీదుగా, మట్టిరోడ్డు వేయుట, తూములు వేయుట.	రు 1350	రు. 70-00
3. రచ్చబండవద్దనుండి శాగవరపు నర్సయ్యగారి యింటివరకు మట్టిరోడ్డు వేయుట.	రు. 150	రు. 10-00
4. మాగల్లు రోడ్డునుండి హరిజనవాడలో మట్టిరోడ్డు వేయుట.	రు. 840	రు. 15-00
5. నాగలోయిన లక్ష్మయ్యగారి యింటినుండి పోలుపోయిన వెంకట్రామయ్యగారి ఇంటివరకు	రు. 100	రు. 5-00

వుప్పలకొండూరు రంగారావు.
ప్రెసిడెంటు, సోమవరం పంచాయతీ, కృష్ణాజిల్లా, ది. 25-1-63

తెనాలిలో మున్సిపల్ మిడిల్ స్కూలు పై రు 40 వేలతో నిర్మించిన నూతన భవనాలకు మంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్యగారు ప్రారంభోత్సవం చేస్తున్నారు. వారి ప్రక్కన వున్నవారు భవన నిర్మాత శ్రీ కోగంటి శివయ్యగారు.

భవన ప్రారంభోత్సవం

తెనాలి, జనవరి 28

తెనాలి మునిసిపాలిటీలోని 8వ వార్డులో 40 వేల రూపాయలతో నూతనముగా నిర్మింపబడిన శ్రీ కోగంటి శివయ్య మునిసిపల్ మిడిల్ స్కూలు పై అంతస్థు భవనమును మునిసిపల్ శాఖా మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు 28వ సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు. 40 వేల రూపాయల విలువగల పై అంతస్థును నిర్మాణం చేయించి మునిసిపాలిటీకి స్వాధీనపరచిన దాత శ్రీ కోగంటి శివయ్యగారి చిత్రపటాన్ని కూడా హాలులో మంత్రి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ రావి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

ముందుగా, భవన నిర్మాతకు స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున స్వాగత పత్రాలు సమర్పించబడినవి.

స్కూలు ప్రారంభించినప్పటినుండి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని ప్రధానోపాధ్యాయులు శ్రీ తాళ్లూరు సుబ్బారావుగారు తెలియజేశారు.

శ్రీ కొత్త రాజబాపయ్య (సంగం జాగర్లమూడి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) మాట్లాడుతూ, ఈ జిల్లాలో ఉన్నన్ని ఉన్నత పాఠశాలలు ఆంధ్రలో మరేజిల్లాలోను లేవనీ, కాని కొన్ని పాఠశాలలు నిర్వహణలోను, శిక్షణాలోపం వల్లను దెబ్బతింటున్నవనీ తెలియజేశారు. స్కూలు ప్రవేశం సమయంలోను, పరీక్షల సమయంలోను మునిసిపల్ పాలకవర్గం జోక్యం లేకుండా ఉండాలన్నారు.

శ్రీ రావి అమ్మయ్య, శ్రీ యస్. లక్ష్మీనారాయణ, శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, చింతకింది శివరామయ్య చౌదరి, చంద్రమౌళి సత్యనారాయణ గారలు భవన నిర్మాతను అభినందిస్తూ మాట్లాడారు.

శ్రీ కె. కె. కోగంటి రత్తమ్మ చౌదరి మాట్లాడుతూ ఈ స్కూలులో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు విషయమై ఈ ప్రాంత ప్రజలు ఆలోచించవలసినదిగా కోరారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ తవ్వా శ్రీరాములు మాట్లాడుతూ శ్రీ శివయ్యగారు తమ స్వంత భవనం లాగా ఎంతో అందంగా నిర్మించి ఇచ్చినందుకు పురపాలక సంఘం తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తీర్మానించి వారికి పౌర సన్మానం జరపగలమన్నారు.

మంత్రి శ్రీ అలపాటి మాట్లాడుతూ తాము తెనాలి పట్టణాన్ని ఒక మహా నగరంగా చేయాలని కలలుకంటున్నామన్నారు. ఈ స్కూలును హైస్కూలుగా మార్చకన్నా జూనియర్ టెక్నికల్ ట్రైనింగుస్కూలుగా మారితే విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని, తెనాలిలో ఒక టెక్నికల్ కాలేజీని (పెదరావూరు - తెనాలి మధ్యలో) ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. సెంట్ జోసఫ్ క్రిస్టియన్ సంస్థ గుంటూరువారు ఒక స్త్రీ కళాశాల దానికి అవసరమైన అనుబంధ పాఠశాలలు నిర్మించుటకు ప్రయత్నం చేస్తున్నారనీ, దానిని తెనాలి-అంగలకుదురు మధ్యలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని తాము అభిప్రాయపడుతున్నామన్నారు.

ఇదివరకే నిర్ణయింపబడ్డ వ్యవసాయదారులకు పనికివచ్చే తెగుళ్లనివారణ పరిశోధనా కేంద్రం కట్టవలసియున్నదనీ, ఈ కార్యక్రమాలన్నీ పూర్తిచేయుటవలన తెనాలి పట్టణం బాగా పెరిగి ఒక మహానగరం కాగలదని అన్నారు.

ఈ భవనం నిర్మించిన శ్రీ శివయ్య దంపతులను అభినందించారు. తెనాలిలో దీనిని ఆదర్శంగా తీసుకొని ఎక్కువ మంది దాతలు ముందుకు రావాలని కోరారు.

శ్రీ రావి హైమావతిగారి వందన సమర్పణ చేశా 'జనగణమన'తో సభ ముగిసింది. సభ కుముందు తేనీటివిందు జరిగింది. (వి. వి.)

గొంతు నొప్పి త్వరలో నివారింప బడినది...
అతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో బాధగానుండెను అతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె [illegible] నెప్పి [illegible]. అతను ముందుగా వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ [illegible] నెప్పి [illegible].
అతని [illegible] త్వరలో నొప్పిని [illegible]. గొంతు మరియు గుండె [illegible] నెప్పి అతని గొంతు నొప్పి [illegible].

పెప్స్

గొంతు మరియు గుండె [illegible] దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులు
వి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

ఏజంట్లు: దాదా & కో., 86, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు-1

శ్రేయోభివృద్ధి ధర్మనిధి సంస్థల లాటరీలు
మహదవకాశము: గెలవండి !! యీ తరుణము మీదేకావచ్చు !!!

4-వ బారాబతి రాఫిల్ డ్రా తేదీ 10-2-63 — టిక్కెట్టు రు. 1/-: 13 టికెట్లు రు. 12/-లు స్పెషల్ టిక్కెట్లు అమ్మకం 31-1-63 తేదీ వరకు మాత్రమే మాద్వారా పొందగలరు
రు. 1,10,000 లు మొ॥ కపీసము రు. 22/- ల వరకు 841 బహుమతులు.

14-వ తె. సి. రాఫిల్ డ్రా తేదీ 24-3-63 ముగింపు: 22-2-63 — టిక్కెట్టు రు. 1/-: 13 టిక్కెట్లు రు. 12/-లు రు. 1,25,000 లు మొ॥ కపీసం రు. 100/- ల వరకు 793 గ్యారంటీ బహుమతులు.

పొరుగూరువారు టిక్కెట్లకు మనియార్డరు నేడే పంపుడు

ఆంధ్రరాష్ట్ర డిస్ట్రిబ్యూటర్సు: N. V. ఆచారి, ప్రొ॥ శ్రీనివాస్ ట్రస్ట్
ట్రంకురోడ్డు (టౌన్‌హాలుఎదుట) నెల్లూరు (ఆ. ప్ర.)

గుంటూరులో రిపబ్లిక్ దినోత్సవాలు

గుంటూరు, జనవరి 28

రిపబ్లిక్ డే సందర్భంలో నేటి ఉదయం గుంటూరులోని పోలీసు పెరేడ్ మైదానంలో పోలీసులు, యన్. సి. సి. విద్యార్థినీ, విద్యార్థుల సంయుక్త విన్యాసాలు జరిగాయి. జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణ్ కుమార్ వందన స్వీకారం చేశారు.

ఆయన ఈ సందర్భంలో ప్రసంగిస్తూ జిల్లాలోని అభివృద్ధిని వివరించారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ గాలిబ్ షాహెబుగారు కూడా ప్రసంగించారు. జనగణమన పోలీసు బ్యాండు వాద్యంతో ఉదయం కార్యక్రమం ముగిసింది.

సాయంత్రం జిల్లా కలెక్టరు యన్. జి. ఓ. ల కోఆపరేటివ్ స్టోర్సుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్టోర్సు అధ్యక్షుడు శ్రీ జి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. 695 మంది సభ్యులుగల ఈ స్టోర్సుకు వడ్డీలేకుండగా ప్రభుత్వం రు 1 లక్షా 50 వేలు పెట్టుబడి యిచ్చి వున్నది.

సాయంత్రం యన్. జి. ఓ. ల కార్యాలయంలో జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ డి వి రామమూర్తిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

హిందూ కాలేజి అధ్యాపకులు శ్రీ అమరేంద్ర, శ్రీ జంధ్యాలపాపయ్యశాస్త్రి గారలు ప్రసంగించారు. తర్వాత యన్. జి. ఓ. ల నాట్యకళా సమితిచే "మన స్వత్వాలు" నాటిక ప్రదర్శించబడింది. రాత్రి పోలీసు కార్యాలయ మైదానంలో వైజ్ఞానిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

25వ తేదీన శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీ కొలవెన్ను కృష్ణసోమయాజి, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, శ్రీ పోలిశెట్టి సోమసుందరం గార్ల మరణానికి సానుభూతి తెల్పుతూ ఆంధ్రసంసత్‌లో సంతాపసభ జరిపారు

26వ తేదీన శ్రీ శివశంకర స్వామివారి అధ్యక్షతను, "నేటి భారతదేశ స్థితి" అను విషయము గురించి గోష్ఠి జరిగింది. శ్రీ దామరాజు పుండరీకాక్షుడు, శ్రీ ఓగేటి సత్యనారాయణ (హిందూ కాలేజి చరిత్ర అధ్యాపకులు) పాల్గొన్నారు.

అనంతరం శ్రీ గోవిందరాజ ఆప్తధియేటర్సు వారిచే "పశ్చాత్తాపం" నాటిక ప్రదర్శించబడింది.

ఇంకా వేదపాఠశాల, టెలిఫోన్సు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో కూడా రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి.

సంప్రతింపులకు గల అవకాశాలు

శ్రీ మగ్దుం ప్రసంగం

హైదరాబాదు, జనవరి 27

సరిహద్దు సమస్యపై కొలంబో ప్రతిపాదనలకు అనుగుణంగా సంప్రతింపుల ద్వారా ఒక ఒప్పందం ఏర్పడుతుందనే ఆశాభావం తనకు గట్టిగా వున్నట్లు రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ శుక్రవారం అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో నిన్న ఉదయం జరిగిన పతాకావిష్కరణ ఉత్సవంలో ఆయన ప్రసంగించారు. శ్రీ కోస్యభట్ల సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మన దేశ సమైక్యతను, స్వాతంత్ర్యాన్ని, సౌభాగ్యాన్ని పెంపొందించడానికి ప్రజలంతా కృషిచేయాలని శ్రీ మగ్దుం ఉద్బోధించారు.

భూసంస్కరణలను గట్టిగా అమలు పరచడానికి, ధరలను అదుపులోనికి తేవడానికి, భారీ పరిశ్రమలు, నీటిపారుదల సౌకర్యాలు ఏర్పర్చడానికి ప్రభుత్వం తీవ్రమయిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. భాగ్యవంతులపై పన్నులువేసి, దేశాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తోడ్పడాలని శ్రీ మగ్దుం కోరారు.

కొలంబో ప్రతిపాదనల తరువాత సంప్రతింపులకు అవకాశాలు పెరిగినవని అంటూ అందుకు ఆయన ఆరు దేశాలవారికి అభినందనలు తెలియజేశారు. భారత - చైనాలు రెండూ సూత్రప్రాయంగా ఆ ప్రతిపాదనలను అంగీకరించినది కాబట్టి సంప్రతింపుల ద్వారా ఒక ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం తనకున్నట్లు ఆయన చెప్పారు.

మన దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా దేశప్రజలంతా [illegible] కొరకు తీవ్రంగా ఆలోచిస్తున్న సమయంలో, అత్యవసరపరిస్థితి - పేరు చెప్పి, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని, వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రకు ఎగవేయడం [illegible] శ్రీ కోస్యభట్ల సత్యనారాయణ అన్నారు.

సభలు - సమావేశాలు

విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం విశాఖపట్నంలో ఈ నెల 30, 31 తేదీలలోను, ఫిబ్రవరి 1వ తేదీన జరుగుతుంది. సమావేశం 30వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని కార్యదర్శి శ్రీ భద్రంగారు తెలుపుతున్నారు.

* * *

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 1, 2 తేదీలలో కర్నూలులో జరుగుతుంది. కనుక కార్యవర్గ సభ్యులందరు 1-2-63 న ఉదయం 10 గంటలకే కర్నూలు చేరుకోవాలని కోరుతున్నాము.



విజయువాడలో జరిగిన బాపూ చిత్రకళాప్రదర్శన ప్రారంభోత్సవంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య, శ్రీ బాపూ, శ్రీ కాటగడ్డ నరసయ్యగార్లు

తిరుపతి కళాశాల ప్రిన్సిపాల్ పదవి

శ్రీ నాగయ్య కనుకూలంగా ఉత్తర్వు

తిరుపతి, జనవరి 25

తిరుపతి కళాశాలలో శ్రీ జి. నాగయ్య ఇంగ్లీషు ప్రొఫెసర్, ఆయన సిబ్బందిలో సీనియర్. ప్రిన్సిపాలుపదవికి ఆయన చేస్తున్న విన్నపాలు ప్రతిసారీ విస్మరించబడుతున్నాయి. ఆఖరికి ఆయన తనకుప్రిన్సిపాల్ పదవిని ఇప్పించవలసిందిగా ప్రభుత్వానికి అప్పీలు చేశారు. ప్రభుత్వం ఆయనను ప్రిన్సిపాలుగా నియమించాలని ఉత్తర్వు జారీచేసింది. కళాశాలకు కరస్పాండెంటుగా వ్యవహరించేది తిరుమల దేవస్థానం. ఎగ్జిక్యూటివ్, ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ఆయనను ప్రిన్సిపాల్‌గా నియమించింది. ఆ ప్రకారంగా శ్రీ నాగయ్య పదవీ స్వీకారం చేశారు. మరల హిందూ దేవాదాయ ధర్మాదాయబోర్డు కమీషనరు, ప్రిన్సిపాలు నియామకవిషయంలో ప్రభుత్వ ఉత్తర్వును అమలుపరచవద్దనీ, ఒక ఉత్తర్వు పంపారు. ప్రిన్సిపాల్‌గా శ్రీ నాగయ్య నియామకాన్ని ఉపసంహరించుకున్నారు. దానిపై, శ్రీ నాగయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి, కమిషనర్ ఉత్తర్వుపై స్టే ఆర్డరివ్వవలసిందిగా కోరారు. పోస్టింగు వచ్చే వరకూ ఈ సంవత్సరం ప్రారంభం నుండే ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీ యస్. రామారావుకే ప్రిన్సిపాలుగా కొనసాగ నివ్వమని విద్యాశాఖ, పాలకవర్గ కార్యదర్శులకు విడివిడిగా ఉత్తర్వులు పంపారు. ఈ ఉత్తర్వులపై శ్రీ నాగయ్య తిరిగి, ఈ సమస్యకు సంబంధించినవారిపై కోర్టు ధిక్కారణ ఆరోపిస్తూ మరో పిటిషను హైకోర్టులో దాఖలు చేశారు. ఈ కళాశాల ప్రిన్సిపాలుగా తనను కొనసాగనివ్వవలసిందిగా ఆయన మరో పిటిషను దాఖలు చేశారు. ఆవిధంగా చివరకు శ్రీ నాగయ్యగారికే, గతసంవత్సరం (1962డిసెంబరు26) ప్రిన్సిపాలుగా ఉండనివ్వమని ఉత్తర్వులు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ డి. పి. ఐ. ఇచ్చిన తాఖీదు ప్రకారం కావలసిందిగా శ్రీ రామారావుగారిని కోరడంజరిగింది శ్రీ నాగయ్య నేటుదయం ప్రిన్సిపాలు పదవిని స్వీకరించారు.

దక్షిణ కెనరాలో మణిపాల్ వద్ద ఒక [illegible] బాంక్ శంకుస్థాపన చేశారు.

1964 నుండి పరీక్షల్లో ప్రయోగాత్మక పద్ధతి అమలు

కేంద్ర సెకండరీ విద్యాబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 27

1964వ సంవత్సరంలో జరిగే పరీక్షల కాలంనుండీ అన్నిపరీక్షల్లోనూ, ప్రయోగాత్మక తరహా పరీక్షల పద్ధతిని ప్రవేశ పెట్టడానికి ఇటీవల సమావేశమైన సెకండరీ విద్యా కేంద్రబోర్డు నిర్ణయించింది.

ప్రతి ప్రశ్నా పత్రంలోనూ కనీసం ఒక్క ప్రయోగాత్మక తరహా ప్రశ్న తప్పనిసరిగా వుండాలి. ఈ ప్రశ్నలకు ఆ ప్రశ్నా పత్రానికి నిర్ణయింపబడిన మొత్తం మార్కుల్లో 10,15 శాతం మధ్య మార్కులు ఉంటాయి

అఖిల భారత హయ్యర్ సెకండరీ పరీక్షకు, త్రిభాషా సూత్రాన్ని అమలు పరచడానికి బోర్డు నిర్ణయించింది.

ప్రయోగాత్మక తరహా పరీక్షల పద్ధతిని పరీక్షల సంఘం సిఫారసు చేసింది. వ్యాసరూపాల్లో సమాధానాలు వివ్వవలసి వుండే ప్రశ్నలతో పాటూ, ఈ ప్రయోగాత్మక తరహా పరీక్షల పద్ధతిని ప్రవేశపెడితే, పరీక్షలు మరింత విశ్వసనీయంగా వుంటాయి, విలువైనవిగానూ వుంటాయని ఈ బోర్డు భావించింది.

సైనిక విస్తరణ తక్షణం తీవ్రంగా [illegible] జరిగిన ఒక సభలో డా॥ సి. పి. రామస్వామి అయ్యర్ ప్రసంగించారు.

సవరణ

ఈ నెల 25వ తేదీ పత్రిక ఆరవ పేజీలో "హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ [illegible] రహదారుల శాఖ మంత్రిని కలుసుకొన్నారన్న వార్తలో హైవేస్ పనివారికి కనీసవేతనాల సంఘము ఏదీ నియమింపబడవన్నట్లు అచ్చు అది పొరపాటుగా ప్రచురించబడింది. వాస్తవంలో కనీసవేతనాలపై హనుమంతరావు కమిటీ, జీతాల కమిటీలు నియమించబడ్డాయి. ఆ కమిటీలలో చేసి సిఫారసులను కూడా హైవేస్ పనివారికి అమలుపరచడంలేదు. జీతాల పునర్నిర్ణయం దశలవారీగా చేస్తామని ప్రభుత్వం తెలుపుతున్నది.

ఈ పొరపాటు దొర్లినందుకు చింతిస్తున్నాము —సం.

వివిధ దేశాధిపతుల అభినందన సందేశాలు

న్యూఢిల్లీ, జనవరి 26

అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీ భారత రాష్ట్రపతికి రిపబ్లిక్ సందేశం పంపుతూ ఇల్లా వ్రాశారు.

"భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో తమకూ, భారత్ ప్రజలకూ అమెరికా ప్రజల తరఫున మనఃపూర్వకంగా అభినందనలందజేస్తున్నా."

ఇరాక్ సర్వోన్నత స్వతంత్ర సమితి అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ [illegible] ఈవిధంగా సందేశం పంపుతున్నారు.

"భారత రిపబ్లిక్ ప్రకటన దినోత్సవ సందర్భంగా సమితిలోని నా సహచరులు, ప్రజలు ఇరాక్ ప్రభుత్వంతరఫున నేను మిత్ర భారతదేశానికి అభినందనలు సమర్పిస్తున్నాను. భారత దేశం సుఖసమృద్ధులతో అలరారుగాక!

లక్సెంబర్గ్ గ్రాండ్ డచెస్, బర్మానుంచి నెవిన్, దక్షిణ వియత్నాం అధ్యక్షుడు నుగోదిన్‌దియమ్, ఆఫ్ఘన్ రాజు మహమ్మద్ జహీర్‌షాలు కూడా సందేశాలు పంపారు.

నైగీరియా గవర్నర్ జనరల్ డా. నామ్‌డి అజికీవే అభినందనలు పంపుతూ రాష్ట్రపతి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని అభిలషించాలన్నారు.

సంస్కృత భాషను జాతీయ భాష చేయాలట

సంస్కృత రాష్ట్రభాషా సమ్మేళనం విజ్ఞప్తి

అలహాబాద్, జనవరి 27

సంస్కృతభాషను జాతీయభాషగా చేసి, రాజ్యాంగాన్ని అంగీకనువుగా సవరించాలని కోరుతూ, అఖిల భారత సంస్కృత రాష్ట్ర భాషా సమ్మేళనం నేడిక్కడ తీర్మానించింది.

శాస్త్ర ధర్మ ప్రచార సభ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనానికి మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా॥ కె. ఎన్. కట్జూ అధ్యక్షత వహించారు.

సంస్కృతం ఉత్తర భారతదేశ భాషలకు మాతృకయనీ, దాక్షిణాత్య భాషలకు పుష్టికలిగించిందనీ అంటూ సంస్కృత భాషను దేశంలోగల పాఠశాలలు, కళాశాలలన్నిటిలోనూ నిర్బంధంగా ప్రవేశపెట్టాలని ఈ తీర్మానం కోరింది.

సభాధ్యక్షులు డా॥ కట్జూ ప్రసంగిస్తూ, సంస్కృతం దేశానికి జీవనాడి యని పేర్కొన్నారు

దేశం స్వతంత్రం పొందిన తర్వాత, దేశంలో అనేక సంస్కృత విశ్వవిద్యాలయాలు నెలకొల్పబడ్డాయనిమధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో సంస్కృతం నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టబడిందనీ, మహారాష్ట్ర, ఇతర దక్షిణ రాష్ట్రాలలో ఇది అభివృద్ధి చెందుతున్నదని ఆయన అన్నారు. వచ్చే పది పదిహేను సంవత్సరాలలో ఇది ప్రజల భాషగా వ్యాపించే అవకాశం కలదని తన ఆశాభావం ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వ చర్యలే

కేంద్ర ప్రభుత్వ చర్యలే ప్రాంతీయ అసమానతలకు మూలం

అసెంబ్లీ స్వతంత్ర సభ్యులు శ్రీ రాంగోపాలరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 27

రామచంద్రపురంలో నిర్మించ తలపెట్టిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తి చెప్పడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం, దేశంలో ప్రాంతీయ అసమానతలను మరింత పెంచడానికి దోహదం చేసిందని, ఆ చర్య దేశ సమగ్రతకే భంగకరం అని స్వతంత్రపక్ష శాసన సభ్యుడు శ్రీ యమ్. రాంగోపాలరెడ్డిగారు నేడొక ప్రకటనలో వ్యక్తపరిచారు.

ఆయన ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

"ఆంధ్రదేశంలోనిరుద్యోగం ఇప్పటికే బాగా పెరిగిపోయింది.

"ఎంప్లాయిమెంటు రిజిస్టరులో నమోదయినవారే లక్షమందికిపైగా నిరుద్యోగులున్నారు. ప్రతి సంవత్సరము కనీసం 8 వేల మందికి ఉద్యోగ వసతి దొరకటం లేదు. ఆంధ్రదేశపు తలసరి ఆదాయం పంజాబు, కేరళ, మైసూరు, పశ్చిమ బెంగాల్, మద్రాసు రాష్ట్రాల కంటె తక్కువ. కొన్నిచోట్ల 100 రూపాయలయినా తలసరి ఆదాయం ఉండటంలేదు. ఆదాయంలో ఉన్న పెద్ద వ్యత్యాసాన్ని తొలగించడానికి మనకు కొంతకాలం పడుతుంది. గుల్జారీ కమీషన్‌తో పాటు ఈ చర్య మనకు మరింత కష్టం కలుగజేస్తుంది.

అత్యవసర పరిస్థితులలో కేంద్రం ప్రజల మనోభావాలను గ్రహించక పోవటం శోచనీయం. (వి. వి.)

పాదములలోను మరియు చేతులలోను
పొక్కులు మరియుపగుళ్ల కొరకు
కురుపులకు
మరియు
నొప్పులకు
సపట్ మలామ్
ఉపయోగించండి.
మీ చర్మము మృదువుగాను మరియు ఆరోగ్యముగానుండును.
అన్ని చోట్ల అమ్మబడును.
తయారుచేయువారు సపట్ & కంపెనీ, బొంబాయి-2.

ప్రశస్తమైనవే కొనండి! అందమైనవే కొనండి!!
"హైకో ఫాబ్రిక్స్"
[పేరుగాంచిన మరియు నిపుణులైన తెలంగాణా నేతపనివారిచే ఉత్పత్తి చేయబడిన ప్రశస్తమైన వస్త్రములు]
అనేక ఆకర్షణీయమైన రంగులు మరియు ఇంపైన నమూనాలలో చక్కటి పనితనముతో.
సరసమైన అందుబాటుగల తక్కువ ధరలలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర మరియు మైసూరు అంతా కాక, అహమ్మదాబాద్, ఢిల్లీ మరియు కలకత్తా మొదలగు నగరములందుగల మా 60 డిపోలలో లభించును
మా నగర విక్రయశాలలు: నారాయణగూడా, సుల్తాన్‌బజార్, పత్తర్‌గట్టి, నాంపల్లి, ఖైరతాబాద్ మరియు సికింద్రాబాద్.
మా రాష్ట్రేతర డిపోలు:
(1) 218-సి, హ్యూగ్స్ రోడ్, బొంబాయి-4.
(2) ఏ-34, కన్నాట్ సర్కస్, న్యూఢిల్లీ.
(3) 124, గ్రే వీధి, కలకత్తా-5.
(4) 1093/ఏ, రిలీఫ్‌రోడ్, అహమ్మదాబాద్.
మా వస్త్ర గిడ్డంగులు: (1) 2-4-49, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్ (2) స్టేషన్ రోడ్, వరంగల్ మరియు
హైదరాబాద్‌లోని ఆలిండియా పారిశ్రామిక ప్రదర్శనం-1963 నందుగల మాషాపును సందర్శించండి.
ది హైదరాబాద్ హేండ్ లూమ్ వీవర్సు
సెంట్రల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్.,
నారాయణగూడా, హైదరాబాద్ (ఆ. ప్ర.) వారిచే
జారీ చేయబడినది.





Kirloskar
కోబ్రా నం. 9
హైస్పీడ్
హాక్సా
మెషిన్
కిర్లోస్కర్ 2 స్పీడ్స్‌తో
* దాక్‌వర్డు స్ట్రోక్సులో కట్స్ * హైడ్రాలికుగా ఫీడ్ * ముందుగా ఏర్పరచు కున్న లిమిట్ స్విచ్ ద్వారా కావలసినంత కట్ లోతుకు మెషిన్ సర్దుబాటుచేసుకొనవచ్చును
తయారు చేసినవారు: మైసూరు కిర్లోస్కర్ లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: యంత్రపూర్ వి. ఓ. (మైసూరుస్టేట్)
వివరములకు: బాట్లిబాయ్ అండ్ కంపెనీ,
(ప్రొప్రయిటర్లు: బోగిలాల్ లెహెర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్)
87 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, 12/20 కాన్వెంటువీధి, విజయవాడ.
అహ్మదాబాద్, బొంబాయి, కలకత్తా, కోయంబత్తూరు, ఢిల్లీ, కాన్పూరు, లూధియానా, మద్రాసు. అసోసియేట్: బెంగుళూరు.
BATLIBOI
MK-562

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ-4.